

19-11
40





నేడే చూడండి!
రామవిజేతా ఫిలింస్
రామాలయం
స్క్రీన్‌ప్లే దర్శకత్వం
కె బాబూరావు
నిర్మాత
కె ఏ ప్రభాకర్
ఆంధ్ర : జ్యోతి
సికింద్ర : నవభారత్
నైజాం : ఉషా
SUVARNA

ఉత్తరాలు

ముఖచిత్రం

5—11—1971 సంచిక ముఖ చిత్రం జమున మావంక భలే చూస్తుంది!! ఈ సంచికలో 'వికసించని కమలం' 'అమూల్యరత్నం' కథలు బాగున్నాయి.

—రామకృష్ణ, (పిఠాపురం)

* * *

ఆహా నవంబరు 5 ముఖచిత్రం!
జమునన్ జూచితి పత్ర రాజమున
సత్ సౌభాగ్య సంపజ్జ్వలీగమానాందోళిత ఫేనపుం
జమున, రాగానక్తతారుణ్యతా భ్రమణాలోక
లతానికుం
జమున, రంభా మేనకాద్యప్సరోరమణి విభ్రమా
రూపతే
జమున, సారానంగ కంజమ్ము నన్.

—బి. ఆర్. నాయకులు (ఆకేపాడు)

* * *

5—11—71 నాటి పత్రికలో నటి జమున ముఖచిత్రం చాలా బాగున్నది. మమ్మెంతో ఆనందపరచింది. కథలు చాలా బాగున్నాయి. కాని ఎల్లప్పుడూ సినిమా నటులేకాక మంచికోసము పోరాడే మరణ యోధులయిన దేశ నాయకులను వేయుటము మంచిది.

—బి. సర్వేశ్వరరావు. (మండపాక)

కథలు

ఈ వారం (5—11—71) పత్రిక పిక్సి చదవగానే యీలేఖ వ్రాయకుండా వుండలేక పోతున్నాను. ఈ సంచికలో ప్రచురించబడ్డ కథలన్నింటిలో 'వికసించని కమలం' అత్యుత్తమంగా వుంది. ఈకథ చదివాక అప్రయత్నంగా కమల కోసం రెండుకన్నీటి బొట్లు కార్చాను. నేడు ప్రతి నిత్యం తమలో జరిగే యౌవ్వన సంబంధమైన మానసిక సంఘర్షణకు తట్టుకోలేక యితరుల ప్రభావం చేతనైతేనేమి స్వయంకృతమైతే నేమి తప్పుదార్లు పట్టి తరువాత పశ్చాత్తాపముతో కుమిలిపోయే కమల' వంటి అమాయకులు ఎందరో వున్నారు. ఇంత చక్కని కథను అందించిన రచయితకు ప్రచురించిన మీకు అభినందనలు. కాని, సెక్సుని ప్రస్తావించే యీకథ మనపత్రికలో ప్రచురించటము కొందరు ఛాందసులకి నచ్చదేమో!

—పి. యస్. చక్రవర్తి, (మైసూరు)

* * *

5—11—71 న సంచికలోని 'వికసించని కమలం' కథ చదువుతూంటే ఇది అసలు సెక్సుకు ప్రాధాన్యత ఇస్తూ వ్రాసిన కథనా! అని అనుమానం వేస్తుంది. రచయిత తాను చెప్పుకున్న ఇతివృత్తంతో ఏదో అందించాలనుకున్నారు, కాని అనుకున్న


అతనూ బలంగా ఉండగలడు...
తండ్రికి తగ్గ కొడుకు!
"పిల్లలను బలంగా ఆరోగ్యంగా ఉంచుటకు మరియు వారి సరియైన పాలన పోషణకు తల్లికి తెలివి తేటలు అవసరం" అన్న విజ్ఞతగల వాక్యాలు గుర్తుంచుకోండి.
మరియొక గుర్తుంచుకోవలసిన విషయం—మీ పిల్లల ఆరోగ్యానికి గ్లాక్సో మిల్క్ ఫుడ్ ఎంత ప్రయోజనకారియో! దానిలో బలం కోసం [illegible], రక్తం కోసం ఇనుము, ఎముకల పుష్టికి కేల్షియం, మరియు దేహాభివృద్ధికి ప్రొటీన్లు మొదలైన అన్ని పుష్టికర పదార్థాలు సమకూర్చ బడ్డాయి.
ఏం, మీపాప కూడా గ్లాక్సో పాప యేనా?
గ్లాక్సో మిల్క్ ఫుడ్ పిల్లలకు బలం మరియు ఆరోగ్యం కలిగిస్తుంది.
SUNSHINE
Glaxo
BUILDS BONNIE BABIES
FOR INFANT FEEDING
Creative Unit-682

రీతిలో అందించలేకపోయారు. ఏమయినా 'కమల' రచయిత కలంకు గురి అయింది. సమాజంలో కమలలాంటి వాళ్ళు ఎందరో ప్లీడరులాంటివాళ్ళ కామవాంఛకు గురిఅవుతున్నారనేది మాత్రం వాస్తవం.

అమూల్య రత్నం'లో వున్నటువంటి పాత్రలు మనసంఘంలో ఎందరో వున్నారు. కాని ఆనంద్ అటువంటివారు మాత్రం చాలా అరుదు. చివరకు రమ అనుకున్నట్లే కట్నం లేకుండా ఆనందు దొరి కాడు. ఇటువంటి కథావస్తువులలో ఇదివరకే ఎన్నోకథలు వచ్చినవి అయినా ఇందులో ఏదో క్రొత్తదనం కనిపిస్తుంది. నువ్వంటే నాకిష్టం' చాల

ఉత్తరాలు

ఆసక్తికరంగా వుంది—

—యన్. యుగంధర్. (కరీంనగర్)

వ్యాసాలు

5—11—71 వారపత్రికలో 'ఆంధ్ర భాష—గడ్డు పరిస్థితి' అను వ్యాసముద్వారా శ్రీ కంచర్ల వెంకటరమణగారు తెలుగు సంభాషణల్లోనూ, రచనల్లోను ఇంగ్లీషు ప్రభావం ఎంతగా పెరిగిపోయిందంటే అని ఉదహరిస్తూ 'హోటలుకు పోయిన ప్రతివాడూ 'టేబిల్ క్లీన్' అంటాడు మొదట. 'టేబులు తుడిపించవోయ్,' అన్న వ్యక్తిని యింతవరకూ నేను చూడలేదు. అని వ్రాసారు. భాషోద్ధరణపై వ్యాసము వ్రాస్తూ గురువింద క్రింది నలుపులాగా తాము వ్రాసిందేమిటో గుర్తించలేకపోయారు. 'హోటలుకు' బదులుగా 'ఫలహారశాల'అని వ్రాసివుండవచ్చునే 'టేబిలుకు' బదులుగా 'బల్ల' తుడిపించవోయ్, అని వుండవచ్చునే. పైగా వారి వ్యాసంలో 'ఈ ధోరణి— యిలా కొనసాగితే తెలుగుభాష అంతరించిపోయే ప్రమాదం ఉంది.' అని కూడా జోస్యం చెప్పారు. కాని మన తెలుగు భాషపై కేవలము వక్క ఇంగ్లీషు ప్రభావంమాత్రమే లేదు. ఉర్దూ, తమిళం, కన్నడ భాషల్లోనిమాటలు ఆయా ప్రాంతీయత, వాక్సౌలభ్యము కొరకు కలగా పులగముగా కలిసి దైనందిన వ్యవహారాల్లో వాడుకలో వున్నవి. అంత మాత్రాన శ్రీ వెంకటరమణగారు ఆందోళన పడుతున్నట్లుగా తెలుగుభాష అంతరించిపోయే ప్రమాదము లేదని మాత్రము హామీ యిస్తున్నాను.

డి. ఎ.నాయ్డు. (మదరాసు)

బాంగ్లాదేశ్ శరణార్థుల సమస్య

మన భారతదేశంలో ఉన్న అనేకమంది పేద ప్రజలకు అన్నము పెట్టలేని మన ప్రభుత్వం, మానవత్వం అన్నపేరుతో రోజుకి రెండు కోట్ల రూపాయల పైగా ఖర్చుచేసి తూర్పుబెంగాల్ నుండి వస్తున్న శరణార్థులను పోషిస్తున్నది. మన దేశంలో అనేకమంది ఇండ్లులేక ఫుట్‌ఫాత్‌లపై నివసిస్తున్నారు. కాని వీరందరిమాట మరచి ఎక్కడ నుండో వస్తున్నవారికి ఇండ్లు [రేకుషెడ్లు మొ॥] నిర్మించి ఇస్తున్నారు. బంగ్లాదేశీయులపై చూపిస్తున్న ఈ మానవత్వం భారతీయులపై ఎందుచేత చూపలేకపోతున్నారు? బహుశా దీనినే అంటారు. 'ఇంటిలోవారికి ఈతచాప, పొరుగింటివారికి పందిరి మంచం' అని.

ఇతర దేశాలలో గొప్పతనంకోసం ఈ విధంగా వారిని పోషిస్తున్నది అంటే మన భారతీయు మాటేమిటి. 'ఇంటగెల్వలేని వారు రచ్చగెల్వగలరా?'

అన్నమో రామచంద్రా అన్నవారికి అన్నముపెట్టి ఆదుకున్న అన్నపూర్ణవంటి మన ఆంధ్రప్రదేశము ప్రస్తుత దుర్భర క్షామ కారణంగా అన్నమో రామచంద్రా అంటూ ఆక్రోశిస్తున్నది. బంగ్లాదేశీయులను ఆదుకున్నట్లుగా మన ప్రభుత్వం మనలను ఆదుకోగలదా?—కల్యాణి వాసుదేవరావు [కాకినాడ]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

సచిత్రవారం 19-11-71

(శ్రీ విరోధికృన్నామసం॥ మార్గశిరమాసం శు పాడ్యమి

సంపుటము : 65 సంచిక : 13

స్థాపితము

1908

ముఖ్య సంపాదకుడు :

శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1


విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం: నటి కె. ఆర్. విజయ


ప్రచారం
ప్రచారం
ప్రచారం
పాకిస్తాన్ గాలి బుగ్గల ప్రేల్చివేత
జ్వర తీవ్రత
విద్యార్థులు
సమ్మె జబ్బు
రక్షించండి
ఆంధ్ర లో ప్రైయివేటు కాలేజి టీచర్లు
అసమానత్వ దినం
జీవన వ్యయం పెంపు
ఆర్థిక దుర్బలత్వం
జాతి బలహీనత
నిలబడ్డానికి కాళ్ళు లేవు!

రాజధానిలో సాంస్కృతిక కార్యక్రమాలు

దాదాపు మూడు సంవత్సరాల తరువాత మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయాయి. రవీంద్ర భారతిలో నిత్యం నృత్యమో నాటక ప్రదర్శనమో జరగడం పరిపాటై పోయింది. క్రితం వారం ప్రఖ్యాత కర్ణాటక సంగీతజ్ఞులు బాలమురళీకృష్ణ గారికి సింహతలాట సన్మానం జరిగింది. ఆ సందర్భంలోనే పద్మా సుబ్రహ్మణ్యం నృత్య ప్రదర్శనం జరిగింది. తరువాత ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం జరిగింది. సందర్భంలో మూడు రోజులు చక్కని కార్యక్రమాలు ప్రభుత్వం ఆధ్వర్యంలోను సంగీత నాటక ఏకాడమీ పక్షముననూ జరిగాయి. వీటిలోతలమానిక లాంటిది 1968, 1969 సంవత్సరాలలో ఉత్తమ చిత్రాలుగా నిర్ణయమైన చలన చిత్రాలకు ప్రభుత్వపు నందీ బహుమతుల ప్రదానోత్సవం. ఈ ఉత్సవం రాష్ట్ర రాజధానిలో సాంస్కృతికకార్య కలాపాల పునరుజ్జీవనానికి తార్కాణమైనట్లే, పారిశ్రామిక రంగంలో నవజీవనానికి కూడా సూచీప్రాయమనవచ్చును. చలన చిత్ర నిర్మాతలకు తదితర ప్రముఖులకు బహుమతులు ఇస్తూ ముఖ్యమంత్రి నరసింహారావు గారే ఈ విషయాన్ని పేర్కొన్నారు. కొన్నాళ్లుగా కొత్త పరిశ్రమల అవతరణ జరుగుతున్నది. ఇది శుభసూచకమని ఆయన చెప్పారు. నిజానికి క్రితం వారం పది రోజుల్లో సగటున రోజుకొకటి చొప్పున కొత్త పరిశ్రమకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. దాదాపు ఇవన్నీ చిన్న పరిశ్రమలే ఐనా వీటిప్రాముఖ్యత తక్కువేమీ కాదు. చాలా కాలంగా నానుతున్న పథకాలు ఇవి. పారిశ్రామిక వేత్తల్లో, పెట్టుబడిదారుల్లో మళ్లీ కలుగుతున్న విశ్వాసానికి సూచకలివి. ప్రభుత్వం కనుక ఎన్నికల్లో పడిపోయి దృష్టినంతా అటే మరల్చుకొనక పోతే ఇప్పటి వాతావరణాన్ని ఫలప్రదం చేయవచ్చును.

ఉత్తమ చిత్రాలకి బహుమతులు

ఉత్తమ చలన చిత్రాలకు బహుమతులప్రదానం 1968 తరువాత మళ్లీ ఈ సంవత్సరం జరిగింది. అప్పటికీ ఇప్పటికీ ఫిలిం పరిశ్రమకు సంబంధించినంతవరకు పరిస్థితి చాలా మారింది. ఆనాడున్న ఉత్సాహం ఈనాడు ఫిలిం పారిశ్రామిక వేత్తల్లో కనిపించడం లేదు. ఎంతో ఆడంబరంతో ప్రారంభించబడిన బ్రహ్మానంద చిత్రపురి ఈనాటికీ అడవిగానే మిగిలి పోయింది. ఇందుకు పూర్తిగా ప్రభుత్వాన్నే, లేక ఫిలిం పారిశ్రామిక వేత్తలనే నిందించి ప్రయోజనం లేదు. 1969, 1970— రెండు సంవత్సరాలు హైదరాబాదు నగరచరిత్రలో మరువరానివి. ఏ సజీవ నగరానికి అలాంటి స్థితి కలుగ కూడదు. ఇప్పటి ఆకాంక్షలతో భావి అనిశ్చితంగా ఉన్నదశలో లక్షలాది పెట్టుబడి పెట్టడానికి ఎవరైనా జంకుతారు. అందుకే బ్రహ్మానంద చిత్రపురిలో ఎన్. టి. ఆర్. గారి స్టూడియో, ఎల్. వి. ప్రసాద్‌గారి స్టూడియో అవతరించలేదు. ప్రభుత్వం నుంచి ఋణసేకరణ చేసి కూడా అజంతా స్టూడియో వారు జెహాన్నుమా వద్ద, తమ స్టూడియోను లాభసాటిగా నిర్వహించలేక పోయారు. శ్రీ సారథి స్టూడియో చేతులు మారి ఇంకా సంపన్నులైన వారి అధీనంలోకి వచ్చినా, చలన చిత్ర పరిశ్రమాభివృద్ధికి అంతగా దోహదం చేయలేక పోయింది. ఇందుకు ఈ పరిశ్రమ పట్ల ప్రభుత్వంలో కలిగిన ఔదాసీన్యం కూడా ఒక కారణం. మన రాష్ట్రంలో నిర్మాణమైన ప్రతి చిత్రానికి రూ. 50,000 సబ్సిడీ ఇవ్వడానికి నాలుగైదు సంవత్సరాలక్రితం ప్రభుత్వం నిశ్చయించింది. అన్ని హంగులు ఉన్న మద్రాసును వదలి హైదరాబాదులో చిత్ర నిర్మాణం చేయాలంటే నిర్మాతకు అదనంగా ఖర్చు అవుతుంది. కనుక, అందుమూలంగా నష్టం కలుగకుండా ఉండేటందుకై సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. సబ్సిడీలు మొదటినుంచి పరిమిత కాలం వరకే ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం. ఐతే వీటని నిలిపి వేత నాటికి మన రాజధానిలోనే పరిశ్రమ అన్ని హంగులతో అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వమూ నిర్మాతలు కూడా ఆశించారు. కాని అలా జరగలేదు. పైగా సబ్సిడీల నిలిపివేతతో నిర్మాతల్లో నిరుత్సాహం కూడా కలిగింది. కొత్త చిత్రాల నిర్మాణం ఆగిపోక పోయినా, కొత్త నిర్మాతలు మద్రాసు నుంచి రాజధానికి రాలేదు.




కుమారి విజయలక్ష్మి భరతనాట్యం రంగప్రవేశోత్సవం హైద్రాబాదు రవీంద్ర భారతిలో జరిగింది. ఈమె శ్రీ కె. ఎస్. పట్టాభిరామిపిళ్ళ శిష్యురాలు.

చిత్రనిర్మాణానికి కొత్త సౌకర్యాలు!


ఉత్తమ చిత్రాలకు బహుమతులను పంచిపెట్టిన సందర్భంలో, ముఖ్యమంత్రి, చిత్ర పరిశ్రమలో, హైదరాబాదులో చిత్రనిర్మాణం పట్ల కలిగిన అనాసక్తతను ఉదహరించి, పూర్వం కలిగించిన సౌకర్యాలన్నింటినీ కొనసాగించడమే కాక, అవసరమైన కొత్త సౌకర్యాలను కూడా కలిగిస్తామని ఆయన హామీ నిచ్చారు. ఐతే మద్రాసు నగరం పట్ల తారలకు, నటులకు, నిర్మాతలకు ఉన్న మోజును వారే వదులుకోవాలి కాని అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఏమీ చేయ లేదన్నారు. చిత్ర పరిశ్రమ వల్ల పన్నులు రాబడి ప్రభుత్వానికి రావచ్చును. కాని దీనికి మించి రాష్ట్ర ప్రజల సాంస్కృతికాభ్యున్నతికి కూడా దోహదం కలుగుతుంది కనుక సుందర నగరమైన హైదరాబాద్‌ను ఫిలిం పరిశ్రమకు కేంద్రంగా పెంపొందించడం ప్రభుత్వాశయమని శ్రీ నరసింహారావు చెప్పారు. నిర్మాతలు నటులు కూడా కొంత స్వరాష్ట్రాభిమానాన్ని ప్రదర్శించక పోతే ఇది సాధ్యం కాదని ఆయన సూచించారు. పరిశ్రమతరపున శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు మాత్రమే ఈ విషయమై తగు సమాధానం చెప్పారు. సబ్సిడీల కోసం సౌకర్యాల కోసం ఫిలిం పారిశ్రామికులు హైదరాబాదు రాలేదు. కాని సబ్సిడీలు ఇవ్వడం ప్రభుత్వానికి ఏమాత్రం నష్టదాయకం కాదు, పన్నుల రూపంలోను, కొత్త ఉద్యోగాల రూపంలోను ప్రభుత్వానికి చెల్లించిన సబ్సిడీలకు రెండింతలు ఆదాయం కలుగుతుంది కనుక తెలుగు పరిశ్రమాకేంద్రంగా హైదరాబాదుకు రూపు రేఖలు దిద్దడంలో ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించకూడదని శ్రీ అక్కినేని అన్నారు.

ఏ పరిశ్రమైనా పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వమూ సహకరించి సమైక్యంగా కృషి చేసినప్పుడే సాధ్యమవుతుంది. ఇకముందు అలాంటి సహకారం పూర్తిగా కలిగి అందరికీ గర్వం కలిగించేట్లుగా హైదరాబాదులో ఫిలిం పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని ఆశించడానికి నవంబరు 1న జరిగిన బహుమతుల ప్రదానోత్సవం అవకాశం కలిగించింది.

—వి. నాగేశ్వరరావు


ఎంచుకొనుటకు
4 అత్యుత్తమమైన
రేడియోలు!
గెయిషా
అనురాగ
మంగళ
రెమ్కో
రేడియోలు
శ్రేష్ఠమైన శబ్దమునకు
సాటి లేనివి
రేడియో & ఎలెక్ట్రికల్
మాన్యుఫాక్చరింగ్ కం. లి.

మొసలి కథ



'మద్రాస్ పట్నంలోని కూవమ్ నదిలో ఒక పెద్ద మొసలి కన్పించిందట' అన్నాడు చిదంబరం.

'ఎక్కడో పెద్ద పెద్ద నదుల్లో ఉండవలసిన మొసలి కాలవలాంటి కూవమ్ నదిలోనికి యెలాగ వచ్చింది?' అని ప్రశ్నించాడు [illegible].

'ఆ మొసలి కూవమ్ నదిలోనికి రావడానికి ఒక కథ ఉంది' అన్నాడు రామామణి.

'ఏమిటి ఆ కథ?' అని చిదంబరం ప్రశ్నించగా రామామణి చెప్పడం ప్రారంభించాడు.

'ప్రకాశము అనే పేరుగల మొసలి యిదివరకు ఒక పెద్ద నదిలో ఉండేది. ఆ నది ఒడ్డున ఉన్న నేరేడు చెట్టు మీద బలవంతుడు అనే కోతి ఉన్నాది. ఆ మొసలి, కోతి చాలా స్నేహంగా ఉండేవి.

[illegible] కాయ తినాలని బుద్ధి పుట్టింది. ఆ వేళ మొసలి యింటికి వచ్చేసరికి మొసలి భార్య మూలుగుతూ పడుకొంది.

మొసలి యింటికి రాగానే 'ఎందుకు మూలుగుతున్నావు?' అని భార్యను ప్రశ్నించింది.

'నాకు గుండె నొప్పిగా ఉంది. కోతి గుండెకాయ తింటేనేగాని యీ నొప్పి తగ్గదు' అని ఆమె సమాధానం చెప్పింది.

గుండెకాయకోసం స్నేహితుణ్ణి మోసం చెయ్యడం యిష్టంలేక మొసలి ఊరుకొంది. తరువాత కోతి గుండెకాయ తెచ్చిపెట్టమని మొసలిని భార్య పీడించడం ప్రారంభించింది. భార్య పోరు పడలేక మొసలి కోతిని మోసం చేయడానికి నిశ్చయించుకొంది.

మొసలి కోతివద్దకెళ్ళి 'తమ యింటికి భోజనానికి రమ్మని పిలిచింది. 'సరే' అని కోతి మొసలి వీపు మీద యెక్కింది, నదిలో కొంత దూరం వెళ్ళాక, మొసలి విచారంగా ఉన్నట్టు కన్పించింది.

'మిత్రమా! నువ్వు విచారంగా ఉండడానికి కారణం యేమిటి?' అని ప్రశ్నించింది కోతి.

'నా భార్యకు గుండె నొప్పిగా ఉంది. కోతి గుండెకాయ తింటేనే ఆ నొప్పి తగ్గుతుంది. అందుకే నిన్ను తీసికొని వెడుతున్నాను' అని మొసలి కోతితో అన్నది.

'నది మధ్యకు వచ్చాము కదా! ఇక్కడనుంచి కోతి యెక్కడకు పారిపోగలదు?' అనే ధైర్యంతో మొసలి కోతికి నిజం చెప్పివేసింది.

'అటువంటి ఆపత్కాలంలో యుక్తి మార్గమే శరణ్యం' అని కోతికి తెలుసును కాబట్టి కోతి మొసలితో యిలాగ అంది.

'మిత్రమా! ఈ విషయం ముందుగానే, నాకు చెప్పవలసింది. ఈ ముసలి వయస్సులో

తొర్రగానూ గుండెకాయా మోసుకొని తిరగలేక నా గుండెకాయను చెట్టు కొమ్మకు తగిలించి ఉంచాను. తిరిగి నన్ను ఒడ్డుకు తీసుకొని వెళితే గుండెకాయ తెస్తాను.'

'అలాగా? అయితే యిప్పుడే నిన్ను ఒడ్డుకు తీసికొని వెడతాను' అని మొసలి కోతిని తిరిగి ఒడ్డుకు తీసికొని వచ్చింది.

వెంటనే కోతి మొసలి వీపు మీదనుంచి ఒడ్డుకు దూకి, చెట్టు యెక్కిపోయింది. అప్పుడు కోతి మొసలితో యిలాగ అంది

'వెర్రివాడా! గుండెకాయ శరీరం విడిచి విడిగా ఉంటుందా? నువ్వు నన్ను మోసం చేసి చంపడానికి ప్రయత్నించావు. అందు చేత నేను తిరిగి నిన్ను మోసంచేసి తప్పించుకొన్నాను.'

'మిత్రమా! ఇందాక నీతో చెప్పిందంతా అబద్ధం. హాస్యంకోసం నేను అలగ అన్నాను. చెట్టుదగ్గర మిత్రుల కోసం యెదురుచూస్తూ ఉంటుంది' అన్నది మొసలి.

— కోతిని మళ్ళా మోసం చెయ్యాలని మొసలి అనుకొన్నది.

అప్పుడు మొసలితో కోతి యిలాగా అన్నది.

'మాజీ మిత్రమా! మళ్ళా మోసపోవడానికి నేను భారత ప్రభుత్వాన్ని కాదు. నేను గునపలికోతిని. నీ మాయలు నాదగ్గర మళ్ళా పనిచెయ్యవు'

'భారత ప్రభుత్వం యేమిటి? మళ్ళా మోసపోవడం యేమిటి? వివరంగా చెప్పవలసింది' అని మొసలి అడిగింది

పాకిస్తాను సైనిక ప్రభుత్వం తూర్పు బెంగాల్లో దారుణ హింసాకాండను జరుపుతున్నది. అందువల్ల తూర్పు బెంగాలు నుంచి రమారమి కోటిమంది ప్రజలు మనదేశానికి శరణార్థులుగా వచ్చారు. ఈ కోటిమంది శరణార్థులను పోషించడం భారత ప్రభుత్వానికి పెద్ద సమస్య అయిపోయింది' అని అంటూ కోతి చెప్పడం ప్రారంభించింది.

'ఈ సమస్యను సక్రమంగా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం యేమీ ప్రయత్నం చెయ్యలేదు. ప్రపంచరాజ్యాలు అన్నీ కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తాయని భారత ప్రభుత్వం నమ్మింది. తూర్పు బెంగాలు నుండి శరణార్థులు రావడం ప్రారంభం అయి యిప్పటికి యేడు నెలలు దాటింది. అయినా ఈ సమస్యను ప్రపంచరాజ్యాలు యేమీ పరిష్కరించలేదు. ఇంతవరకు పరిష్కారంచేసే సూచనలు కూడ యేమీలేవు. ఈ విధంగా భారత ప్రభుత్వం ప్రపంచ రాజ్యాలను నమ్మి మరొకసారి మోసపోలేదా?' అని కోతి మొసలిని ప్రశ్నించింది.

'ప్రస్తుతం వాదంకోసం, తూర్పు బెంగాలు విషయంలో భారత ప్రభుత్వం ప్రపంచరాజ్యాలను నమ్మి మోసపోయింది అని అంగీకరిద్దాం. కాని భారత ప్రభుత్వం యిలాగ యిదివరకు యెప్పుడు మోసపోయింది?' అని మొసలి ప్రశ్నించగా, కోతి చెప్పడం ప్రారంభించింది.

'మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాకిస్తాను సైన్యాలు కాశ్మీరులో ప్రవేశించి చాలా భాగాన్ని ఆక్రమించుకొన్నాయి. అప్పుడు కాశ్మీరు సంస్థానం భారతదేశంలో చేరింది. వెంటనే మన సైన్యం కాశ్మీరులో ప్రవేశించి, పాకిస్తాన్ సైన్యాన్ని చాలవరకు తరిమివేసింది. ఇంకా కొద్దిరోజులు మన సైన్యం యుద్ధంచేసి ఉన్నట్లయితే కాశ్మీరునుంచి పూర్తిగా పాకిస్తాను సైన్యాలను తరిమివేసి ఉండేది కాని మన ప్రభుత్వం అలాగ చెయ్యలేదు.

మన ప్రభుత్వం తనంతట తాను కాశ్మీరు సమస్యను మిత్రరాజ్య సమితిలో ప్రపంచ రాజ్యాలముందు ఉంచింది. భారతదేశంలో కాశ్మీరు సంస్థానం చేరడం న్యాయమైనది కాబట్టి యుద్ధం లేకుండా ప్రపంచరాజ్యాలు అన్నీ కలిసి, పాకిస్తాను సైన్యాలను కాశ్మీరునుంచి తొలగించి, ఆ భూభాగాన్ని కూడా తనకు అప్పగిస్తాయని మన ప్రభుత్వం నమ్మింది.

కాశ్మీరు సమస్యను ప్రభుత్వం ప్రపంచ రాజ్యాలముందు ఉంచి, యిరవై సంవత్సరాలు దాటిపోయింది. అయినా, ప్రపంచరాజ్యాలు కాశ్మీరు సమస్యను యింతవరకు పరిష్కరించలేదు.

ఇది ప్రపంచ రాజ్యాలను నమ్మి భారత ప్రభుత్వం మోసపోవడం కాదా?' అని కోతి మొసలిని ప్రశ్నించింది.

'నువ్వు చెప్పినట్లుగా భారత ప్రభుత్వం యిదివరకు ప్రపంచరాజ్యాలను నమ్మి మోస పోయింది. అందుకు నేను అంగీకరిస్తున్నాను. కాని యిప్పుడు తూర్పు బెంగాలు విషయంలో భారత ప్రభుత్వం ప్రపంచరాజ్యాలను నమ్మి మరొకసారి మోసపోయింది' అని యెలాగ చెప్పగలవు?'

'తన వాదాన్ని ప్రపంచరాజ్యాలు అన్నీ బలపరుస్తున్నాయి' అని భారత ప్రభుత్వం చెబుతున్నది. మన మంత్రులు ప్రజల ఖర్చుమీద ప్రపంచంలోని మూలమూలలలో ఉన్న రాజ్యాలకు కూడా వెళ్ళి, మన వాదాన్ని ఆ రాజ్యాలకు నచ్చచెబుతున్నారు. మొట్టమొదట ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మోహన కుమారమంగళం, షా నవాజ్ ఖాన్, శు[illegible] సిద్ధార్థ శంకర్‌రాయ్, కరణ్‌సింగ్, మొయినుల్ హక్ చౌదరి, స్వరణ్ సింగ్ మొదలైన మంత్రులు పర్యటనలుచేసి వచ్చారు. అప్పటినుంచి యిప్పటివరకు మంత్రులు [illegible]గా విదేశాలలో పర్యటనలు చేసి మనవాదాన్ని విదేశాలకు తెలియ జేస్తున్నారు. తమ పర్యటనల మూలంగా ప్రపంచరాజ్యాలు అన్నీ మనలను బల పరుస్తున్నాయి తమ పర్యటన ఫలప్రదమయింది, అని మంత్రులు దేశానికి తిరిగి రాగానే ప్రకటనలు చేస్తారు కదా! ఈ పరిస్థితిలో భారత ప్రభుత్వం ప్రపంచ రాజ్యాలను నమ్మి మరొకసారి మోసపోయింది' అని యెలాగ చెప్పగలవు?' అని మొసలి తిరిగి ప్రశ్నించింది.

'భారత విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ రష్యా, జర్మనీ, ఇంగ్లాండు, అమెరికా మొదలైన దేశాలలో పర్యటన చేశారు. 'తన పర్యటన ఫలవంతమైనది' అని స్వరణ్ సింగ్ జూన్ 22 న తేదీన ఒక ప్రకటన చేశారు. కాని అమెరికా, పాకిస్తానుకు ఆయుధాలు సరఫరా చేస్తున్నట్లుగా ఆదేరోజున వాషింగ్టనునుంచి ఒక వార్త వెలువడింది.

ఈ పరిస్థితిలో కూడా అమెరికా పాకిస్తానుకు ఆయుధాలు సరఫరా చేయడం భారత ప్రభుత్వ రాజనీతికి పరాజయం కాదా? భారత ప్రభుత్వం ప్రపంచరాజ్యాలను నమ్మి మరొకసారి మోసపోవడం యిది కాదా?' అని కోతి తిరిగి ప్రశ్నించింది.

'అమెరికా పెట్టుబడిదారీ దేశం. అందు చేత మనం అమెరికాను [illegible]గా నమ్మడానికి అవకాశం లేదు. కాని సోషలిస్టు రాజ్యాలు అన్నీ మనలను గట్టిగా బలపరుస్తున్నాయి

[illegible] ప్రభుత్వ [illegible] అంటావు?' అని మొసలి అడిగింది.

'పోషిస్తు రాజ్యాల ప్రవర్తన కూడ కొంచెం యించుమించుగా అలాగే ఉంది. ఉదాహరణకు యుగోస్లావియా అధ్యక్షుడు టిటోను తీసి కొందాం. అధ్యక్షుడు టిటో అక్టోబరు నెలలో మనదేశంలో పర్యటించాడు. 'తూర్పు బెంగాలు విషయంలో టిటో మన దేశాన్ని పూర్తిగా బలపరుస్తున్నాడు' అని మన ప్రభుత్వం అదేపనిగా ప్రచారం చెయ్యడం ప్రారంభించింది. కాని అది నిజం కాదు.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో భారత అధ్యక్షుడు గిరి కలిసి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన తాలూకు యింగ్లీషు పాఠంలో 'తూర్పు బెంగాలు' అనే పేరు ప్రస్తావించబడింది. కాని ఆ ప్రకటన తాలూకు యుగోస్లావియా భాష పాఠంలో 'తూర్పుపాకిస్థాన్' అని ఉన్నది. అంటే మన దేశం అహోరాత్రాలుగా 'బంగ్లాదేశ్' అని ప్రచారం చేస్తున్న భూభాగాన్ని టిటో కూడా పాకిస్థానులో భాగంగానే గురిస్తున్నాడు. కాని 'బంగ్లాదేశ్'గా గుర్తించలేదు. ఈ పరిస్థితిలో మన 'చిరకాల మిత్రుడు' టిటో కూడా భారత ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నాడు అని చెప్పగలమా?' అన్నది కోతి.

'సరే, యుగోస్లావియా విషయం విడిచి పెట్టు. అది చిన్నదేశం. ఇకపోతే సోషలిస్టు అగ్రరాజ్యం రష్యా తూర్పు బెంగాలు విషయంలో మన ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నది కదా! దానికి నీ సమాధానం యేమిటి?' అన్నది మొసలి.

'రష్యా కూడా బంగ్లాదేశ్ విషయంలో మన ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచడం లేదు. అక్టోబరు నెలలో మాస్కో నుండి [illegible] రష్యా అల్జీరియా సంయుక్త [illegible]లో యిలాగ ఉంది.

'భారత్—పాకిస్థానుల యొక్క జాతీయ [illegible] ప్రాదేశిక సమగ్రతను మేము గౌరవిస్తున్నాము. ఆ రెండుదేశాల మధ్యను ఉన్న సమస్యలను శాంతియుతంగా అవి పరిష్కరించుకోవాలని కోరుతున్నాము.'

ఈ ప్రకటన తాలూకు పూర్తి [illegible] భారత ప్రజలు [illegible] [illegible]. పాకిస్థాను [illegible] [illegible]

[illegible]

ప్రతను రష్యా గౌరవిస్తున్నది. అంటే తూర్పు బెంగాలు ప్రాంతం పాకిస్థాను నుంచి విడిపోవడాన్ని రష్యా బలపరచదు. ఇంకా సూటిగా చెప్పాలంటే 'బంగ్లాదేశ్'ను రష్యా బలపరచదు. ఇదేనా రష్యా మన ప్రభుత్వాన్ని బలపరచడం?' అని కోతి తిరిగి మొసలిని ప్రశ్నించింది.

'రష్యా వైఖరిని గురించి మనం పట్టించుకోనక్కరలేదు' అని ప్రధానమంత్రిణి ఇందిరాగాంధి అక్టోబరు 14 వ తేదీని బొంబాయిలో ప్రకటించింది కదా! అందు చేత మనం రష్యా వైఖరిని గురించి ఆలోచించనక్కరలేదు' అన్నది మొసలి.

'మనదేశపు విధానాలకు వ్యతిరేకంగా రష్యా చెప్పినప్పుడు, ఆ మాటలను, ఆదేశపు వైఖరిని మనం పట్టించుకో నక్కరలేదు' అని ఇందిరాగాంధి చెప్పింది కదా! అటువంటప్పుడు రష్యా మనదేశాన్ని బలపరచినప్పుడు మాత్రం రష్యా వైఖరిని గురించి మనం యెందుకు పట్టించుకోవాలి ?'

ఓం నమః శివాయ

కం. భళుక్కుమని మెరిసె మదిలో
భామలేశుని, నిత్యానంద, నిర్వికారునిన్
భిరస్థిర రమ్యమూర్తిని
భీక్ష్ణభావ భరింప బాలేందు ధరున్.

కం. ఘుర్‌మని పక్షి తొ ఎగిరెద
ఘూఘూ యందురు నా సంకల్ప నిర్వ
హణ నతిన్

ఘృ, ఘృణపిస్తుం నితతము
ఘ్రూ, క్రూరులు కంటకులు, కతిన
కపురెల్కన్.

కం. ఛే కెక్కడపోయి విరమింతు,
ఛే నేనేమని విన్నింతు నీ వ్యర్థరూపు
ఛై ఛై గంతి గోలెత్తదన్
ఛో, రొమ్మతు, రోదింతు, సాధింతు,
సాంబునిదయన్.

కం. ఘో, ఘోరాతి ఘోరము
ఘౌ, దౌదుల నడిలి, లెక్కించలేను
ప్రయాసను
ఘంఘంఘ గళానన్నై
ఘంఘారవ నోహాదమిచ్చి సదృష్టి
గిరికిన్.

—కవయిత్రి: శ్రీమతి పరవస్తు గిరి

'రష్యా కూడా మనదేశాన్ని పూర్తిగా బలపరచడంలేదు' అనే వాస్తవాన్ని ప్రజలకు బహిరంగంగా చెప్పే ధైర్యం లేక ఇందిరాగాంధి యీవిధంగా తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. తూర్పు బెంగాలు విషయంలో ఇందిరాగాంధి అవలంబించిన వైఖరికి — సోవియట్ — అల్జీరియా సంయుక్త ప్రకటన పరాజయం కాదా ?' అని కోతి ప్రశ్నించగా మొసలి కొంచెంసేపు వరకు మాట్లాడలేకపోయింది.

'ప్రపంచ రాజ్యాలు తూర్పు బెంగాలు విషయంలో మనదేశాన్ని రాజకీయంగా బలపరచడం లేదనుకో. కాని శరణార్థులను పోషించడానికి ఆర్థిక సహాయం చేస్తున్నాయి కదా ! దానికి యేమంటావు?' అని మొసలి కొంచెంసేపు ఆయిన తరువాత ప్రశ్నించింది.

'ప్రపంచ రాజ్యాలు శరణార్థులను పోషించడానికి కొంతవరకు భారతదేశానికి సహాయం చేస్తున్నాయి. కాని శరణార్థుల నిమిత్తం భారతదేశం ఖర్చు చేస్తున్న మొత్తంలో ఆ సహాయపు మొత్తం చాలా స్వల్పం. ఆయినా ఈ సహాయం యెల్లకాలం వస్తుందా?

శరణార్థులు తిరిగి వారి దేశానికి వెళ్ళగల పరిస్థితి కల్పించడమే తూర్పుబెంగాలు సమస్యకు పరిష్కారం అవుతుంది కాని ఈ ఆర్థిక సహాయంవల్ల అసలు సమస్య పరిష్కారం అవుతుందా ? శరణార్థులు తిరిగి వెళ్ళిపోగల పరిస్థితి తూర్పుబెంగాల్లో కల్పించడానికి ఏ దేశం ఆయినా ప్రయత్నం చేస్తున్నదా?

కాశ్మీరు విషయంలో ప్రపంచ రాజ్యాలను నమ్మి తండ్రి మోసపోయాడు. తూర్పు బెంగాలు విషయంలో ప్రపంచరాజ్యాలనునమ్మి కూతురు మోసపోయింది. భారత ప్రభుత్వం మళ్ళా మోసపోవడం యిది కాదా ?

నేను మాత్రం భారతప్రభుత్వం వలె మళ్ళా మోసపోను. నీ [illegible]యలు నా దగ్గర మళ్ళా పని చెయ్యవు' అని కోతి మొసలితో స్పష్టంగా చెప్పివేసింది.

అప్పుడు యేం చెయ్యాలో మొసలికి తెలియలేదు. తాను తిరిగి కోతిని మోసగించి కోతి గుండెకాయను సంపాదించలేదు. కోతి గుండెకాయ తీసికొని వెళ్ళకుండా

(66 వ పేజీ చూడండి)

ఒక వారం విపరీతం


ఫాలాక్షుడు

అర్ధరాత్రి అబలహత్యా

ఢిల్లీ గ్రేటర్ కైలాష్‌లో అయిదైళ్ల వడు మన్న రాజారాణి అనే ఆమెను 11వ తేదీన అర్ధరాత్రి ఎవరో చంపి పారిపోయారట. ఆరోజు రాత్రి 11.30 వరకూ కబుర్లు చెప్పుకున్నాక ఆమె భర్త వరండాలోనూ, ఆమె ఆరుబైటా పడుకున్నారట. మిగతా వాళ్ళు, పనివాళ్ళు యింట్లో పడుకున్నారట. ఆమె భర్త విజయశంకర్ బార వకు కొంతకాలంగా కళ్ళు సరిగా కనుపించటం లేదట. అర్ధరాత్రి తన భార్య వేసిన కేక కాయన నిద్ర లేచి, బహుశా ఆమెకేదో పీడకల వచ్చి వుండ లని అనుకుని, ఏమిటి? ఏమయ్యింది? అని అడిగా డట. మంచం మీంచి లేవకుండానే. బాబోయ్ నన్నెవరు తూట్లుతూట్లుగా పొడిచి, పారిపోయారు. నేను తిరిగి లేకుండా వున్నాను అని అరిచిందట. ఆ అరుపుకు చుట్టుపక్కల వారు, ఇంట్లోని వారు వచ్చి చూస్తే ఆమె రక్తపు మడుగులో ఆ మంచం మీద విలవిల తన్నుకుంటోందట. కంఠం మీద, చేతి మీద, భుజాల మీద, కాలి మీద, మెడ మీద, పిరుదుల మీద చేరి మొత్తం ఎనిమిది గాయాలయ్యాయట. గాయాలు పడిన తీరు చూస్తే ఆమె బహుశా హంతకు (లతో) నితో పోట్లాడి పెనుగులాడే వుండుం డచ్చనిపిస్తోందట. 1.30 రాత్రి ప్రాంతంలో ఆమెను ఆస్పత్రికి తీసుకు వెళ్తే అక్కడ 2.20 దాటాక చేర్చుకున్నారట. తీరా చేర్చుకున్నాక ఆమె చనిపోయిందట.

నీళ్ళకిపోతే నెక్లెస్ అపహరణ!

ఢిల్లీ ముల్తానీధాంకాకు చెందిన రుక్మిణీదేవి అనే ఆవిడ నీళ్ళ కోసం రోడ్డు పంపు వద్ద నిలబడి వుండగా ఎవరో ఆమె మెడలోని ఆరొందల రూపాయల ఖరీదైన నెక్లెసు కొట్టేశారట— ఎవరు!!! నువ్వేజాకు లే!! హావ్వోన్!



సురేంద్రనగర్‌కు చెందిన కూడ అనే గ్రామంలో దీపావళి పండుగ నో కుటుంబంలో ఏడుగుర్ని పొట్టన పెట్టుకున్నదట. చూరుక్రింద పెట్టిన దీపావళి దీపం ఆయింటి వారంతా పడుకున్నాక అదును చూసుకుని చూరును చుట్టిందట. దాంతో ఆ పాకంతా తగులబడిందట. ఇంటి పెద్ద, ఆయన భార్య, ముగ్గురు కూతుళ్ళు, ఒక కొడుకు, ఒక మనవరాలూ మలమలమాడి చనిపోయారట. ఆయన పెద్దకొడుకూ, కోడలూ ఒళ్ళు కాలినా, ప్రాణాలతో బయటపడ్డారట.

అన్నదమ్ముల తగాదా— మధ్యవర్తి హత్య

బెంగుళూరుకు చెందిన శివశంకరప్ప అనే ఆటో రిక్షా డ్రయివరు తన తమ్ముడు పుట్ట నిరుద్యోగాన్ని పోషిస్తూ కూర్చోడం చూసి విసిగి, చేస్తే వుద్యోగం చెయ్, లేకపోతే యింటికి రాకు అని తిట్టి తాను వెళ్ళిపోయాడట. అన్నగారిమీద కసిపట్టిన పుట్ట ఆతన్ని వెతుక్కుంటూ వెళ్ళి, పాలన్‌గుట్ట హళ్ళి వద్దనున్న నో హోటలు ముందు చూసి, పరుగునవెళ్ళి అన్నగారితో పోట్లాట ప్రారంభించినాడట. శ్రీనివాసరావు అనే మరో ఆటోరిక్షా డ్రయివరు ఆ అన్నదమ్ములను సముదాయించి, విడదీయబోయే సరికి పుట్టణ్ణని కత్తితో పొడిచాడట. ఈ కాండలో శివశంకరప్ప కూడా తన తమ్ముడికి సహాయం చేశాడట. ఆసుపత్రికి తీసుకువెళ్ళేదారిలో శ్రీనివాసరావు చనిపోయాడట. అందుకనే వేలనిపోయేవి నెత్తిన పులుముకోరాదంటారు పెద్దలు.

కిరాతకచర్యకి కారణం కుటుంబ కలహం

కాట్పాడి రైల్వే స్టేషనులో మంచినీళ్ళు అందిచ్చేవానిగా పని చేస్తున్న భూసామి అనే అతనికి 12 ఏళ్ళ కొడుకు, 9 ఏళ్ళ, 5 ఏళ్ళ కూతులిద్దరూ వున్నారట. ఆయన తన ముగురు పిల్లలను తీసుకుని శంబరియనల్లూరు వెళ్ళి తన తల్లిని కలుసుకుని, తిరిగి మళ్ళీ కాట్పాడికి బయలుదేరి మధ్యే మార్గంలో తన ముగ్గురు పిల్లలనూ నో నూతిలో పడేసి చంపి, తాను పరుగున పోయి తిరువలం నుంచి వస్తున్న రైలు క్రింద తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడట. ఈ కిరాతక చర్యకు కేవలం, కుటుంబ కలహాలే కారణమని పోలీసు పసిగట్టేరుండట. కాపోతే కుటుంబంలో ఆనందం పట్టలేకా యిటువంటి ఘాతుకాలు చేసేది!

ఢిల్లీ పంజాబిభాగ్‌కు చెందిన నో సరుకు నోజు సంబంధించిన అధికారి సైగల్ అనే ఆయన రిటైరయ్యాక ప్రేమమోహిని అనే 24 ఏళ్ల అమ్మాయిని వివాహం చేసుకున్నాడట. ప్రేమమోహిని గర్గాన్ ప్రభుత్వ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరరట. హాస్టల్లో వుంటున్న యీమె 19వ తేదీ తన భర్త యింటికి వెళ్ళిందట. 20వ తేదీన ఆమె చనిపోయిందట. రాత్రి మా ఆవిడకు విపరీతమైన కడుపు నొప్పి వచ్చి గిలగిల్లాడిపోయింది. తెల్లవారి చనిపోయింది అని సైగల్ అన్నారట. ఇది నిజంకాదని, దీనిని క్షుణ్ణంగా పరిశీలించి చర్య తీసుకోవాలని ప్రేమమోహిని పని చేసే కాలేజీలో పనిచేసే వారంతా ఏకగ్రీవంగా కోరారట. ప్రేమమోహిని తన జీవితం భయంకర గండాలో పడిందని, దినదినం భయంగానే వుందని, తనను అత్తగారూ, ఆడబడుచులూ, భర్తా కొట్టి చంపుతున్నారని స్నేహితులతో అన్నదట.

అమ్మాయి వెంటపడ్డ అబ్బాయిల అవస్థ

మహాజనులారా! దేశ యువకులారా! ఆడపిల్లల్ని ఏడిపిస్తూ, వారి కూడా పడితే ఏమవుతుందో తెలుసా! కానూర్పులో ముగ్గురు యువకులు నో కాలేజీ అమ్మాయిని వేళాకోళం చేస్తూ, అవమానకరమైన మాటలు అంటూ కూడాపడి, అందుకు అడ్డొచ్చిన ప్రిన్సిపాలును కూడా వేళాకోళం చేశారట. తత్ఫలితంగా పోలీసులసహాయంతో పురజనులు వారి ముగ్గురి బుర్రలూ గొరిగి, ముఖానికి నల్ల రంగు పూసి, నో రెండుగాడిదలను తెప్పించి వారిలో నోయిద్దర్నిగాడిద మీద ఎక్కించి, మూడోవ్యక్తిని నడిపిస్తూ వూళ్లో రాజవీధుల వెంట వూరేగించారట. తమ కాగతి ఎందుకు పట్టిందో కూడా చూపరులకు వారిచేత చెప్పించారట. అంతతో ఆగక గాడిదలెక్కిన వారి చేతికి చెరో చెప్పుయిచ్చి ఒకరినొకరు కొట్టుకోండి. అని కొట్టుకునేట్లు కూడా చేశారట. జాగ్రత్త! కనుక ఆడపిల్లల జోలికి, పొంతికి పోడం మంచిదికాదు. స్త్రీ శక్తి స్వరూపిణట. డోంతక్కేర్.



ఒకవారం విపరీతం

ట్రాన్సిస్టర్ కోసం కూతుర్ని అమ్మిన తల్లి

మాతృమూర్తులనేక రకాలు. అందులో వో రకం మాతృమూర్తి పాంటివిడోలో బయటపడ్డది. పాంటివిడోలో వో మాతృదేవత ముచ్చటపడి తను కావాలనుకున్న జపాను తయారీ ట్రాన్సిస్టరు రేడియో కోసం తను నవమోసాలూ మోసి కని కంటిన తన 13 ఏళ్ళ కూతుర్ని తెగనమ్మిందట. ట్రాన్సిస్టరు తీసుకుని, డబ్బుగా ఆమె తన కూతుర్ని యిచ్చేసిందట. ఈ క్రియలో ముప్ఫయ్యేళ్ళ అవివాహితుడామెకు అండగా వున్నాడట. తనను కొన్నవారివద్దనుంచి ఆ 13 ఏళ్ళ అమ్మాయెలాగో తప్పించుకుని, దగ్గర్లోవున్న పోలీసు స్టేషన్ను ఆశ్రయించిందట. పోలీసులా తల్లినీ, ఆమె సహాయకుణ్ణీ అరెస్టు చేశారట. కూతురు కనుక్కుంటే వచ్చేది ట్రాన్సిస్టరు డబ్బెట్టి కొనుక్కుంటేగాని వచ్చేది కాదనీ ఆమాతృమూర్తి ఆలోచించి పని చేసుంటుంది. పాయింట్—వాక్!

సాయుధ దుండగుల దౌర్జన్యం

ఢిల్లీ గ్రేటర్ కైలాష్‌కు చెందిన ఒక పురావస్తు వ్యాపారి కొడుకు రమేష్ అనే అతను రామ్‌భార్గవ అనే స్నేహితునితో కలిసి వ్యాపార విషయంగా వో పాయింట్ కలవడానికి 11 వ తేదీ పుదయం వెళ్ళారట. రాత్రి పదకొండు దాటినా రమేష్ యింటికి రాకపోయే సరికి అతని తమ్ముడు 21 ఏళ్ళ సుభాష్ తన కారులో రామ్‌భార్గవ ఇంటికి వెళ్ళి, అక్కడ విచారిస్తే అతను రాలేదని తేలిందట. తిరిగి అతను తన కారు వద్దకు వచ్చేసరికి కారు టైరు పంచర్రై వుందట. దాంతో టైరు మార్చడాని కుపక్రమించేసరికి వో నలుగురు తుపాకులతో వచ్చి, అతన్ని భయపెట్టి బరబర యీడ్చుపోను ప్రారంభించారట. భయంతో సుభాష్ వేసే కేకలకు కొందరు పరుగున వస్తే ఆ దుండగులు గాలిలో తుపాకి పేల్చి వారిని భయపెట్టి, జీపులో పారిపోయారట. సమయానికి వార్త తెలిసిన పోలీసులు ఆ జీపును వెంటాడినా, వారు అందకుండా హరియానా వైపు పారిపోయారట.



స్త్రీలోని ఆకర్షణ ?

స్త్రీ అంటే పురుషుడు ఎందుకంత పడిచస్తాడో బెకన్ హామ్స్ కెంట్‌కు చెందిన శాస్త్రవేత్తలు పసిగట్టేశారట. వారు యీ విషయం మీద అయిదేళ్ళ నిర్విరామంగా కోతులమీద ప్రయోగం చేశారట. ఆడకోతి ఒకరకమైన సువాసనను పుత్పత్తి చేసుకుంటుందని, మత్తులాంటి ఆవాసనకు మగకోతి గంగవెర్రులెత్తి పోతుందనీ వారన్నారట. ఈ సెంటు వంటిదాన్ని కొన్ని ఆడకోతులనుంచి తీసి, దానిని వేరే నాలుగు ఆడకోతుల మీద చల్లేసరికి, ఆఆడ కోతులను చూసిన మగకోతులు వాటి మీద వ్యామోహంతో కొట్టు మిట్టులాడాయట. ఈ విషయాన్ని వో పత్రికలో రాసినదార్ఫురా కార్ల్‌లాన్స్ 'స్త్రీ పురుషుల మధ్య ఏదో రసాయన ఆకర్షణ వున్నట్టు తెలుస్తూనే వున్నది. కానీ జ్ఞానం తీరుబడి లేని మానవుడు, ఆడంబరాలకు లోనైన యీనాటి యాంత్రిక మానవుడు యీ విషయం గ్రహించలేక పోతున్నాడు' అని అన్నారట. కోతులమీద బుజావైన యీ ప్రయోగాన్ని మన్మథ్యుల మీద కూడా వారు చేస్తారట—బిలిదేరిజ కెమికల్ యాక్షన్ ఇన్‌లవ్...హెచ్‌టు వోష్లన్......

వ్యాపారం వల్ల వైరం అయిన స్నేహం

ధర్మపురికి చెందిన వెర్పళ్ళి అనే గ్రామంలో చిన్నరాజు అనే పాతికేళ్ళ యువకుడూ, హరిశ్చంద్రనూరుకు చెందిన 29 ఏళ్ళ దొరస్వామి గలిసి జమిలిగా వడ్డీవ్యాపారం ప్రారంభించారట. వ్యాపారంతోపాటు వారిద్దరిమధ్యా స్నేహం దూరమై వైరం పెరరిగి, చివరికది పగగా మారిందట. దాంతో చిన్నరాజు కత్తితీసుకుని, దొరస్వామిని 14 చోట్ల తూట్లు తూట్లుగా పొడిచి, చంపేశాడట.

స్వాగతం ని అంతరార్థం!

వారణాసికి చెందిన హలోపా అనే గ్రామంలో హరిజనులకు, ఆవూరి మిగతా జనులకూ కాలవనీరు పంపిణీలో తగాదా వచ్చి ఆ తగాదా పెరిగి యుద్ధముయ్యిందట. ఈ యుద్ధాన్ని ఆపడానికి పోలీసులు సాయుధులై వచ్చేసరికి హరిజనులు వారికి స్వాగతం చెప్పి, వోయిద్దరు కాన్‌స్టేబుల్స్‌ను చావ చితకబాది, ఒకపాకలో బంధించి, ఆపాకకు నిప్పంటించి వారిని సజీవదహనం చేశారట. ఈ యుద్ధంలో చాలా మంది గాయపడ్డారుట.




డబ్బుకోసం...!

పాకిస్తాన్ తన యుద్ధానికి కావలసిన డబ్బు కోసం బూతుబొమ్మలు, బూతు బొమ్మల పుస్తకాలు, బూతుబొమ్మల సినిమాలు అమ్మడం ప్రారంభించిందట. పాకిస్థానంతా యీ అమ్మకంతో పెరిగిపోతోందట. వ్యాపారంలో పాల్గొంటున్న ఆడా, మగా అంతా కూడా ఆనందంగా వున్నారట. కోరినవారితో కొత్తవారితో చక్కగా యిదేచ్ఛగా లైంగిక కలయికలు, బోలెడు డబ్బు అని వారు సంబరపడుతున్నారట. వయసులో వున్న అందమైన ఆడపిల్లకు యీ కార్యక్రమం వల్ల రోజుకు 394 రూపాయలు (మన లెక్కలో) వస్తున్నాయట. బాపురే. . . . ఛాపు శిల్పసాధనా!! హావ్వుయ్. . . .

ఇది దారి కాదు!

వెల్లూరి సీతా రామేశ్వరరావు



గడియారం మూడు కొట్టింది.

గంటం చదవడానికి బాహ్యంలోకి వచ్చాను. కాని లేవ బుద్ధి అవలేదు. ఇంకా జాగ్రదవస్థ నన్ను వీడినట్టే వుంది. చాల ఇద్దకంగా వుంది. కుడిచేత్తో కిటికీ రెక్క తెరచాను. ప్రపంచంతో నాకు సంబంధం కలిగినట్టు అనిపించింది. బయట యింకా చాల చీకటిగా ఉంది. గాలి చల్లగా ఉంది.

అంతా ఆవరి హడావిడిలో వారున్నారు. బస్సు, సైకిళ్ళు అవతడవాడు చిన్న కార్లు రాంబాణంలా దూసుకుపోతున్నాయి. వీరికీ వినబడే ఓపికా, ఆలోచించే తీరుబడీ లేనట్టు కనిపిస్తున్నారు.

ప్రతిపేట్ను చెప్పే జగన్నాధంగారూ, దగ్గుతూ పాదుం చేసుకునే అరవై యేళ్ళ మాజీ గుమాస్తాగారూ, అన్నమామా దెబ్బలాడే ఎదురింటి అలివేలమ్మగారూ నాకు కిటికీలోంచి దర్శనమిచ్చారు. అన్నీ పాతవే. నిత్యాలుగా అందర్నీ చూస్తున్నాన్నే. కాని ప్రతిరోజూ చూసినప్పుడే కొత్త. ఏదో తెలియని బాధ్యతంతోషంలాంటిది నన్ను ఆ క్షణాల్లో ఆవరించుకుంటుంది.

'కాంతా! కాఫీ.' అలవాటుప్రకారంగా కేకేశాను.

కాని మరుక్షణమే గుర్తుకొచ్చింది, కాంత అమ్మానాన్నల్ని చూడడానికి వెళ్లిందని. నా పరధ్యానానికి నవ్వు వచ్చింది.

స్టౌ వెలిగించి కాఫీ నీళ్ళు పడేశాను.

ముఖం కడుక్కొని ప్రొద్దున్న తిరగేసిన పేపరే తిరిగి చూశాను. కాని ఏం విశేషాలు కనపడలేదు. మామూలు వార్తలే!

కాఫీ నీళ్ళ హోరు వినిపించింది.

కాఫీ కలుపుతూండగా రాఘవయ్య వచ్చాడు. 'ఏరా! ఏమన్నా పిండివంటలు మొదలెట్టావేమిటి?'

నవ్వి కాఫీ గ్లాసు అందిచ్చాను.

ఏమీ మొహమాటం లేకుండా అందుకుని 'టిఫిన్ కూడ ఉంటే చాలా బాగుండేదిరా' అన్నాడు.

'తేరగా వస్తే అటువంటికూడ రుచిగా ఉంటాయి! అయినా నీ పోలీసు బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు' అన్నాను నవ్వుతూ.

రాఘవయ్య నేను బాల్య స్నేహితులం. అక్షరాభ్యాసం దగ్గర్నుంచి, రిటైర్ అయ్యేదాకా యిద్దరమూ దగ్గర దగ్గరగా వున్నాం. ఈ ప్రశాంత సంధ్యలో బాల్యస్మృతులను, యవ్వన విందుల్నీ, సంసార బాధ్యతల్నీ రోజూ సమీక్షించుకుంటూ రోజు రోజూ తృప్తిని పొందుతూంటాం.

కాఫీ త్రాగాక హాల్లోకి వచ్చి కూర్చున్నాం. చదరంగం బల్ల సిద్ధం చేస్తుండగా రాఘవయ్య 'వద్దురా! ఈ రోజు మనసేం బాగోలేదు.' అన్నాడు.

ఆశ్చర్యపోతూ

చాపోటి వెలిగించాడు.

విస్మయంగా చూశాను. 'ఏమైందిరా?'

'అలా బయటికి పోదాం. మనస్సు కాస్త ప్రశాంతిగా వుంటుంది.'

ఇద్దరం కృష్ణ ఒడ్డున కూర్చున్నాం. గాలి చల్లగా వీస్తోంది. క్రిష్ణ తరంగాలు సంగీతం పాడుతున్నాయి.

రాఘవయ్య ప్రారంభించాడు. 'చలపతీ! ఈ వయస్సులో మనం కోరుకునేది డబ్బా, అన్నులూ కాదురా! ఆత్మీయుల ఆదరాభిమానాలు. అవే మన మనఃశాంతికి సోపానాలు. ఇన్నాళ్ళు మనం పెంచి విద్యాబుద్ధులు చెప్పించిన మన సంతానంనుంచి ఆప్యాయతని కోరతాం. అది శూన్యమైనప్పుడు చివరకు మిగిలేది వేదన!'

మొత్తానికి రాఘవయ్య యింట్లో ఏదో జరిగిందనిపించింది. అసలే వాడిది సున్నితమైన మనస్తత్వం. ఏదైన కొంచెం వ్యతిరేకంగా గలిపిస్తే భరించలేడు. రకరకాల కోణాల్లో శల్యపరీక్ష చేశాడు.

'మా సుపుత్రుడు ఉద్యోగం మానేసి వ్యాపారం చేస్తాడుట. ఇదంతా అవివేక ప్రోద్బలమే ననుకో. దానికితోడు మామగారి మాట తోడయింది. జానకి పెళ్ళికి వీలు వేసిన పద్దేసు తనకిచ్చేంటాను...' నిర్వేదంగా అన్నాడు.

వాడి బాధ అర్థమైంది. వాడికి యింత చిన్న కారణమైనా చాలు. ... మరీ భాగ్యవంత కుటుంబం కాకపోయినా పిల్లలందరికీ మంచి సంబంధాలు చేశాడు. ఆఖరిపిల్ల జానక్కి కూడ సంబంధాలు వెతుకుతున్నాడు.

'ఈ వయస్సులో కలిగిన ప్రతివాడు దాన్ని తీర్చుకోడానికి దారులు వెతుకుతార్రా. కొంత మంది మౌనంగా సవరిస్తారు, మరి కొంతమంది రాక్షసత్వం అవలంబిస్తారు. కోడలపిల్ల సాధింపులూ, రాద్ధాంతాలూ, పక్కమీదో నక్కమీదో పెట్టే తిట్లు, వాడు తిరిగివద్దం... ఛ... ఛ... సిగ్గు... సిగ్గు... వెధవ జీవితం.'

'రాఘవా! వెంట్రుకలున్నప్పుడు చిక్కులేకుండా మానవరా! అన్నీ సర్దుకుపోవాలిరా. నేను కూడా ఆనందుకి చెబుతాను. మిగతా విషయాలు తర్వాత ఆలోచిద్దాం...' అన్నాను స్పష్టంగా.

నిన్ను చూస్తే, నాకు ...

ఇది దారి కాదు!

అప్పుడిరా, నీ జీవితం పండించిన తృప్తి. ఇద్దరు ఆడపిల్లలకి మంచి సంబంధాలు చేసి పంపేశావు. హాయిగా గుండెల మీద చెయ్యి వేసుకుని కూర్చున్నావు. ఇంకా నన్ను బాధలూ, సమస్యలూ పూర్తిగా వదల్లేదు.' వేదనాపూరితంగా అన్నాడు.

సమస్య వచ్చినప్పుడు అలాగే అనిపిస్తుంది అందరికీ. ఎదుటివాడేదో సుఖపడిపోతున్నాడని భ్రాంతి పడతాడు కాని దూరపు కొండలు అందంగా కనపడతాయి తప్ప, వాటిలోని రాళ్ళు, పొదలు కనిపించవు.

* * *

భోజనం పూర్తయ్యేసరికి తొమ్మిది అయింది.

డ్రాయర్ మీద సాయంత్రం వచ్చిన రెండు కవర్లు అందుకున్నాను. శాంత యింత పెద్ద ఉత్తరాలు రాస్తుందా? అని ఆశ్చర్యపోతూ విప్పాను.

'శ్రీవారికి; మద్రాసు.

శాంత నమస్కరించి వ్రాయునది.

ఆ రోజు క్షేమంగా చేరాము, అల్లుడు అమ్మాయి స్టేషన్‌కి వచ్చారు. శారద నన్ను చూడగానే చాటంత మొహం చేసుకుని 'నాన్నగారు రాలేదేం' అని అడిగింది. దానికి నామీదకంటె మీమీదే అభిమానం ఎక్కువాయె! రిక్షాలు పిలుస్తారేమో అనుకున్నాను. స్టేషన్ బయటికి వచ్చాకా కాని దూరంగా వున్న నల్లకారుని చూపి 'అమ్మా మొన్ననే కొన్నామే. బిజినెస్ మొదలెట్టాకా టాక్సీఖర్చులు భరించలేక దాన్ని కొన్నాం' అంది. ఉద్యోగం మానేసి వ్యాపారం మొదలుపెట్టాట్ట. తన వాటా కొచ్చిన ఆరెకరాలు అమ్మేసి వ్యాపారంలో పెట్టాడట.

ముచ్చటగా చిన్నమేడలో వుంటున్నారు. నిజంగా శారద అదృష్టవంతురాలండీ, నౌకర్లు, డబ్బూ దస్కం, పువ్వుల్లో చూసుకునే అల్లుడూ. అంతకంటే ఏం కావాలి చెప్పండి. నా మనస్సు ఆనందంతో పొంగిపోయింది.

ఫోన్, ఖరీదైన ఫ్రిజ్, కారు, ఒకటేమిటి వాళ్ళు కొనలేని సౌఖ్యం లేదు. ఇద్దరూ డబ్బుని మంచినీళ్ళలా ఖర్చు పెట్టేస్తారు. మొన్న రాణి పుట్టినరోజు ఎంతో వైభవంగా చేశారు ఇంచుమించు పెళ్ళి అనుకోవచ్చు వెయ్యిమందిదాకా భోజనాలకొచ్చారు.

'అమ్మాయ్! పుట్టినరోజుకి యింత ఖర్చు ఎందుకే. ముందు వెనకా చూసుకోవాలి. రేపు కావాలంటె ఎవరిస్తారు?' అన్నాను అమ్మాయితో.

శారద చిన్నగా నవ్వేసి 'అమ్మా! కాలం మారిపోయిందే! ఎప్పటి లెక్కలు అప్పుడుండాలి. ఇలాంటి పార్టీలివ్వడం మర్యాద కూడాను. డబ్బేముంది? వస్తుంది. పోతుంది. కాని మనం దాని విలువ ఉపయోగించుకుంటాం అన్నదే ప్రశ్న' అంది.


ఏం మాట్లాడను? కొట్టి చెప్పడానికి చిన్నపిల్లలా. ఆ జ్ఞానం వాళ్ళకి వుండలేదా!

కారులో మద్రాసు అంతా తిప్పారు. ఎన్నెన్నో చూపించారు. మహాబలిపురం, తిరుపతి కూడ చూపెట్టారు. నా కోసం కూడా ఆ యిదారు వేలయినా ఖర్చుపెట్టి వుంటారు. ప్రతిదీ కొనడమే! నాకు వచ్చే పిచ్చి వేసేటందుకే నన్నండి

వెళ్ళిపోయుంటుందిఆశ!

అమావాస్య అర్ధరాత్రి!
కాటుకలు పులుముకున్న కారుచీకట్ను
ధాత్రినిండా అలుముకున్న రాత్రి
మసిబారిన నాహృది గదిలో
వేకువను ఖతంచేసి చీకటిని మతంచేసిన
రాత్రి!
తట్టారు తలుపు ఎవరో!
అందరినుంచీ నన్ను వేరుచేసిన అర్ధరాత్రిలో
నా ఎడద తట్టిందెవరూ?
'ఎవరది' అడిగాను గుండెగదిలోంచి,
'తియ్యండి తలుపు' అవతలి కంటం.
అందనివన్నీ అందుకో గలవని చాటిచెప్పే
కంటం!
పొందనివన్నీ పొందుకోరి వస్తాయనిబోధించే
తియ్యని కంటం!
హృదయ కవాటం తెరిచాను
'ఎవరండీమీరు?' అడిగాను
'ఆశను నేను!' అన్నది కరదీపిక కాంతుల్లో
'క్షమించండి దారి తప్పివట్టున్నారు మీరు!
రావలసింది ఈ గ(హృ)దిలోక్కాదు మీరు!
రాంగ్ అడ్రస్ యిచ్చారెవరో మీకు!
అంటూనే బిగించాను హృదయకవాటాన్ని
వెళ్ళిపోయుంటుంది ఆశ!

—ఓలేటి శ్రీనివాసరావుశాస్త్రి.


ఆ చక్కని,
పరిశుభ్రమైన తెల్లదనానికి
ఓ ఓ బి
నీలి
OOB
BLUE
BEST ULTRAMARINE
MADE IN INDIA BY
ULTRAMARINE & PIGMENTS LTD.
ఓ ఓ బి నీలి నీటిలో అతి సులభంగా, పూర్తిగా
కరుగుతుంది. తెల్లటి దుస్తులకి సమమైన మంచులాంటి
తెల్లదనాన్నిస్తుంది. మీ చొక్కాలకు, చీరలకు,
దుప్పట్లకు మరియు ఇతర బట్టలకు అధికమైన
తెల్లదనాన్నివ్వడానికి ఇదే అతి పొదుపైన పద్ధతి. నీలపు
మరకలుండవు. పసుపు రంగుగా మారదు.
ఓ ఓ బి నీలి భారతదేశంలోకెల్లా పెద్దదైన, ఆధునికమైన ఫ్యాక్టరీలో
పశ్చిమ జర్మనీవారి సహకారంతో తయారుచేయబడుతున్నది.
తయారుచేయువారు:
అల్ట్రామెరైన్ పిగ్‌మెంట్స్
లిమిటెడ్ అంబత్తూరు, మద్రాసు-53
UPL/6548

ఇది దారి కాదు

చిరక్కుపోయి వచ్చానే అని బాధపడి పోయాను. కాని నా బాధని లెక్కపెట్టే దెవ్వరు?

నో రోజు సాయంత్రం...

నేను శారద కబుర్లు చెప్పుకుంటూ వరండాలో కూర్చున్నాం. అల్లుడు ఆఫీసు గదిలో వున్నాడు.

ఇంతలో రాణి ఏడుస్తూ వచ్చింది.

'ఎందుకే ఆ ఏడుపు. ఎక్కడైనా పడ్డావా?' అంది శారద.

అది ఏడుస్తూ చెప్పింది. 'నా గొలుసు ఎక్కడో పోయిందే. అడుకుని వచ్చేసరికి మెడలో లేదు'

అంతా వెతికాం. ఏం లాభం? ఎక్కడా కనిపించలేదు. అది మొన్ననే పుట్టినరోజుకని నాలుగు వేలు పోసి కొన్నారు. నాలుగు రోజులు కాలేదు. శారద రెండు తగిలించింది కోపంతో.

ఇంతలో అల్లుడు వచ్చాడు. 'అనవసరంగా దాన్ని కొడతావెందుకు? పోతే పోనివ్వు. మళ్ళీ కొనుక్కుందాం. రాణీ...ఏడవకమ్మా రేపు మళ్ళీ కొంటాగా...బిస్కట్లు తిందాం రా' అని తీసుకుపోయాడు.

నాలుగు వేలు పోయినా నిశ్చింత.

వారం రోజులు గడిచి పోయాయి ఇక వెళ్ళిపోతా నన్నాను. వాళ్ళు ఒప్పుకోలేదు. మరో నాలుగు రోజులు వాయిదా వేశారు. తప్పలేదు. చివరకు ఎల్లాగో తెల్లవారే ప్రయాణం ఖాయం అయింది.

ఆరాత్రి ఎందుకో నిద్రపట్టలేదు. పన్నెండు దాటాకా మెలకువ వచ్చింది. మంచి నీళ్ళకని క్రిందకి వచ్చాను. ఆఫీసు గదిలో నుంచి మాటలు వినిపిస్తున్నాయి. అవి వంతంగా నా చెవిలో పడ్డాయి.

'శారదా! ఈ బిజినెస్‌లో మనం మోస పోయాం. యాభై వేలకి తిలోదకాలు ఇచ్చుకోవచ్చు. మీ అమ్మగారి రాకవల్ల మరో పదివేలు అయ్యాయి. మనం ఎంత గొప్పగా బ్రతకాలనుకొన్నామో, దాని పునాదులు కదలిపోతున్నాయి' అల్లుడి కంఠం ఎంతో నిరాశగా ధ్వనించింది.

'మీరు ప్రతివానికీ బాధపడకండి వ్యాపారం అన్నాక నష్టం రాక తప్పుతుందా. అంతగా అవసరమైతే కారు అమ్మేద్దాం. తర్వాత అన్నీ సవ్యంగానే జరుగుతాయి.'

'అదే నా ఆశకూడ. ఉద్యోగం చేసే టక్కడ వేసిన వాళ్ళం అక్కడే వుండేవాళ్ళం. ఎంతో ఎదిగిపోవాలనుకున్నా ఎదగలేం. అందుకేగా నీమాటమీద వ్యాపారంలోకి దిగుత...'

ఇక ఆరాత్రి నాకు శివరాత్రి అయింది. వాళ్ళిద్దరూ తప్పుదారిలో నడుస్తున్నారా? గాలి మేడలకి పునాదులు త్రవ్వాలనుకుంటున్నారా? లభించని సుఖాలకోసం బ్రతుకుని బలిపెట్టడానికి సిద్ధపడుతున్నారా? రకరకాల ప్రశ్నలతో తెల్లారింది.

చిన్నమ్మాయింటికి బయలుదేరుతున్నాను.

మీ
శాంత.

అమలాపురం.

శ్రీవారికి

శాంత నమస్కరించి వ్రాయునది మీరు ఆరోగ్యంగా, కులాసాగా వున్నారని భావిస్తున్నాను

వాకిట్లో బండి ఆగింది. సుభద్ర వీధి అరుగులు తుడుస్తోంది. నన్ను చూసి శారదలా ఎదురుపోలేదు. మామూలుగానే 'రావే! అమ్మా!' అంది. బండికి డబ్బులిచ్చేసి లోపలికి నడచాను.

దూరం ప్రయాణంవల్ల శరీరమంతా కదలిపోయింది. విపరీతమైన తలపోటుతో నిస్త్రాణతో కూర్చున్నాను.

సుభద్ర మంచినీళ్ళిచ్చి 'హఠాత్తుగా వూడిపడ్డావేమిటే' అంది. అది అలా ప్రశ్నించడం నాకు చాల బాధించింది. కుర్రతనంకదాని సమాధాన పడ్డాను. నో గంట కబుర్లతో గడచిపోయింది. మళ్ళీ మాధవరావు ఐదు ఎకరాలు కొన్నాడట. మొత్తం పాతిక ఎకరాలున్నాయట. చాల ఆనందించాను.

కాని ఇల్లుమాత్రం నరకంలావుంది. పాత మంగళవాయిల్లు పైకప్పు చిల్లుపడి పోయింది. దూలాలు పుచ్చినయి. గోడలు కొన్ని కూలిపోయాయి. ఇల్లంతా చీకటిమయం. ఎప్పుడూ దులిపినట్లు లేదు. పిడకలు, డొక్కలు, కొబ్బరాకులు, గడ్డి మేట్లు, జనపకట్టలుతో యిల్లు చాల చీదరగా వుంది.

'అమ్మాయ్! ఈ యిల్లు ఎప్పుడో కూలిపోతుంది. ముందరే జాగ్రత్తపడి కొ

కొంత వేసుకోరాదా?' అన్నాను.

సుభద్ర తిరస్కారంగా అంది: 'వది వేలు దండగ. ఎందుకులేవే! ఈ యిల్లు మరో పదేళ్ళదాకా ఖరవాలేదు.'

సాయంత్రం పడింది.

గోపి బడినుంచి వచ్చాడు. ఈసురోమంటూ వున్నా . నన్ను చూసి వాలిపోయాడు 'అమ్మమ్మా' అంటూ...

'సుభద్రా! కాస్త కాఫీనీళ్ళు పడేయమ్మా తలనొప్పిగా వుంది' అన్నాను చివరకు ఆ ప్రయత్నం చేయకపోయేసరికి.

'పాలు విరిగిపోయాయమ్మా.' అంది నిర్వికారంగా.

నాకు అదోలా అనిపించింది. నేను తెచ్చిన పకోడీ పొట్లం ఆత్రంగా తింటున్నాడు గోపీ

'ఇవేమిటి అమ్మమ్మా'

'పకోడీలురా! ఎప్పుడూ తినలేదా?'

తలగోకుతూ అడ్డంగా 'అటుకులు మరమరాలు తప్ప ఏమీ తినలేదు అమ్మమ్మా.'

నాకెంతో జాలివేసింది. పాడి వంటవున్నాయి. ఒక్కగా నొక్కబిడ్డ. ఎంతో దివిగా సాకుకోవాలి. మరిదేంఖర్మ?

సంధ్యవేళలో మాధవరావువచ్చాడు. అరగంట అలిసిపోయినట్లున్నాడు మొక్కుబడిగా. కాని అందులో ఆప్యాయత, గౌరవం లేవన్న నాటు స్పష్టం. పలుపించాలన్న నెపంతో యింటో క్లబ్బుకి వెళిపోయాడు. నీళ్ళుపోసుకుందామని లేచాను.

'మీ అమ్మ వచ్చిందని లేనిపోని గొప్పలు పోక. ఇక్కడికే అన్ని ఖర్చులూ చాల పెరిగిపోయాయి. ఎక్కడలేని బంధువులూ వస్తోతున్నారు.' మాధవరావు మాటలు విన్నాక వెంటనే లేచి వచ్చాననిపించింది.

తెల వారింది. దొడ్లోకి నడుస్తూంటగా సుభద్ర కంఠం ఖంగుమని వినిపిస్తోంది.

'ఎవరిస్తున్నారే నీకు చిక్కని పాలు? నీ యిష్టమయితే పట్టుకెళ్ళు, లేకపోతే లేదు. అనవసరంగా వాగకు. పాలకోసం ఛస్తున్నారు జనం!'

పొమ్మ్యండమ్మా. ఏ నీళ్ళో ఆ నీళ్ళు' అంది వచ్చిన మనిషి.

ఆవ గేదె పాడి అమ్మకమే. పిల్లాడికి కూడ పెరుగుబిళ్ళ వేయదు. (పొద్దున్న ఒక్కసారే కాఫీ కాస్త తాగుతారు.

నేను వంటలోకి పోయాను. తొమ్మిది గంటలు ప్రొద్దు ఎక్కింది. సుభద్ర మయ్యే ఇక్కడ వుంది.

'సుభద్రమ్మగారు పిడకలు కొంటారండి వో వంద' అంటూ వో మనిషి వచ్చింది.

'నువ్వేటే వరాలూ! వంద ముప్పావలా. వెయ్యనా?'

'అదేమిటమ్మా. మున్సబుగారి పెళ్ళాం వంద అర్ధరూపాయికి వేస్తోంది. మీరు ముప్పావలా అంటున్నారు.'

'అవునే! ఆవిడ మట్టి కలిపి అర్ధ రూపాయికి వేస్తుంది. అక్కడికే పో.'

'అందరూ చేస్తున్నారమ్మా' అంటూ ముప్పావలా యిచ్చి పట్టుకెళ్ళింది.

రెండురోజులు గడచిపోయాయి. వోనాటి మధ్యాన్నం భోజనం ముగించి చెయ్యి కడుక్కుందుకి నూతిదగ్గరకు వచ్చాను.

సుభద్ర పాకదగ్గర మంచుని రెండు బిందెలు గాస్తోంది. 'ముబ్బమ్మా అరు రూపాయిలిస్తాను. వడ్డీ తెలుసు కదా. రూపాయికి రోజుకి అణా!'

ఆ వచ్చిన మనిషి 'అదేమిటమ్మా! అరవై రూపాయల నరుక్కి ఆర రూపాయి లిస్తావా? అమ్ముకుంటే పదో యి రెండు పాతికలు. ఏదో అవసరం వచ్చిందనికాని...' అంది.

'డబ్బుతో అవసరం అందరికీ వుంటుంది సుబ్బమ్మా; మరో నాలుగు రూపాయిలిస్తాను. కావాలిస్తే వుంచు లేకపోతే పట్టుకుపో.'

నిర్వంగా అంది ఆ మనిషి. 'సరేనమ్మా. అవసరం తప్పనిసరి, బేగా యిప్పించండి' అంది.

'రెండునెలల్లో తీసుకోపోతే — పరుకు తరులుకోవాల్సి వుంటుంది.'

'తెలుసమ్మా. రెండు గుండీగలు వడి ఆకో లేవా?'

ప్రతీ నయకుని డబ్బులోకి మార్చేస్తారు మొగుడూ పెళ్ళాం. ఏవి అనుభవించాలని కాని, ఆనందించాలని కాని వారికి లేదు.

ఆంధ్ర... పేజీ 1-...



కనబడుట లేదు

మా ఎం. ఎల్. ఏ. కనబడుట లేదు —


షుమారు ఐదు సంవత్సరాల క్రితం జనరల్ ఎన్నికలలో కనబడిన మా ఎం.ఎల్.ఏ ఇంత వరకు కనబడుట లేదు.

ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును —

నాయనా! నీవు చేసిన తప్పులన్నీ క్షమిస్తున్నాం. వెంటనే రా!

ఇట్లు
ప్రజానీకం

అష్టకష్టాలు



ములుసు వెంకటరమణయ్య. ధర్మపథం

అష్టైశ్వర్యాలు ఉన్నట్లుగానే అష్ట కష్టాలు కూడా ఉన్నాయి. ఐశ్వర్యాలు సౌఖ్యాన్ని కలిగించేటట్లుగా కష్టాలు బాధనూ శ్రమనూ కలిగిస్తాయి. అష్టకష్టాలను ఈ విధంగా చెప్తారు.

"ఋణాన యాచ్ఞా వృద్ధత్వం
జార చోర దరిద్రతాః
రోగశ్చ భుక్తశేషశ్చ
అష్ట కష్టాః ప్రకీర్తితాః"

అప్పు చెయ్యడం, ఇతరులను యాచించడం, ముసలితనం, జారత్వం, చోరత్వం, దరిద్రత, రోగం, ఎంగిలి అన్నం — ఇవి అష్ట కష్టాలు, ఇవి భరించరానివి — ఎంతో బాధను కలిగిస్తాయి.

ఇచ్చేవాడుంటే — ఋణం చెయ్యడం సంతోషంగా వుంటుందేగాని, దాన్ని తీర్చేటప్పుడు పడే కష్టం అప్పు తీసుకున్న వాడికే తెలియాలి. అతడు అప్పిచ్చే వాడి కోపానికీ, గురికావలసి వస్తుంది.

ఒకణ్ణి 'దేహి' అని అడగడమూ కష్టమే! అడిగేటప్పుడు సిగ్గు వచ్చి పోతుంది. అలా ప్రాధేయపడినా 'లేదు పొ'మ్మంటే మనస్సులో పడే బాధ ఆ పరమాత్మకే ఎరుక.

వయస్సులో అన్నీ దృఢంగా ఉన్నప్పుడు కష్టపడి పనిచేసి నాలుగు డబ్బులు సంపాదించుకోవచ్చు. ఇతరులమీద ఆధారపడకుండా తన పనులు తానే చేసుకోవచ్చు. అవయవాల పటుత్వం నశించే వార్ధక్యం వస్తే, అన్నింటికీ పరాధీనతే!

తన మీద జారత్వం ఆరోపించబడినా దొంగతనం ఆరోపించబడినా అవమానం. తప్పదు దానికితోడు శిక్షను కూడా ఒక్కొక్కప్పుడు అనుభవించవలసి వస్తుంది.

వీటన్నింటినీ మించినది లేమి! అది లేనివలనే అప్పులు చెయ్యడం ఇతరులను ప్రాధేయపడడం సంభవిస్తుంది. దరిద్రుణ్ణి ఎవ్వరూ లెక్కచెయ్యరు. దారిద్ర్యం — మరణం — ఈ రెండింటిలోనూ దారిద్ర్యమే ఎక్కువ బాధ కలిగించేదని నీతి వేత్తల మహావాక్యం.

తగ్గిన కష్టం తెలంటివో రోగం కూడా అటువంటిదే! రోగం కష్టమైనది కాదని ఎవ్వరూ అనరు.

ఎంగిలి అన్నం, ఎంగిలి వస్తువులు తినడం కష్టంకాదని ఎవ్వరూ అనరు. ఆకలి కడుపును దహిస్తున్నా ఎంగిలి చేసిన వాటిని తినడానికి మనస్కరించదు 'ఇక తినక తప్పదు' అనే స్థితి వచ్చినప్పుడు — మనస్సులో బాధపడుతున్నా, ఆకలి బాధ తీరడానికి ఉచ్ఛిష్టాన్ని తినవలసి వస్తుంది.

ఇవన్నీ అష్ట కష్టాలని మనవారు నిర్ణయించారు.

ఇది దారి కాదు

గోపిగాడి జ్వరం వస్తే వారం రోజులు మంచి యాలకషాయం ఇస్తేగాని దక్కర్లే తీసుకురాలేదు ఏదేం చోద్యమో!
రేపు బయల్దేరి వస్తున్నారు.

నీ
శారద.

రెండు ఉత్తరాలూ నా మనసులోని శాంతిని హరించాయి. ఏదో వేదన ఏదో తపన. ఎందుకిలా జరిగింది! పిల్లలు యింత దగ్గరలుగా ఎందుకు తయారయ్యారు? ఎక్కడ వుంది తప్పు? పెంపకం దోషమా? అన్నీ వండిపాడేసి మళ్ళీ మీద ఎందుకు పోతున్నారు. జీవనపథంలో సుఖాన్ని, సంతోషాన్ని హరించేసుకుని ఎక్కడికీ పయనం?

మర్నాడు శాంత వచ్చింది. ఉత్తరంలోని విశేషాలే మళ్ళా పునశ్చర్చ చేసింది.

'నాకు చాల దిగులుగా వుంది. శారద బతుకేమో అలా వుంది. ఉన్న దాంట్లో సుఖంలేదని ఎక్కడో ఏదో ఉందని విధాత్రి భ్రాంతిలో పడి డబ్బుకోసం జీవిత మన్నట్టు పరుగులు తీస్తోంది. శుభద దానికి చుక్కెదురు. ధనం, సౌభాగ్యం అన్నీ వుండికూడా జీవితాన్ని నంజుకుంటోంది. కన్నవ్ర మాధ్యుకుని పోగేస్తోంది. ఎవరు సుఖపడాలని? ఎందుకీ తహ తహ?'

శాంతని ఏ వోదార్పులో తెలియలేదు. మనస్సులో ఏవో భావాలూ, ఉద్రేకాలు సనరం ప్రారంభించాయి.

'శాంతా! మనం కేవలం ప్రేక్షకులం. మనమేమీ చేయలేం. ఏదో చెయ్యాలని ప్రయత్నించడం వల్ల తెలివితక్కువే. వాళ్ళూ పెద్దవాళ్ళయ్యారు. తప్పుచేస్తున్నామని వాళ్ళ జీవితం నుంచి, అనుభవం నుంచి తెలుసుకోవాలి. అప్పుడే వాళ్ళకి ఏ దారిలో నడిస్తే శాంతి, సుఖం కలిగిస్తాయో అర్థమవుతుంది. మనం ఎన్ని చెప్పినా చెవిటివాని ముందు శంఖారావంలా వుంటుంది. ఏలా జరుగుతుందో చూద్దాం.'

'అంతేనంటావా' అంటూ శాంత నా ఒడిలో వాలిపోయింది. గోడ గడియారం చీకటిలో పన్నెండు కొట్టింది.

ల్యూకేమియా లేక రక్తపు కేన్సరు

ల్యూకేమియా వ్యాధి ఎందుకు వస్తున్నది, దానికి వైద్యం ఏమిటి, అన్న వానిని గురించి బ్రిటిష్ శాస్త్రవేత్తలు, ఫ్రెంచి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. ఇవి ఎవరి పరిశోధనలు వారివి [illegible]నే సాగుతున్నాయి. ఇప్పుడు వారు ఆ రోగానికి, దాని వైద్యానికి సంబంధించిన రహస్యాలను తెలుసుకొనగల్గుతున్నామని అనుకుంటున్నారు. ఈ రహస్య ఆవిష్కరణము, ఆ వైద్యాన్ని తెలుసుకోవడం— 'ఇన్సులిన్' ను కనిపెట్టినప్పటి అంత నాటకీయంగాను, గొప్పగాను వుంటుందని అంటున్నారు.

ల్యూకేమియాను జయించడం అన్నది పూర్వం ఒక ఆశగా మాత్రం వుండేది. ఇప్పుడు యదార్థంగా రూపు కడుతున్నది. ఇందుకు సంబంధించిన పరిశోధనలతో సంబంధం వున్న వైద్యశాస్త్రజ్ఞులలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో హెమాటొలాజికల్ (రక్తవ్యవస్థకు సంబంధించిన) వైద్యానికి సంబంధించిన ఆచార్యుడు ప్రొఫెసర్ ఎస్.జి.హేహో వున్నారు. ఈయన కేంబ్రిడ్జిలోని ల్యూకేమియా పరిశోధన కేంద్రం అధినేత. ఫ్రెంచి శాస్త్రజ్ఞులు— ఈ పరిశోధనలు చేస్తున్న వారిలో ప్రథమ గణ్యుడు ప్రొఫెసర్ జీన్ బెర్నార్డ్. ఈయన పారిస్‌లో వున్న హాస్పిటల్ సెంట్ లూయీలో పనిచేస్తూ వుంటారు.

ల్యూకేమియాలో రెండురకాల దీర్ఘ ల్యూకేమియాలు వున్నాయి. రెండురకాల తీవ్ర ల్యూకేమియాలు వున్నాయి. వీనిలో దీర్ఘ ల్యూకేమియా వ్యాధులను రసాయనిక ఔషధాలతో కొంతకాలం పాటు అదుపులో పెట్టేందుకు అనువైన అవకాశాలు ఇప్పుడు వున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ఈ దీర్ఘ ల్యూకేమియాలకు ఈ రసాయనిక వైద్యం కనిపెట్టబడింది.

యుద్ధంలో 'బొబ్బగాలి' ప్రయోగం వల్ల వ్యాధిగ్రస్తులైన సైనికులకు వైద్యం చేయవలసివచ్చిన సందర్భంలో ఆ మందులను కనిపెట్టారు.

ఆవాయువు తగిలినప్పుడు ఆ వ్యాధివచ్చి[illegible] వాని రక్తంలో తెల్లకణాలు తక్కువ అయిపోతాయి ల్యూకేమియాలో ఈ తెల్లకణాలు పెరిగిపోతాయి. ఇ[illegible] ఇందులో వున్న రసాయనిక సిద్ధాంత ధోరణులన[illegible] అన్వేషించి, కొన్ని ఇతర ద్రవ్యాలను ఆ తెలియబడిన రసాయనాలతో కలిపి, Nitrogen Mustard [illegible] తయారు చేశారు. ఇప్పుడు దీర్ఘ ల్యూకేమియా వ్యాధికి ఈ మందునే వాడుతున్నారు. అటువంటి ధర్మాలేగల [illegible]షధాలు మరికొన్ని గూడా కనిపెట్టబడినాయి. 1947 దాకా తీవ్ర ల్యూకేమియాకు సరియైన మందులేదు. అప్పుడు ఒక కొత్త విటమిన్‌ను కనిపెట్టారు. అదే ఫోలిక్ ఏసిడ్.

బాలికలయొక్క [illegible] మజ్జలో ఎర్రకణాలు కల్గడానికి ఈ మందు తోడ్పడుతుంది. అక్కడే తెల్లకణాలు గూడా నిర్మాణం అవుతాయి. లండన్‌లో ఒక ఆస్పత్రి— తీవ్ర ల్యూకేమియాతో బాధపడుతున్న రోగులను గురించిన సర్వే తయారు చేస్తున్నది. ఆ రోగం వారికి వున్నదని తెలిసిన తర్వాత, వాళ్ళు సంవత్సరాలకు పైగా బ్రతికినటువంటి వారి లెక్కలనే సిద్ధం చేస్తున్నది. 1957 నుంచి 1966 వరకు నడిచిన పది ఏళ్ళలో 170 మంది రోగులను చూస్తే, వారిలో ఐదుగురు ఐదు సంవత్సరాలకు దాటి బ్రతికారు. వారిలో ఒకరు ఇంకా క్షేమంగా వుండి పని చేస్తున్నారు. ఆ వ్యక్తికి ల్యూకేమియా వున్నదని నిదానం చేయబడి 13 ఏళ్ళయింది.

ఆ ఆస్పత్రిలో పనిచేస్తూ, ల్యూకేమియా వ్యాధి గురించి పరిశోధన సాగిస్తున్న శాస్త్రవేత్త డా. మెర్వేనాటిన్ ఇట్లా అన్నారు: ఆ మనిషికి పది సంవత్సరాలుగా ఎటువంటి వైద్యము లేదు. ఆమె ఇప్పుడు సుబ్బరంగా వుంది. అంటే సహజంగానే ఆమెలో ఆ వ్యాధిని ప్రతిరోధించగల శక్తి వున్నదని అనుకోవాలి. బహుశా వ్యాధినుంచి రక్షణ ఇచ్చేశక్తి, ఏది శరీరంలో వుంటుందో, అదే ఆమెకు ఈ ప్రతిరోధక శక్తిని సమకూర్చిందని అనుకోవచ్చు.

డి.ఎన్.ఏ— కనిపెట్టబడిన తర్వాత ల్యూకేమియా వ్యాధిని గురించిన పరిశోధన ఎంతగానో అభివృద్ధి చెందింది. ఈ పరిశోధనలలో అనేక రకాలయిన నివారణ ఔషదాలను ముఖ్యంగా జాడ్యగ్రస్తమైన కణాలను పెరగకుండా చేసే పదార్థాలను గురించి పరిశోధనలు కొనసాగాయి. అయితే రసాయనికమైన ప్రయోగానికి అంది వచ్చినవి వారికో మూడు మాత్రమే కన్పించాయి. వానిలో ఒకటి— అమెకాస్టా ప్యూరైన్— అన్నది. దీనిని ఇప్పుడు తీవ్ర ల్యూకేమియాపై వాడుతున్నారు.

జంతువులలో ఈ ల్యూకేమియా వ్యాధిని కల్గించే క్రిములు వుండటం కనిపెట్టబడి, వానిని విడదీయడం, ఏకత్రితం చెయ్యడము గూడా జరిగింది.

ఎలుకలలో ఈ క్రిములను ప్రయోగించి చూసినప్పుడు, ఆ ప్రయోగించబడిన శరీరభాగంలోని ధాతువటల వర్గాన్నిబట్టి అవి అచ్చట తమ [illegible] చేయగల్గడం కన్పిస్తూ వచ్చింది. అనగా ఆ ఎలుక శరీరంలోని అన్ని భాగాలలోని ధాతువటలం మీద ఆ క్రిములు ఆటసాగలేదు. కొన్ని భాగాలలో అవి ప్రతిరోధింపబడినాయి. కొన్ని భాగాలలోని ధాతువటలం వానికి లోకువ అయిపోయింది.

ఇప్పుడు మానవుల శరీరాలలో ఈ పద్ధతి ఎంత వరకు వున్నదీ పరిశీలన చేయబడుతున్నది.

తూర్పు ఆఫ్రికాలో శ్రీడెన్నిస్ బర్‌కిట్ అనే ఆయన చిన్నపిల్లలకు వేస్తున్న కంతులను గురించి పరిశీలన చేస్తూ, కొన్ని కొన్ని కొత్త విషయాలను తెలుసుకున్నారు. ఆయన తెలుసుకొన్న విషయాన్ని ఇప్పుడు బర్‌కిట్ లింఫోమా అంటున్నారు. ఈ లింఫోమాకు, మలేరియా, విద్రజబ్బు మొదలైన కొన్ని ఉష్ణదేశాల వల్లవు దేశాలలో వ్యాధులలోని లక్షణాలకు కొన్ని సామ్యాలు వుండటం కనుగొనబడింది. అనగా ఈ లింఫోమా వ్యాధికి గూడా రక్షణ అంటూ వున్నదని నిర్ధారణ అవుతున్నది.


బర్కిట్ కనుగొన్న లింఫోమాకు క్రిములు— లేక— వైరస్‌తో సంబంధం వున్నదని ఇప్పుడు తేలింది.

కాబట్టి ల్యూకేమియా గూడా— వైరస్ వలన కల్గుతున్నదేమోనన్న అనుమానం కల్గుతున్నది.

కేంబ్రిడ్జిలో ఇందును గురించి పరిశోధనలు జరుగుతున్నాయి. ఆ పరిశోధనలలో ఈ పురుగు బయట పడవచ్చు.

—ఉపడేల్ ట్రిన్ టామ్

(ఫో. వ. ఫీ.)



సీరియల్

పశ్చాత్తాపం



అరుణ

జరిగిన కథ

అప్పుడే బియ్యే పరీక్షలు రాసిన కృష్ణవేణి శాతయ్య శాస్త్రిగారి పెళ్ళిగోల చూచి బయలుదేరి వస్తుంది. రాజశేఖరంతో పెండ్లి చూపులు, తర్వాత వివాహం జరుగుతుంది. రాజశేఖరం చెల్లెలు విశాలాక్షి నూతో దురాచార పరాయణాలు అయిన అత్తమామల ఆరళ్ళు పడలేకపోతుంటుంది. భర్త శంకరం ఆమె కన్నీరు చూడలేక పరికివాడు తప్పించుకుని వచ్చిన ఒక స్త్రీకి మధు తన గదిలో ఆశ్రయం యిస్తాడు. ఆమె రాణి అనే ఒక వేశ్య. ఆమె బిడబాటుని సహించలేకపోయాడు మధు. ఆమెని వెతుక్కుంటూ బయల్దేరాడు. తన ....లోవున్న రాణి కనిపించింది. ఆమెని పెళ్ళి చేసుకుంటానన్నాడు మధు. అతని నిర్ణయం ఆమెని ఆశ్చర్యపరిచింది. బ్రహ్మానందం పుణ్యమా అని రాజశేఖరానికి అన్ని దుర్వ్యసనాలూ అబ్బాయి. అతని ఉద్యోగం పోయింది. భార్య ఉద్యోగం చెయ్యడానికి సిద్ధపడింది.

9

రాజశేఖరానికిప్పుడు బాగా ఇబ్బందిగా ఉన్నది. అందుకు కారణం లేకపోలేదు. ముఖ్యంగా కృష్ణవేణి తన ఉనికిని నిర్లక్ష్యం చేస్తున్నది. ఉద్యోగంలో చేరింది మొదలు ఈ భావం బాగా ప్రబలిపోయింది. అదీ గాక, అదివరకు తను ఉద్యోగంలో ఉన్నప్పుడు చేతిలో డబ్బుండేది. ఎవరు అడిగేవారు కాదు. ఈనాడు పరిస్థితి వేరు. కృష్ణవేణి జీతం రాగానే ముందు ఇంట్లోకి కావల్సినవన్నీ తెస్తోంది. అందుచేత ఇల్లు గడవటమనే ప్రశ్న తలెత్తకపోయినా తనకి ..... చేతిలోకి ఒక్క దమ్మిడీ రావటం

అయితే ఈ పరిస్థితి ఇటీవలినుంచే. ఎవరికీ చెప్పకుండా ఉన్న రెండెకరాలు అమ్మకు వచ్చినప్పట్నుంచి పరిస్థితి అధ్వాన్నంగా వుంది. తప్పు చేసినవాడికి శిక్షపడితే ఉండే హాయి వేరు. సంతృప్తి వేరు. కాని అదేం జరుగలేదు. పొలం అమ్మాడని తెలిసినా కృష్ణవేణి జాలిగా బాధగా నవ్వి ఊరుకుంది. శాంతమ్మ తీక్షణంగా చూసి కన్నీరు తుడుచుకుంది. ఆ నవ్వు, ఆ చూపు అతని ఆత్మని కాల్చేస్తున్నాయి.

పొలం అమ్మిన డబ్బులో ఎవరికీ ఏమీ మిగల్లేదు. బ్రహ్మానందం దగ్గర చేసిన అప్పు తీర్చటానికి కొంత పోయింది. మిగిలింది బ్రాందీగా మారి కడుపులో కరిగిపోయింది. కొందరు కావాలని కష్టాలను కొని తెచ్చుకుంటారేమో?

రాజశేఖరం బుద్ధిలో, ఎవరో చెయ్యి పెట్టి దేవినట్టుంది. ఏనాడో తండ్రి బతికుండగా కొన్న పొలం ఈనాటికి ఋణం తీరిపోయింది.

ఆస్తి లేదు. ఐశ్వర్యం లేదు. ఆనందం లేదు. అనంత జీవనపథ యాత్రలో ఒక మలుపు. కాని ఎంత ప్రమాదకరమైన మలుపు ఇది?

రాజశేఖరం దిగులుగా గడ్డం తడుముకున్నాడు.

జ్ఞానహీనుడయి తప్పు చేస్తే ఎవరూ క్షమించరా? ఇక జీవితానికి ఎదురీదే శక్తి లేదు. అన్ని విధాలా అలిసిపోయిన అల్ప జీవనం. సత్యానికి అసత్యానికి ఉండే వ్యూతం ఇప్పుడుభవంలోకి వస్తున్నది. ఎంత అసత్యాన్ని జీవితంలోకి మానేసినా ఏవిధంగా ఎవరూ ప్రేమించకపోతే ఆ మనిషి బతకటం కష్టం. కాని తను ఇప్పుడు బతుకుతున్నాడు. ఎంత పిరికివాడు తను!

రాజశేఖరం లేచి కూర్చున్నాడు!

ఈ మురికివాడలో, ఈ చిన్న ఇంట్లో భార్య తెచ్చే చాలీ చాలని జీతంతో తింటూ ఇంకా తను బతుకుతున్నాడు. ఎంత భయంకరమైన సత్యం ఇది?

అతని ముఖానికి చెమట ... అలిరి కొట్టింది.

ఎదురుగా తను పెళ్ళి ఫోటో వెక్కిరిస్తున్నది.

విస్మృతిలో జ్ఞాపకాలు, అంతులేని నిరాశలో కదులుతున్నాయి. తన జీవిత నాటకానికి తానే ప్రేక్షకుడైతే అంతకన్నా దుర దృష్టం వేరే ఉండదు. కాని ఈ దుర దృష్టాన్ని మరచిపోవాలి. ఈ వోటమిని మరచిపోవాలి.

ఎలా...?

రాజశేఖరం ఆత్రంగా క్రిందికి వొంగి, బాటిల్ తీశాడు. గ్లాసులో వొంచాడు. కాని అందులో ఒక చుక్క కూడ లేదు ఖాళీ సీసా వరిహసించింది.

అతను నిరాశగా దాన్ని పక్కన పడేశాడు. పెదవులు నాలికతో తుడుచుకున్నాడు.

ఏదో కావాలి.

నీరసంగా వెనక్కి వాలాడు. ఒంటి చుట్టూ జడత్వం గూడు కట్టుకుంది.

కడుపులో అగ్ని పర్వతం ప్రేలుతున్నది. లావా నరనరంలోను ప్రవహిస్తున్నట్టు అది. ఏదో తపన.

మళ్ళీ లేచాడు. బీరువా తెరిచి చూశాడు. అన్నీ ఖాళీసీసాలే శూన్య హృదయాల్లా. విసుగ్గా తలుపుమూసి ఇంట్లోకి వచ్చాడు.

కృష్ణవేణి నిద్రపోతున్నది.

రాజశేఖరం చలించి పోయాడు.

కృష్ణ—తన కృష్ణ ఎలా అయిపోయింది? ఇదంతా తనుచేస్తున్న పాపానికి శిక్ష. లేకపోతే ఎవరినైనా చేసుకుంటే సుఖపడేదే.

భగవాన్......!

నిద్రపోతూ కలలు కంటుందా కృష్ణ? తను మంచివాడైనట్టు? ఆమె కలల్లోనైనా మంచివాడు కాలేడా? ఈ జన్మలో?

అతని గుండెలు చిక్కబట్టిన ... లోతుకుపోయిన కళ్ళలో వేదన పేరుకు

పోతున్నాయి
తూలుతూ పోయి పడుకున్నాడు.

కనురెప్పలు భారంగా వాలిపోయి. ఖాళీ సీసా పక్కలో దొర్లుతున్నది. ఉలికిపడి లేచి కూర్చున్నాడు. కన్నీటి చుక్కలు గాజు గ్లాసులో పడుతున్నాయి. నరాలు విపరీతమైన దాహంతో ఘోష పెడుతున్నాయి. ఏదో తపన—

లేచి ఇంట్లోకి వచ్చాడు.

కృష్ణవేణి ఒత్తిగిలి పడుకున్నది.

ఒంటిపేట బంగారపు గొలుసు మెడ మీదగా జారింది. క్రొత్త ఆలోచనతో మనస్సు ఉడికిపోయింది.

రాజశేఖరం అదిరిపడ్డాడు. ఒక్క ఉదుటున లోపలికి వెళ్ళి పడుకున్నాడు.

గుండెదడ హెచ్చింది.

ఆఖరికి దొంగతనమా? ఇంట్లో తనే దొంగ అవటమా?

కృష్ణవేణి అడగలేదు. అభిమానం. చేతిలో డబ్బులేదు. తను ఇక డబ్బు సంపాదించలేడు. ఏదో చెయ్యకపోతే లాభం లేదు.

లోపలికి వెళ్ళే ధైర్యంలేక మరోసారి ఇంట్లోకి తొంగి చూశాడు.

గొలుసు పాములా మెరుస్తున్నది.

రాజశేఖరం వణికిపోయాడు.

ఖాళీసీసా వాదించింది.

"దొంగతనం ఎలా అవుతుంది? ఈ ఇల్లు నీది. ఈ ఇంట్లో ప్రతివస్తువు నీది. కృష్ణ నీది. కృష్ణ మెడలో గొలుసు నీదే—"

అప్పుడు దొంగ కాకుండాలేడు.

అయినా ఎంత పిరికి?

మళ్ళీ ఖాళీసీసా పక్కున నవ్వింది.

శూన్యమైన హృదయపు గోడలు కదిలి కొట్టుకొని మ్రోగాయి ఆ నవ్వుకు.

అతనికి ఏడుపు వచ్చింది. దౌర్బల్యంతో మనస్సు కరిగింది.

కసిగా కసురుతున్నది కాలం.

ఖాళీ సీసాలో మరిగిపోతున్నది మనస్సు.

ఎంతసేపని—


లేచి కూర్చున్నాడు. ఒక్కసారి ఖాళీ సీసావంక చూసి లోపలికి వెళ్ళాడు.

విజయ దర్పంతో నవ్వింది సీసా.

ఒక్క క్షణంలో కృష్ణవేణి మెడ బోసి పోయింది.

తెల్లవారాక ఎప్పుడో మెలకువ వచ్చింది రాజశేఖరానికి.

[illegible]



ఖాళీ అయిన విస్కీసీసా టేబిల్‌మీద వుంది. రాత్రంతా పెగులు కక్కిన గాజుగ్లాసు బోర్లపడి నిద్ర పోతువున్నది.

రాజశేఖరం కళ్ళు నులుముకుని లేచి కూర్చున్నాడు. కృష్ణవేణి కాఫీగ్లాసుతో ప్రత్యక్షమైంది. ఆమెని చూసేసరికి రాత్రి జరిగింది జ్ఞాపకమొచ్చింది. ఆమె వంక చూడలేకపోయాడు. అతని గుండెలో పోటు వచ్చింది.

'సారీ, ఇంకా ఉన్నట్టానికి వాదగ్గర ఏం లేదు. నా ప్రాణంతప్ప.' అన్నది కాఫీ గ్లాసు ముందు పెడుతూ కృష్ణవేణి. ఈ చివరి మాటలు అంటున్నప్పుడు ఆమె కంఠం రుద్ధమైపోయింది.

అతని మలినమైన ముఖం భూమిలో కూరుకుపోయింది.

* * *

మధు వ్రాసిన ఉత్తరం చదివి నిట్టూర్చింది కృష్ణవేణి. పాలపొంగు లాంటి వయస్సు అది. చివరిదాకా ప్రేమించానన్నాడు వివాహం చేసుకుంటానని ప్రమాణం చేశాడు. ఇంతకీ చివరామె?

ఆనాడు తనచేతిలో ఇలాగే చేయివేసి భాస్కరం—

కృష్ణవేణి గుండెల్లో బాణం తగిలి నట్టయింది ఇదేనా మధు చదువు సంస్కారం?

తాతయ్య కలలు అమ్మ ఆశలు అన్నీ వాడిపోయినదే. చివరికి వాడు ఇలా చేస్తే?

కృష్ణవేణి కళ్ళు మూసుకుంది.

కాని వాడి తప్పేంలేదేమో? ఒకవేళ ఆ స్త్రీయే పిచ్చి మోసం చేసిందేమో? అలా జరిగి ఉండవచ్చు? కాని మోసపోయేటంత అమాయకుడా మధు?

మధు చిన్నప్పుడే ఆమె చరిత్ర చెప్పాడు. ఆ ఉత్తరంలో వేదనా భరిత మైన వాడి హృదయమే కనిపిస్తోంది.

ఈమధ్యలో భాస్కరం తరచుగా గుర్తు వస్తున్నాడు. భాస్కరం దక్కకపోయినా రాజశేఖరం దొరికినందుకు పొంగి పోయింది. కాని ఈరోజు అంతా తారుమారయింది. తన ఆదర్శం, తనలక్ష్యం, చేరువైనట్టే అయి దూరమైన గమ్యం అన్నీ అయోమయంగా కనిపిస్తున్నాయి. దానికితోడు వాతావరణం ఏమి బాగుండటం లేదు... శాంతి లేకుండా వుంది, ఇక

ఈ బ్రతుకు ఇలాగే తెల్లవారుతుందా?

రాజశేఖరం అలా తయారవటం మరీ బాధగావుంది.

అప్పుడప్పుడు స్నేహితురాలు వాసంతి అనేది.

'మనిషి మంచిని సాధించాలంటే తిరుపతి కొండ ఎక్కటమంత కష్టం. పతనమైపోవటం జెట్ విమానంలో పోయినంత సులువు.'

నిజమేనేమో?

ఎందుకో ఈ ఊబినుంచి బయట పడలేననిపిస్తోంది. ఏదో బలహీనత. జీవితం అలిసిపోయింది. ఇన్నాళ్ళు ఎలాగో తట్టుకోగలిగింది. కాని ఇక ఆశక్తి లేదు. భర్తని ఎలాగైనా మార్గాలని చూసింది. కాని ఓడిపోయింది. భగవంతుడు అన్నివైపుల నుంచి ఉచ్చు బిగిస్తున్నాడు. దీనికి తట్టుకోగలదా? ఈ ఇంట్లో ఒకనాడు ఎంతో దగ్గరగా వచ్చిన మనుష్యుల మధ్య ఈనాడు చెప్పలేనంత దూరం. శాంతమ్మ దేవుడి మందిరం దగ్గరే కాలం గడుపుతున్నది. దుఃఖంతో ఆవిడ గుండె శిల అయి పోయింది.

ఆమెలో ఒక విధమైన విరక్తి వచ్చింది. ఏదో చెప్పలేని గుబులు, దిగులు కృష్ణవేణి గుండెల్లో మెలికలు వేసుకుంటున్నాయి.

మధు ఉత్తరం రెపరెపలాడుతున్నది. వాడికి జవాబు వ్రాయాలి. వాడీపని చేస్తే వచ్చే ఫలితం ఏమిటో తెలుసు. తెలిపేదానికి పిద్దవాలి. వాడిలో అంతర్గతంగా ఇంత సంఘర్షణ వున్నదా?

కాగితం కలం తీసుకుని మధుకి ఉత్తరం వ్రాసింది.

చి॥ మధుకి,

నీ ఉత్తరం అందింది. నిన్ను నిరుత్సాహ పరచాలని ఈ ఉత్తరం వ్రాయటం లేదు. కాని చేతులుకాలాక ఆకులు పట్టుకోటం కన్నా చేతులు కాల్చుకోకుండా వుండటమే మంచిది. కారణం — అందరి జీవితాలు సఫలంకావు. సృష్టి సమగ్రంగా లేదు. ఆమె సంస్కారాన్ని గురించి వ్రాశావు. కాని ఆమె సంస్కారాన్ని తెలుసుకునే ముందు నీ సంస్కారాన్ని పరీక్ష చేసుకోవాలి. ఆమెలోని లోపాలతోసహా నువ్వు ఆమెను స్వీకరించగలగాలి. కాని ఇక్కడే నువ్వు ఓడిపోతావు నీ అనుభవం వేరు. ఆమె అనుభవం వేరు. నువ్వు దొరక్కపోతే ఆమె ఎలాగో అలా జీవితంతో రాజీపడివుండేది, గత్యంతరం లేదుగనుక కాని నువ్వు ఆమెకు ఆశలు చూపావు. ఆమె జీవన పథాన్నే మళ్ళించాలని ప్రయత్నిస్తున్నావు.

నువ్వీ పనిచేస్తే సంఘమనే ముళ్ళ కంచెలో చిక్కుకున్నట్టే. నీ లక్ష్యం మంచిదే. దానికి నిన్ను అభినందిస్తాను. కాని ఆచరణలో వున్న కష్టం అనుభవంలో తెలియాల్సిందే. నీ చుట్టూ ఉన్న శక్తులు నీమీద పగబడుతాయి. నిన్ను ఓడించటమే వాటి ధ్యేయం. నీ ఓటమి కోసరం సంఘం ఎదురు చూస్తూ వుంటుంది. నీలా సంఘం ఆలోచించదు. దానికి కావల్సింది నీలో దొరకనంతవరకు. నువ్వు సంఘాన్ని నీ వ్యక్తిత్వంతో, నైతికబలంతో శాసించ గలిగినంతవరకు ఈ సంఘర్షణ తప్పదు. నువ్వయినా గెలవాలి. అదయినా గెలవాలి సంఘం అంతే కన్నా ముందుగా ఆమె అస్తిత్వాన్ని సాధించింది. నువ్వు దీనికి తట్టుకోగలవా? ఆమె నుద్ధరించగలవా? ఈ బలం నీకు రాణియే ఇవ్వాలి. ఆమె వ్యక్తిత్వం నాకు తెలీదు. ఆమె జీవితంలో మార్పు అవసరమని నేను అంగీకరిస్తాను. నేమంతా మీ అనుకూల దాంపత్యాన్ని చూసి హర్షిస్తాము. అందుకే ఆలోచించి ముందడుగువేయి.

ఒక మనింట్లో నీకు స్థానం ఉండదు. నీ చదువు ఆగిపోతుంది. నేను నీకే విధమైన సహాయం చేయలేనేమో? అమ్మ తాతయ్యల స్థితి ఘోరమైపోతుంది. ఇంత మందిని బాధపెట్టి ఈ క్షోభపడేకన్న అసలు ఏ ఆదర్శమూ లేకుండా బ్రతకటం మంచిదేమో ననిపిస్తోంది. వైరాగ్యంతో వ్రాస్తున్నాననుకోకు జరగబోయేవాన్ని చెబుతున్నాను.


ఈ విషయం వింటే తాతయ్య ఎలా షాక్ అవుతాడో?

* * *


'తాతయ్యా!'

దోషిలా నిలబడ్డాడు మధు.


శాస్త్రిగారు ఈ కథ వింటూనే కొయ్యబారి పోయారు. ఆ గ్రామంనుంచి ప్రశాం



మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము



పాలలో 9 ఉన్నాయి



కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి

(ప్రోటీన్, విటమిన్, ఖనిజాలతో కలిసి)

కాంప్లాన్‌లో ఉన్న 23 పోషక పదార్థములు. అవి మీకు ఏవిధంగా సహాయపడతాయి.

ప్రోటీన్	జీవాణువులను తయారుచేయుటకు. మరమ్మతు చేయుటకు
లిపిడ్స్	శక్తికి ఏకాగ్ర మూలము
కార్బొహైడ్రేట్లు	శరీరము చురుకుగ పనిచేయు నిమిత్తము
కేల్షియం	ఆరోగ్యమైన పళ్లు, ఎముకల వృద్ధికి
ఫాస్ఫరస్	శరీరములో ద్రవములకు, ఎముకలకు, పళ్లకు అవసరము
సోడియమ్	సహజ రక్త ప్రతిక్రియ నిర్వహించుటకు
క్లోరైడ్	(సిఎల్ రూపములో) కండరములు, పనిచేయుటకు ముఖ్యము. తిమురులను అడగిస్తుంది.
పొటాషియం	దీని లోపమువలన మానసిక ఉదాసీనత, కండరముల బలహీనత కలుగుతుంది.
ఐరన్	(ఇనుము) ఆరోగ్యమైన రక్తము కొఱకు
ఐయోడిన్	థైరాయిడ్ సంతులితంగా పనిచేయుటకు అవసరము. దీని లోపమువలన బరువుకు సంబంధించిన సమస్యలు కలుగుతాయి గొంతు మీద పెద్దకాయ లేస్తుంది (గాయిటర్.)
విటమిన్ ఏ	కళ్ళను, ఇంకా పెదవులనుండి గర్భము వరకుగల అవయవములన కప్పిన పొరను ఆరోగ్యంగ ఉంచుతుంది
విటమిన్ బి1	పెరుగుదలకు, బలమైన నరములకు, బెరిబెరి రాకుండా అడ్డగిస్తుంది.
రిబోఫ్లేవిన్	నోరు, నాలుక, కళ్ళు- ఈ అవయవములను ఆరోగ్యంగ ఉంచుతుంది.
నికోటినమైడ్ కేల్షియం	చర్మమును ఆరోగ్యంగ, కళకళలాడుతూ ఉంచుతుంది
పేంటోథెనేట్	నరములను, కండరములను ఆరోగ్యంగ బలంగా ఉంచుతాయి.
కోలిన్	కార్జ్యము ఆరోగ్యంగ పనిచేయుటకు ఇది అవసరము.
పైరిడాక్సిన్ (బి6)	కండరములను సడలిస్తుంది.
విటమిన్ బి12	అనీమియా (రక్తము లేమి)ను అడ్డగిస్తుంది.
ఫోలిక్ ఏసిడ్	కొత్త రక్త కణములను తయారుచేయుటలో ఉపయోగపడుతుంది.
విటమిన్ సి	శరీరములో రోగ సంక్రమణను అడ్డగించు శక్తిని పెంపొందిస్తుంది. స్కర్వి (లవణ రక్త వ్యాధి)ని అడ్డగిస్తుంది.
విటమిన్ డి	బలమైన ఎముకలకు, పళ్ళకు
విటమిన్ ఇ	జనన సంబంధ కార్యములకు
విటమిన్ కె	మామూలుగా గడ్డలు కట్టుటకు తోడ్పడుతుంది.
ట్రేస్ ఎలిమెంట్లు	శరీరము విటమిన్‌లను లోగొనుటకు, గ్రంథులు ఆరోగ్యంగ పనిచేయుటకు ఇవి ముఖ్యము.

ఆహార లోపములు మీకు హాని కలిగించవచ్చును సంపూర్ణ ఆహారం కాంప్లాన్—మీ ఆహారానికి అది ఒక ఆదర్శవంతమైన సమర్థక పదార్థం మరియు భోజనానికి సరియైన ప్రత్యామ్నాయం

కాంప్లాన్ ఎలా తీసుకోవాలి

కాంప్లాన్ నీళ్లలో కలపండి మీరు కోరితే తప్ప పాలు కలుపవలసిన అవసరంలేదు ఎందువలనంటే కాంప్లాన్‌లో అంతకు ముందే మీగడ తీయబడిన పాలు ఉన్నాయి సాదా కాంప్లాన్‌కు మీ కోరిక ప్రకారం వాసన కల్పించండి—కాఫీ, వెన్నిల్లా, కేసర్ వగైరాలతో (నారింజ లేక నిమ్మపండ్ల రసంతో కలుపవద్దు) కావాలంటే పంచదార వేసుకోండి

కాంప్లాన్ ఎవరు తీసుకోవాలి

ప్రపంచమంతటా లక్షలాది సంతృప్తులైన కాంప్లాన్ వాడకందార్లలో, ఎదిగే పిల్లలు, పనితో సతమతమయ్యే పెద్దలు (ముఖ్యంగా గృహిణులు మరియు ఆఫీసుపనివారలు) గర్భిణి లేక పాలిచ్చు తల్లులు ముదుసలులు మరియు అటగాంద్రు ఉన్నారు.


కాంప్లాన్ సులభంగా జీర్ణమయ్యే. డాక్టరు సిఫారసు చేసే సుస్తీ సమయాలకు మరియు కోలుకొని విశ్రాంతి తీసుకొనువారికి ద్రవ్యాహారం.

ముఖ్యంగా కడుపులో పుండ్లు, విరేచనాలు, జిగట విరేచనాలు లేక ఫ్లూతో బాధపడువారికి క్రొత్తగా పళ్లు వచ్చునపుడు, పళ్లు లేక ఇగుళ్ల బాధలతో మామూలు ఆహారం పనికిరానపుడు ఇది చాలా ప్రయోజనకరం

కాంప్లాన్ అలవాటు పొందండి. మీ శరీరాన్ని ఆహార లోపాల నుంచి రక్షించండి.

250 గ్రా.ల కాంప్లాన్ వీలైన ప్యాక్

600 గ్రా.ల కాంప్లాన్ ఎకానమీ ప్యాక్



250 గ్రా.ల కాంప్లాన్ అరటి పళ్ల వాసనతో

కాంప్లాన్®

అనగా సంపూర్ణ ఆహారము

ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

గ్లాక్సో

రిసెర్చి యొక్క ప్రపంచ-వ్యాప్త ఉత్పత్తి

తంగా వున్న నరకప్పు చక్రవర్తి మహా
ని దమై ఆటూపోటూలతో ధీరంగా
దర్శించపోలేది.

ఎన్నో ఏళ్ళనుంచి ఏం కోరుకుంటూ వచ్చాడో అది నిరాశమై వెక్కిరించింది.

నన్నర్థం చేసుకో తాతయ్యా!'

మధు దీనంగా అన్నాడు.

శాస్త్రిగారిలో చలనంలేదు. ఈ మాట వినేటప్పటికే ఆయన సగం చచ్చిపోయాడు!

'జీవితంలో ఏప్పుడేం జరుగుతుందో మనకే తెలీదు. మనం ఓడిపోవచ్చు. దానికి తట్టుకుని ఎదురు తిరగటం మనకి గెలుపు—అని నువ్వే అనేవాడివి తాతయ్యా. ఇది మంచైనా చెడైనా నేను అనుభవించక తప్పదు. నాకు తెలీకుండానే నేను చాలా దూరం వెళ్ళాను'

శాస్త్రిగారి మనస్సు వేడెక్కింది.

'నీ కెంతరా వయస్సు?'

మధు తల వంచుకున్నాడు.

'ఈ వయస్సులో మంచి చెడుని నిర్ణయించుకోలవా?'

'నేను మంచి అనుకున్నది మీకు చెడు కావచ్చు తాతయ్యా! మా తరంవారు కోరుకునే భావ విప్లవం మీరు అంగీకరించరు.'

అమృత కలశం

శాస్త్రిగారి మనస్సు కోపంతో ఉడికి పోయింది.

'ఏమిట్రా ఆ భావ విప్లవం?' అన్నాడు.

మధు జాలిగా నవ్వాడు.

'పతిత అయిన స్త్రీకి సంఘంలో స్థానం కల్పిస్తానంటున్నాను'

శాస్త్రిగారి గుండెలో ఈ మాట విషంలా పనిచేసి నరాల్ని ఆవహించింది.

'శంకేం. మరో పదిమందిని ఉద్ధరించు,'


ఆయన కోపం బుసలు కొట్టింది.

'నీ ఆశీర్వాదం వుంటే తప్పకుండా చేయగలను.'

'నీ భావ విప్లవానికి మా ఆశీర్వాదా లెందుకు. మేం పాత చింతకాయపచ్చడి లాంటి వాళ్ళం. మీకు పనికిరాము. వెళ్ళు —నీ ముఖం నాకు చూపించకు. చదువుకో మని పంపిస్తే పిచ్చి పిచ్చి వేషాలు వేస్తావా? నీకు బుద్ధుందా?'

మధు మనస్సు బాధతో విలవిల్లాడింది.

'మనం మానసికంగా వ్యభిచరించ లేదా తాతయ్యా? ఏదైనా సంకల్పంలోనే



వుందో'

'నీ సంస్కారం అంతకన్నా నీ చాలో చిక్కింది. నిన్ను గురించి నా కెప్పుడు భయమే అదే నిజమైంది. నాకింతకన్నా దురదృష్టం ఏం కావాలి? వెళ్ళు—దని తోనే ఊరేగు. మళ్ళీ ఈ జన్మకే కాదు, వచ్చే జన్మకి కూడ ఈ ఇంట్లో నీకు స్థానం లేదు.'

మధు జాలిగా నిట్టూర్చాడు.

అతని కనుకొలుకుల్లో ముత్యాల బిందువులు నిలిచాయి.

'ఇంతకన్నా పెద్ద శిక్ష విధించలేరు తాతయ్యా పోనీ మనెవ్వరైనా మా ఇంటికి వస్తారా?'

శాస్త్రిగారి మనస్సు కురుక్షేత్రం అయింది. ఆయనకోపం అవధులు దాటింది. మరొకవంక దుఃఖం వస్తోంది. ఈ రెండు అవస్థల నుంచి నిగ్రహించుకోలేక పోతు న్నాడు.

'నీకోసరం ఎంత చేశానో తెలుసా? అటు భార్య, ఇటు అల్లుడు పోయినా బ్రతికేనంటే మీకోసరమే అంత దుఃఖాన్ని దిగమింగాను. మీరిద్దరు నన్ను సుఖ పెట్టాలని నేనేనాడు అనుకోలేదు. కాని నాకు గర్వకారణం కావాలని అనుకున్నాను. నా అడుగుజాడల్లో నడుస్తారని ఆశ పడ్డాను. నా మనస్సు ముద్దుగా రి పోతోంది. నువ్వు స్వయంగా నిర్ణయం తీసుకున్నాక మాతో చెప్పటం అనవసరం! మాకు కొన్ని బాధ్యతలున్నాయి. కాని అవి మేం సక్రమంగా నెరవేర్చాలంటే మీ సహకారం కావాలి. నువ్వు వేసే ప్రతి అడుగులోను నా ప్రభావం ఉండాలని నే ననను. కాని ఇది ప్రమాదకరమైన అడుగు. ఆలోచించు. నీ చుట్టూ ఉన్న సంఘం నీకు ఊపిరి సలపనివ్వదు. పోనీ అది—నీతో కాపురం చేస్తుందా? నువ్వు ఇచ్చే స్థానాన్ని నిలుపుకుంటుందా? అలాంటి స్త్రీ అంటే ఆ గుడిసెలో బతుకు తుందా? నువ్వొక్కడివి ఏం సాధిస్తావు? ఈ స్వయంకృతాపరాధానికి నువ్వు జీవి తాంతం శిక్షననుభవించాలి.—

మధు మధ్యలో అడ్డు తగిలాడు.

'తాతయ్యా, ఒక్కటడనా? నువ్వొస్తే ఆలోచించి అక్క పెళ్ళి చేశావు కాని ఏవ లా తయారైనాడు. అక్క ఉద్యోగం

చేసుకోవలసి వచ్చింది. నువ్వు అవగలిగావా? దీనికి నీ ఆత్మకి నువ్వు చెప్పుకునే సమాధానం ఏమిటి? ఇది మార్పు తాతయ్యా! జీవితం అంటే మార్పు. కొన్ని మనకు నచ్చవు. అయినా మారిపోతాము; మన కోసం. మన సుఖం కోసరం.' శాస్త్రి గారి ముఖంలో రక్తం పొంగి అరుణిమ దాల్చింది.

'నాకు పాఠాలు చెబుతున్నావురా?'

'లేదు తాతయ్యా, నా మనసులో వున్నది చెబుతున్నాను. నీ మనుమడిగా ధైర్యంగా ముందడుగు వేయబోతున్నాను. అందుకే ఆశీర్వాదం కోసరం వచ్చాను.'

మధు వొంగి నమస్కారము చేయబోయాడు. చప్పున శాస్త్రిగారు కాళ్ళు లాక్కున్నాడు.

'ఆగు, నామాట యందు లక్ష్యం లేని వాడికి నా ఆశీర్వాదం పని చేయదు.'

'నీ యందు లక్ష్యం లేకపోతే ఇంత దూరమెందుకు వస్తాను తాతయ్యా?' అన్నాడు మధు దీనంగా.

'కావచ్చు, కాని పనికిమాలిన పనుల చేయటానికి నేను ఆశీర్వదించను.'

'ఆలోచించు తాతయ్యా.'

ఆయనకు విసుగేసింది.

'నీకున్న తెలివితేటలు నాకు లేవు. నీలా వంశమర్యాదని మంట కలపటం నాకు చేత కాదు. భ్రష్టుడా, నిన్ను దీవించాలా? నీ ముఖం చూడాలంటే నా కసహ్యంగా వుంది. రేపట్నించి ఈ ప్రపంచానికి నాముఖ మెలా చూపించగలను? పో, వెళ్ళు — నాకింకా కోపం తెప్పించక. నేను నిన్ను శాసించ దలుచుకోలేదు. ఇన్నాళ్ళ నుంచి, నీ మీద మమత లెందుకు పెంచుకున్నానో అని బాధ పడుతున్నాను.'

మధు తలవంచుకుని వెనక్కి తిరిగాడు. ఎన్నో సంవత్సరాల తరువాత శాస్త్రిగారి కనుకొలకులలో నీటి బిందువులు నిలిచాయి. అవ్యక్తమైన బాధ ఏదో గుండెని రంపపు కోత కోయసాగింది!

ఇంతసేపు ఈ వాదనలని రాజేశ్వరమ్మ విన్నదో లేదో చెప్పటం కష్టం. కాని మధు నిశ్శబ్దంగా తల్లిని సమీపించే సరికి గాంభీర్యాన్ని తెచ్చిపెట్టుకుని వంటింటో కూర్చునుంది.

'అ—మ్మా!'

మధు జాలిగా పిలిచాడు.

రాజేశ్వరమ్మ నిరసనంగా తల తిప్పి కొడుకుని చూసింది.

'విన్నావా అమ్మా?'

'ఏం వినికే ముంది నాయనా?'

మధుకి క్షణంసేపు మాటలు పెగల్లేదు.

'అ—మ్మా!' అన్నాడు బలహీనమైన గొంతుకతో.

'ఏరోజైనా మీ సంగతి విన్నాను? మీ గురించి ఏనాడు తెలుసుకున్నాను? ఏనాడు మీరు నాకర్థం కాలేదు. ఇప్పుడు కావటం లేదు. నవమాసాలు మోసి కని పెంచాను. తల్లిని. అంతటితో ఆ బంధం తెగిపోయిందా?' రాజేశ్వరమ్మ అశ్రుప్రవాహాం ఆగలేక పోయింది.

'తల్లి కొడుకుల మధ్య అనుబంధం ఒకరు తెంపితే తెగేదా?'

భరించలేని ఆత్మీయతతో అతనికి కన్నీళ్ళు వచ్చాయి.

'అంతకన్నా ఇప్పుడు జరిగిందేముంది? నీకు మేం కనిపిస్తున్నామా?'

'ఆ మాట నా ముఖంలోకి చూసి అడుగు.' రాజేశ్వరమ్మ నిట్టూర్చింది.

'వద్దు బాబు వద్దు. ఇప్పటికే ఈ గుండె

తెరుడు కట్టేసింది. జబ్బు తిని సూస్తి ముద్దుగారి పోయింది. అంతే—'

మధు నోరెత్తలేక పోయాడు

రాజేశ్వరమ్మ కన్నీళ్ళు తుడుచుకుంది.

'నేను చదువుకోలేదు. కాని నా జీవితం నాకు పాఠాలు నేర్పుతున్నది. విధి చేతిలో చిన్నప్పుడు మోసపోయాను ఇప్పుడు మళ్ళీ ఓడిపోతున్నాను. ఈ ఓటమి నాకనుభవమే నాకభిమానం లేదు. కాని ఒక్కమాట అడుగుతాను, నువ్వెందుకు వచ్చావో నీ నిర్ణయాన్ని చెప్పటానికా? ఈ నిర్ణయం తీసుకునే ముందు నా సలహా కోసరమా?'

మధు దీనంగా వచ్చాడు.

'మిమ్మల్ని ఒప్పించాలని—'

'నీకు సాధ్యమేనా?'

'అమ్మా, ఆ పిల్ల నాకు నచ్చింది.'

'పిల్ల నచ్చటం ముఖ్యమేనా మరేమీ చూడవలసింది?'

'నచ్చటం రూపంలో కాదు.'

'గుణంలో— చెప్పుగా'

తల్లి మాట మధు గుండెల్లో శూలంలా గుచ్చుకుంది.

'మనిషి అజ్ఞానంలో తప్పుచేస్తే క్షమించ లేవా అమ్మా? అహల్య పరమ పతివ్రత కాలేదా మీ దృష్టిలో?'

రాజేశ్వరమ్మ ముఖం జేవురించింది.

'అహల్య పాపం చేసింది. దానికి శిక్ష అనుభవించింది. అది నీ దృష్టి—అహల్య పాపం చేసి వుంటే భగవంతుడు దర్శనమెందుకవుతుంది? అది నా ప్రశ్న!' మధు క్షణం సేపు ఆగాడు.

'అమ్మా అసలు పాపం అంటే ఏమిటి?'

'ధర్మానికి విరుద్ధంగా నడవటమే పాపం.'

'అమ్మా ఒక స్త్రీని మానసికంగా బాధించటం కూడా పాపమే అవుతుంది. నేను అలాంటిదేమీ చేయటంలేదు. ఇది ధర్మమా, అధర్మమా అని నేను ప్రశ్నించుకోలేదు. కాని ఇది క్షణికావేశంతో చేసిన పని మాత్రం కాదు. ఆమె గత జీవిత మెలాంటి విషయం నా కనవసరం. ఏమైనా నా వాతావరణంలో ఉంచవని పవిత్రమైన గృహిణి జీవితాన్ని ప్రసాదిస్తానని ప్రమాణం చేశాను నా విడుటలేని పాప గురించి నే నాలోచించను ఆమె మనస్ఫూర్తిగా ఒక

అమృత కలశం

రోజైనా, ఒక క్షణమైనా అంగీకరించటం'

'మధూ, నువ్వెంత మారిపోయావురా!' అంది హీనస్వరంతో.

ఆమె ముఖం కన్నీళ్ళతో నిండిపోయింది.

'అలా నిందుకనుకుంటున్నావమ్మా?'

'నీకు తాతయ్యతో వాదించే ధైర్యం వచ్చిందా?'

'జీవితం ఎన్నో నేర్పుతుందమ్మా!'

రాజేశ్వరమ్మ నిట్టూర్చింది.

'నీకంతా అయోమయంగా వుంది నాయనా. నే నింకెందుకు బ్రతుకుతున్నాను?'

ఆమె గొంతులో దుఃఖం జీర కదిలింది.

మధు తల్లిని చూశాడు. కాని తల్లి కన్నీరు మాత్రం చూడలేను. చూడలేదు కూడా.

'అమ్మ' అన్నాడు దీనంగా.

తల్లి కన్నీరుతో అతని హృదయం మండిపోతున్నది.

'అన్యాయమైనా, ఏనాడు మీ నాన్న పోయారో ఆనాడే నేను పోయి వుంటే ఈ సమస్యలు నన్ను బాధించేవి కావు. నేనెందుకు బతికున్నానో నాకే తెలీదు. ఆనాడు దేవుడు చేసిన అన్యాయాన్ని మీ ముఖాలు చూసి తట్టుకోగలిగాను ఈరోజు నువ్వు చేసే అన్యాయాన్ని ఎవరిముఖం చూసి తట్టుకోగలను? నామీదెందుకు ఇంత పగ? ఇంకెక్కడైనా ఏ విషమైనా ఇచ్చి నన్ను వదిలించుకో. ఆ తరువాత నీ ఇష్టం. నీ మార్గాని కడ్డొచ్చే దెవరూ వుండరు'

మధు గుండె బరువెక్కింది.

'పోనీ ఆ పని నువ్వే నాకు చేయరాదా అమ్మా నీ చేతో విషమిచ్చిన అమృత మనుకుని సంతోషంగా త్రాగుతాను అమ్మా. ఒక మాటడగనా, ఇదే నీ కూతురైతే ఏం చేస్తావు? ఎవరికో ఒకరికి ఇచ్చి ముడి పెట్టాలని ప్రయత్నించవా? నాకు కావలసింది ఆమె ఇంకా పతనం కాకుండా చూడటం. ఈ సానుభూతితోనే నేనామెను ప్రేమించానమ్మా!'

అతని గొంతు రుద్ధమైంది.

రాజేశ్వరమ్మ క్షణంసేపు మాట్లాడలేక పోయింది. ఆమె హృదయాన్ని కత్తితో

చిలకో ముక్కలు చేస్తున్నట్టు వుంది. మధు మాటలు ఆమె గుండెలో గింగురు మంటున్నాయి. ఆమె ముఖం దుఃఖంతోను కోపంతోను నలినమైంది. ఆమె బాగా విసిగిపోయింది.

'నీ ఇష్టం బాబు. నాతో మాట్లాడి విసిగించకు. ఆమె కళ్ళు జలపాతాలైనాయి.

'నేను నీకు పాఠాలు నేర్పాలని రాలేదమ్మా మిమ్మల్ని ఒప్పించలేనని నాకు తెలుసు. కాని ఆ అమ్మాయిని చేసుకోక పోతే అసలు జీవితంలో పెళ్ళి చేసుకోనని చెప్పాలని వచ్చాను.'

'మధు ఈ హింస నా కసలే చెప్పు. నిన్ను కన్న నేరానికి లెంపలేసుకుని గొంతుకు ఉరేసుకుంటాను.'

రాజేశ్వరమ్మ నెత్తి కొట్టుకుంది.

ఆమె దీన వదనంలో ఏవో భావాలు సుడులు తిరుగుతున్నాయి. ఆమె హృదయం సుడిగుండమైంది. పరలోకంలో నరకం వుందో లేదో గాని ఆ రోజు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నది.

'ఆమె స్త్రీ—స్త్రీని స్త్రీగా చూడ లేవా అమ్మా? రాజేశ్వరమ్మ మనస్సు చెదిరి పోయింది

ఆమె ముఖం పురుగులు తినేసిన ఆకులా వుంది.

'బాబు నీకో దణ్ణం. నువ్వెళ్ళిపో. అంతకన్నా ఏం చేయలేను కదా. మాకు నీతులు చెప్పొద్దు. నాకు చదువురాదు నీతో వాదించేందుకు? నేను పాతకాలపు దాన్నే. నాకు నీతినియమాలు గల పిల్ల కావాలి. సంస్కారము, గుణమున్న పిల్ల కావాలి. నీకు రెండు అందని సంబంధాలు వచ్చినా ఇంకా చదువు కాలేదనే వుద్దేశ్యంతో ఆగాము. నీకు నువ్వే చూసుకుని చేసు కుంటానంటే ఇక మేం మాట్లాడేందు కేముంది? మా మనస్సులు విరిచేశాక నాకు మిగిలిందేముంది? చాలు బాబు చాలు. ఈ జన్మకి శిక్ష చాలు.'

మధు గుండెల్లో సముద్రం హోరుమని ఘోష పెడుతున్నది.

అతని ముఖాన భగవంతుని ముందు చేసిన దీపారాధన వెలుగు అలముకుంది. అతని కాళ్ళు బలీయమైన ఆత్మీయతా బంధాలు వేస్తున్నది.

(ఇంకావుంది)

రుణధన శక్తుల ప్రభావాలు

అయాన్‌లు

పరమాణువులు విద్యుచ్ఛక్తిని ఆపాదించుకున్నప్పుడు 'అయాన్' అంటారు. మనం తినే ఉప్పులో ఒక సోడియం అణువు, ఒక క్లోరిన్ అణువూ ఉంటాయి. వీటిలో కరిగినప్పుడు ఈ రెండు అణువులూ సోడియమ్, క్లోరిన్ అయాన్‌లు అయిపోతాయి — సోడియమ్ అణువుకి ధన విద్యుచ్ఛక్తి వస్తుందని, క్లోరిన్ అణువుకి రుణ విద్యుచ్ఛక్తి వస్తుంది; అందుచేతనే సోడియమ్ అయాన్‌లు రుణధృవం వయిపు క్లోరిన్ అయాన్‌లు ధనధృవం వయిపు ప్రయాణం చేస్తాయి, ఉప్పు నీటిలో విద్యుత్ ప్రవాహం ఏర్పరచినప్పుడు. ('అయాన్' అనే పదం గ్రీకు భాషలో 'వెళ్ళు' అనే క్రియాపదానికి సంబంధించినది. ద్రావకంలోని 'అయాన్'లు విద్యుత్ ధృవాల వయిపు వెడతాయి కాబట్టి ఈ పదం వాడకంలోకి వచ్చింది.)

మన చుట్టూ గాలిలో అయాన్‌ల 'సాంద్రత' ఎప్పుడూ ఒక విధంగా ఉండదు. కొన్ని సమయాలలో ఎక్కువ అవుతుంది, కొన్ని సమయాలలో తగ్గుతుంది. ఈ ఎక్కువ తక్కువలని అదుపులో పెట్టి మనకి కావలసినంత సాంద్రత ఏర్పాటు చేసే యంత్రాలు తయారు చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారు బ్రిటన్‌లో.

ఈ వ్యాసం రాసిన ఆమె (కిట్ విలియమ్స్) శాస్త్రజ్ఞులు ఈ సందర్భంలో చేస్తున్న పరిశోధనలలో పాల్గొన్నది కూడా.

మనసులు మారాలంటే

ఒక్కొక్కసారి బయట వాతావరణాన్ని బట్టి మన మానసిక పరిస్థితి కూడా మారటం మనం గమనిస్తాము. ఈ మార్పులకి వాతావరణమే కారణం అయి ఉండవచ్చునని జరుగుతూ ఉన్న పరిశోధనలు సూచిస్తున్నాయి. గాలిలో విద్యుత్ శక్తి పరిమాణం మారితే మన మనస్సు కూడా మారవచ్చు! ఇంట్లో, ఆఫీసులో లేదా వాహనాలలో 'వాతావరణం' తగినట్లు ఉండటానికి అవసరం అయ్యే యంత్రాలు చేస్తున్నారు బ్రిటన్‌లో. వీటివల్ల మన 'మానసోల్లాసం' పెరగవచ్చు.

గాలిలో ధన విద్యుచ్ఛక్తి కల అయాన్‌లు అధికంగా ఉంటే ఎందరికో ఇబ్బందికంగా, బరువుగా ఉంటుంది. గాలిలోని అయాన్‌లు రుణ విద్యుచ్ఛక్తిని ఆపాదించుకుంటే ఉల్లాసంగా, సంతోషంగా ఉంటుంది. ఆకాశం మబ్బుపట్టేసి, వాన కురవపోతుందనగా మనలని ఆవరించే భావాలు; వాన కురిసి వెలిసిన తర్వాత మనలని ఆవరించే భావాలు — వీటిని పోల్చి చూస్తే వ్యత్యాసం బాగా అర్థం అవుతుంది!

గాలిలో అయాన్‌లు ఎలాగ ఏర్పడతాయి? గాలిలోని అణు సముదాయాల మీద కాస్మిక్ కిరణాలు, భూమిలో రేడియో ధార్మికశక్తి కల వస్తువులు, దుమ్ము, ఈదురుగాలి — వీటి ప్రభావంవల్ల అయాన్‌లు ఏర్పడుతాయి. వాతావరణంలో అయాన్‌ల మీద పరిశోధన చాలాకాలంగా జరుగుతోంది. 1932 లోనే మానసిక పరిస్థితి మీద అయాన్‌ల ప్రభావం ఉంటుందన్న సంగతి బయటపడింది.

జనరేటర్ మహాత్మ్యం

సి. డబ్ల్యూ. హాన్సెల్ అనే ఒక పరిశోధకుడు వింత విషయాన్నొకదానిని గమనించాడు. అతని సహాధ్యాయి ఒకతని నడవడిలో



విపరీతమయిన మార్పులు ఉండేవి. కొన్ని రోజులు పని ముగిసేటప్పటికి సంతోషంగా ఉండేవాడు. మరికొన్ని రోజులు విచారంగా, దిగులుగా ఉండేవాడు. దాని సంగతి ఏమిటని హాన్సెల్ పరిశోధనలు చెయ్యగా, ఆ సహాధ్యాయి పక్కన ఒక విద్యుచ్ఛక్తి తయారు చేసే జనరేటర్ ఉందనీ, అది రుణశక్తి కల అయాన్‌లు తయారుచేసిన రోజు తన సహాధ్యాయి సంతోషంగా ఉండేవాడనీ, అది ధనశక్తి కల అయాన్‌లు తయారుచేసినప్పుడు దిగులుగా ఉండేవాడనీ తెలుసుకున్నాడు.

దాని తర్వాత ఈ విషయము పెద్ద పరిశోధన జరగలేదు చాలాకాలందాకా. ఇప్పుడు ఎందరో తీవ్రమయిన పరిశోధనలు జరుపుతున్నారు. ఫిలడెల్ఫియా (అమెరికాలో ఒక పెద్ద నగరం)లో అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ క్లయిమేటాలజీ అనే సంస్థ ఒకటికూడా ఉంది. (వాతావరణ వైద్య శాస్త్రసంస్థ అని అనువాదం చెయ్యవచ్చు) దీని అధ్యక్షుడి పేరు డాక్టర్ ఇగో కార్న్‌బ్లుయె. మానసిక పరిస్థితేకాక ఉబ్బసం, తలనొప్పులు కొన్ని, వళ్ళుకాలడం — ఇవన్నీకూడా అయాన్‌ల శక్తిబట్టి తగ్గుముఖం పట్టాయని కనిపెట్టాడు ఈయన.

'వళ్ళుకాలిన వాళ్ళని కిటికీలులేని ఒక గదిలో పెడ్తాము. ఆ గదిలో అయాన్‌ల సాంద్రత మారుస్తాము. సాధారణంగా మందులు అవసరంలేకుండానే గుణం కనిపిస్తుంది. నా టీం ఎనభయిమందికి ఈ చికిత్స. బొబ్బలు ఎంతో త్వరగా నయం అవుతాయి. వారి మెదడులోనుంచి వచ్చే విద్యుత్ ప్రవాహ విధానమే మారిపోతాయి' అంటాడు డా. కార్న్‌బ్లుయె.

ఉబ్బసం గురించి ఆయన నాకు చెప్ప అవసరమేలేదు! ఎందుచేతనంటే, ఉబ్బసానికి నేను అయాన్ చికిత్స పుచ్చుకునే ఉన్నాను. మందులు పనిచేసేని కావు. అయాన్‌ల మార్పుతో ఆయాసం తగ్గిపోయింది! ఉబ్బసం బాధలో 75 శా

(56వ పేజీ చూడండి



పరిమళా సోమేశ్వర్

కొత్త సీరియల్ నవల ప్రారంభం!

"ఏమైనా సరే, యీ వేసవిలో హనీమూన్‌కి వెళ్ళితీరాలి!" అనుకున్నాడు గట్టిగా కాంతారావు.

కాంతారావుకి పెళ్ళై మూడు సంవత్సరాలు నిండ వస్తున్నాయి. ఈ మూడు సంవత్సరాలలోను అతనికి యిద్దరు పిల్లలు పుట్టేరు.

అసలు పెళ్ళవగానే పసుపు బట్టలతోనే తిరుపతి వెళ్ళి దైవ దర్శనం చేసుకుని ఆతరువాత మద్రాసు, బెంగుళూరు, మైసూర్, ఊటీ మొదలైన అందమైన ప్రదేశాలను సందర్శించి పాశ్చాత్య సాంప్రదాయం ప్రకారంగా 'హనీమూన్' కూడా అయిందని పించుకుందామని అతనెంతో ఉబలాట పడ్డాడు.

కాని పెళ్ళయిన కొత్తలో అతనికి ఎక్కువ రోజులు సెలవు దొరకనందువల్ల ప్రయాణాన్ని తరువాతి నెలకు వాయిదా వేసేడు. ఐతే అనుకున్న నెలా గడిచేసరికి కళ్యాణికి నెల తప్పిందన్న వార్త తెలిసింది. ఆ సంతోషంలో ఉక్కిరి బిక్కిరయిన కాంతారావు హనీమూన్ సంగతే మర్చిపోయేడు, పైగా ఆ సమయంలో కళ్యాణి దూరప్రయాణాలు చెయ్యటం మంచిది కాదని పెద్దవాళ్ళ సలహా చెప్పటంవల్ల ఆ సంవత్సరమంతా ప్రయాణం మాట తలపెట్టలేదు.

బాబిగాడు పుట్టిన తరువాత మూడు నెలల లోపల తిరుపతిలో నిద్రచేసి వస్తామని సరిపెట్టుకున్నారు భార్యాభర్తలిద్దరూ. కాని ఆ సమయానికి కళ్యాణికి సుస్తీ చేయటంవల్ల 'హనీమూన్'ని వచ్చే వేసవిలో జరుపుదామని నిశ్చయించుకున్నారు. ఐతే ఆవేసవి వచ్చేసరికి కళ్యాణి రెండు నెలల గర్భిణి అయింది. దాంతో అప్పుడు కూడా ప్రయాణం ఆగిపోయింది.

కళ్యాణి రెండవసారి ఆడపిల్లను కన్నది. ఇప్పుడు పాపకి పదినెలలు నిండబోతున్నాయ్. కళ్యాణిలో కూడా 'ప్రమాదకరమైన చిహ్నా'లేవీ ఉన్నట్టు లేవు. అందుకే బాబిగాడిని, పదినెలల పాపని తీసుకుని తను చిరకాలంగా కలలుకంటున్న 'హనీమూన్'కు బయలుదేరాలని గట్టిగా తీర్మానించుకున్నాడు కాంతారావు. దానికి తగ్గట్టు యీ మధ్యనే ప్రభుత్వంవారు మంజూరు చేసిన కరువుభత్యంయొక్క 'ఎరియర్స్' తాలూకు రెండువేల రూపాయలు చేతికి వచ్చినయ్.

ఈ డబ్బులు పులుసులోకి పోకముందే తన ముచ్చట తీర్చుకోవటం మంచిదని తోచింది కాంతారావుకి. అంత పెద్ద మొత్తాన్ని ఒక్కసారిగా తను జన్మలో చూడలేదు. కాలేజీలో లెక్చరర్‌గా తను సంపాదించే ఐదువందలతో యీ హైదరాబాద్‌వంటి మహానగరంలో పెళ్ళాన్ని, డబ్బాపాలు తాగే పిల్లదాన్ని పోషిస్తూ, పైగా విహారయాత్రలకు సరిపడ డబ్బును కూడబెట్టే తాహతు తనకిలేదు. 'దీపముండగానే యిల్లు చక్కబెట్టుకో'వాలన్నట్టు యీ డబ్బులుండగానే హనీమూన్ ముచ్చట జరిపించుకోవాలని నిశ్చయించుకున్నాడు కాంతారావు.

ఆ మాట అనుకోవటమే తడవుగా భార్యామణితో చెప్పేసేడు కూడా.

వంట యింట్లో వంటాయకూతతో కుస్తీపడుతున్న కళ్యాణి దగ్గరకు వెళ్ళి నవ్వుకుంటూ వెళ్ళేడు కాంతారావు.

'కళ్యాణీ! నో కళ్యాణీ! నీకోసంగతి చెప్పనా?' అంటూ.

'ఏమిటండీ ఆ వాగుడు? కేకలూ మీరూను' అంటూ తన మామూలు ధోరణిలో విసుక్కుంటూ అన్నది కళ్యాణి.

కళ్యాణి వంటచేస్తున్నాదంటే ఆ కాసేపూ వంటిల్లు ఓ చిన్నసైజు కురుక్షేత్రంలా ఉంటుంది. ఆ సమయంలో ఆమె శరీరంలోని బ్లడ్‌ప్రెషర్ తిక్కునవుతుంది. వంటనిండా గిన్నెలు కాకులూ బయ్. తల చెదిరిపోయి ఉంటుంది. చెమట చెంగు నడుముకి బిగించేస్తుంది. అంతా దేనికూ? ఒక్కమాటలో చెప్పాలంటే వంటచేసే సమయంలో కళ్యాణిని గనుక చూసినట్లయితే ఎవరికైనా అలనాడు నరకాసుర సంహారార్థం బయలుదేరిన సత్యభామ, మహిషాసురమర్దనిగా పేరుపొందిన లోకమాత మొదలుగాగల అవతారాలు జ్ఞప్తికి రాకమానవు.

పైగా ఆ అవతారానికి తగ్గట్టు ఆ క్షణంలో ఆమె 'టెంపర్' కూడా అలాగే ఉంటుంది. భర్త యేమాత్రం పలకరించినా విసుక్కుంటూ లేస్తుంది. పిల్లలు ఏ కొంచెం అల్లరిచేసినా వాళ్ళమీద విరుచుకు పడుతుంది.

'ఏమిటో ఆ వంట యింట్లో ఉన్న మహాత్మ్యం!' అని తనలో తానే ఆశ్చర్యపోతూంటాడు కాంతారావు.

విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించేందుకు విద్యారణ్యస్వామి 'కుందేలు కుక్కలను తరిమినచోటు'ను ఎన్నుకున్నాడట. అలాగే మామూలు సమయాల్లో చింతో సౌమ్యంగా (ఎప్పుడో తప్ప) ఉండే కళ్యాణి వంటింట్లోకి వెళ్ళగానే ఆడపులిలా మారిపోతోంది అంటే ఒక్కొక్క స్థలం తీరు అది నమ్మక తప్పలేదు కాంతారావుకి.

'కళ్యాణీ! నీకో మంచి వార్త చెప్తా, కానీ కాస్త నవ్వుముఖం పెడ్తా? అలా విసుగ్గా చూస్తున్నావేమిటి? నాకు భయం వేస్తోంది' ప్రతిమాలే ధోరణిలో కాంతారావు.

'ఇంటి యెదుట మీ ఉద్దేశ్యం? నా ముఖం అంత భయంకరంగా ఉందా?' తీక్షణంగా అడిగింది కళ్యాణి.

'సారీ! నా ఉద్దేశ్యం అదికాదు కళ్యాణి! వంటింట్లోపడి కొట్టుకులాడుతున్నప్పుడు నీ ముఖం చూస్తుంటే నాకెంతో జాలి వేస్తుంది. నీ సున్నితమైన చేతులు కంది పోతుంటే, పువ్వులాటి నీ ముఖం స్వేదంతో పొగకు మాడిపోతుంటే నేను భరించలేను డార్లింగ్! వంటమనిషిని పెట్టుకుందామంటే నువ్వు వద్దంటావు...'

భర్త ఆ ధోరణిలో మాట్లాడటం మొదలెట్టేసరికి ఆ మాత్రం మెత్తబడి పోయింది కళ్యాణి. 'చాల్లెండి. విన్నిసార్లు చెప్పాను మీకు వంటమనిషి మాట ఎత్తవద్దని? నేను ఆడదాన్ని కానూ? వంట చేస్తే తప్పా? ఇంకోలా వివరిస్తున్నాను. వంట వేసుకున్నప్పుడు కలిగే ఆనందం, తృప్తి — కొనుక్కుంటే వస్తాయా? మీరన్నా చెప్పండి. మన చేతులతో స్వయంగా చేసుకున్నప్పుడు పచ్చడి మెతుకులు కూడా పంచభక్ష్య పరమాన్నంతో సమానంగా ఉంటాయంటే నమ్మండి' అంటూ ఆ తన్మయత్వంలో కూరలో వోసారి ఉప్పు వేసిన సంగతి మర్చిపోయి మళీ రెండు చెంచాల ఉప్పు వేసి కూర కలియబెట్టింది కళ్యాణి.

'అంతకూ అసలు సంగతి చెప్పనివ్వవూ' అన్నాడు పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

కళ్యాణి స్టౌలు. ఎత్తైన గట్టుమీద పెట్టి వంటచేస్తుంది. వంటచేసేంతసేపూ నిలబడటం కష్టమని వో కుర్చీతెచ్చి అసలే ఇరుకుగా ఉన్న వంటింట్లో దానికి కొంత స్థానాన్ని కేటాయించింది. ఐతే కళ్యాణి ఆ కుర్చీమీద కూర్చోగా కాంతారావు ఎప్పుడూ చూడలేదు.

అదేమని అడిగితే 'కుర్చీవేసుకున్నాగాని వంటచేస్తున్నంతసేపూ వో నిముషం అలా కూర్చుంటానికి టైము దొరకదండీ' అంటుంది.

'ఐతే అక్కడా కుర్చీ ఎందుకు? ఇల్లాలే ఇరుకుగా ఉంది' అంటాడతను.

'అబ్బే ఆ కుర్చీ కనుక అక్కడనుండి తీసేస్తే నిజంగా నాకు కాళ్ళనొప్పులు వస్తాయండి. వంటచేస్తున్నంతసేపూ కుర్చీ అక్కడ ఉన్నది అన్న భావం కనుకవస్తే సైకాలజికల్‌గా ఆరోగ్యం 'రిలీఫ్' కలుగుతుంది. ఐనా మీకిలాటివన్నీ చెప్తే అర్ధం కావులెండి అనుభవించే వాళ్ళకి అర్ధమవుతాయి' అంటూ వో చిన్న ఉపన్యాసం యిస్తుంది!

ఇలాగే చాలా విషయాలు చెప్తే అర్ధం కానివి, అనుభవించే వాళ్ళకు తప్ప తెలియనివి కళ్యాణి చాలాసార్లు అతనితో చెప్తుంటుంది. ఉదాహరణకి కళ్యాణి గర్భిణిగా ఉన్నప్పుడు ప్రతిరోజూ కాలునెప్పి, చెయ్యినొప్పి నడుంనొప్పి, పొట్టనొప్పి అని ఏదో ఒకవంక పెట్టి 'అమ్మో! అయ్యో!' అంటూ రాగాలుతీసేది. కళ్యాణి బాధ చూడ్లేక గాభరాపడేవాడు కాంతారావు. 'ఏందుకలా గట్టిగా అరుస్తావు? ఆ మాత్రం చిన్న నొప్పికూడా భరించలేవా?' అంటే ఖస్సుమని లేచేది కళ్యాణి. 'ఔను నాబాధ మీ కంటికి చిన్నగానే కనిపిస్తుంది. మీరు కడుపుతో ఉంటేగాని నా బాధ ఎంత గొప్పదో మీకు తెలిసిరాదు' అనేది. ఇలా చెప్పుకుపోతే చాలా ఉంటయ్ కళ్యాణి లీలలు. ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే కాళ్ళనొప్పులను మర్చిపోయే నిమిత్తం కళ్యాణి వంటింట్లో వేసుకున్నా ఆ కుర్చీని అడపాదడపా వంటింట్లోకి వచ్చినప్పుడల్లా కాంతారావే ఉపయోగిస్తుంటాడు.

ఇప్పుడు కాంతారావు కూర్చున్నది కూడా ఆ కుర్చీలోనే. అలా భర్త వచ్చి కుర్చీలో కూర్చునేసరికి అమితమైన ఆనందం కలిగింది కళ్యాణికి.

కళ్యాణి సిద్ధాంతం ప్రకారం మొగుడు అనబడే మగవాడు, మగువ మనసును చూరగొనదల్చుకున్నవాడైతే ఆమె వంట చేస్తున్నంతసేపూ ఆమె కొంగు పట్టుకుని తిరగకపోయినా కనీసం పక్కనే కూర్చుని అవీ యివీ కబుర్లు చెప్తుంటే ఆమెకు అలసట అనేది ఉండదట. ముఖ్యంగా చదువుకున్న అమ్మాయిలకి అలా భర్తతో కబుర్లు చెప్తూ వంట చేస్తుంటే 'ఇతగాడిని పెళ్ళిచేసుకుని దాసీదాన్లా వంట చెయ్యవలసి వచ్చింది' అన్నభావం అసలు రానేరాదు — అంటుంది కళ్యాణి. 'ఏందుకలా?' అని అతడడిగితే 'అది గాదా అనుభవించే వాళ్ళకే అర్ధమవుతుంది. చెప్తే తెలియదు. అదంతే!' అంటుంది.

కుర్చీలో కూర్చున్న భర్తమీద తన మనసులోని ప్రేమనంతటిని కళ్ళద్వారా కురిపిస్తూ గోముగా అడిగింది కళ్యాణి. 'ఏమిటన్నా. అంత మంచి వార్త? కాస్త చెప్పుదురూ?' అని.

కళ్యాణి అలా మృదువుగా అడిగేసరికి 'అమ్మయ్య! మళ్ళీ మామూలు మనిషి అయింది కళ్యాణి. ఇక ఫరవాలేదు' అనుకున్నాడు మనసులో కాంతారావు. 'ఇదో వచ్చే బుధవారమే మన ప్రయాణం' అన్నాడు గర్వంగా జంధ్యం పోగును సవరించుకుంటూ.

'ఎక్కడికేమిటి ప్రయాణం?'

'కనుక్కో! చూద్దాం.'

'బాగానే ఉంది వరస. చిన్నపిల్లలను ఆటలు పట్టించినట్టు అదేం ప్రశ్న! మీ మనసులో ఏముందో తెలుసుకోవటానికి నాకేమయినా మంత్రాలు తెలుసా, తంత్రాలు తెలుసా?' అంటూ కూర కలియబెట్టసాగింది కళ్యాణి.

'మరీ అలా విరుచుకుపడకోయ్. కానీ వో చక్కని శుభవార్త చెప్పబోతున్నాను. అదేమిటో నువ్వే కనుక్కోవాలి మరి.'

'సరి సరి. ఇప్పుడే చెప్పానుకదా, కనుక్కోలేనని.'

'పోనీ రెండునిముషాల టైమిస్తాను కనుక్కో చూద్దాం.' ఆ రెండు నిముషాలూ గడవకముందే కళ్యాణి 'ఆఁ మన ప్రయాణాలు ఎక్కడికుంటాయి? ఏ కద్యాయ్ గార్డెన్సుకో, గోల్కొండకో అయి ఉంటుంది' అన్నది కళ్యాణి.

పిల్లలు పుట్టిన తరువాత నగరంలోనే ఉన్న సుందర ప్రదేశాలను సందర్శించటానికి కూడా పెద్దయెత్తున వాళ్ళగురించి ముందునుండే ప్రయాణసన్నాహాలు చేసుకోవటం ఆ దంపతులకు అలవాటే! ఆఖరికి సినిమాకు వెళ్ళాలన్నా ఆ ఉదయంనుండే పెద్దవాడికి అన్నం సరియైన టైముకు తినిపించటం. పిల్లకోసం ఫ్లాస్కులో పాలు నింపుకోవటం మొదలైన యేర్పాట్లన్నిటినీ ఎంతో హడావిడిగాచేస్తుంది కళ్యాణి. అలాటిదే యేదో ప్రయాణానికి భర్త ప్రోగ్రాం వేసి తన అంగీకారం (సవరణలతోసహా)

కోసం వేంచేసి ఉంటాడు ఆనా కొంది కళ్యాణి

...! మొత్తానికి అద్భుత అనిపించేవ్ బోడి గోల్కొండకి ...ద్యాయ్ గార్డె మంకి యువ్వరిజాస్ట్రోయ్ అంతకన్నా మధురమైన ఆహ్లాదకరమైన ప్రయాణమే చెయ్యబోతున్నాం మనం...ఈసారి చాలా పెద్ద ప్రయాణమే.. ఐమీన్ లాంగ్ జర్నీ!'

'ఎక్కడికేమిటి అంతపెద్ద ప్రయాణం? కొంపదీసి వైజాగులో ఉన్న మీ మేనత్త దగ్గరికి కాదు కదా? ఆడకు జబ్బుగా ఉందని ఎవరో చెప్పారు మీ కాలేజీలో

హిస్టరీ లెక్చరర్ చెప్తారన్నారు కదూ?'
అంది గాభరాగా.

కళ్యాణి అలా గాభరా పడ్డానికి కొంత కారణం లేకపోలేదు. సదరు మేనత్తకూతురు సత్యభామను కాంతారావుకిస్తారని మొదట్లో పెద్దవాళ్ళు అనుకున్నారటగాని మధ్యలో యేవో పేచీలు రావటం వల్ల ఆ పెళ్ళి జరగలేదట. ఇప్పటికీ సత్యభామకింకా పెళ్ళి కాలేదు. పైగా బియ్యే కూడా చదువుతోందట. మాఘ్మా మామ్మా మొగుణ్ణి అలాటి చోటుకు ఒంటరిగా పంపటం ఏమాత్రం శ్రేయస్కరం కాదన్న సంగతిని తరతరాలుగా ఆడజాతి రక్తంలో జీర్ణించుకుపోయిన అనూయ, అనుమానం కళ్యాణికి ప్రబోధించినయ్. 'కొన్ని గంటలపాటు కనీసం మానసికంగానైనా ఆయన నాకు దూరమైతే నేను సహించలేను' అనుకుంటుంది కళ్యాణి.

అందుకే భర్త వైజాగ్ వెళ్తాడేమో నన్నభావం ఆమెను భయకంపితురాలిని చేసింది.

'ఛ! ఆవిడదగ్గరకు ఎవరు వెళ్తారిప్పుడు? వాళ్ళకి మాకు పడదుకదా. పైగా సత్యభామ నిజంగా సత్యభామే! దానికి తలపొగరు యింతా అంతా కాదు. నాకంటే ఐదేళ్ళు చిన్నదైనా దానికసలు నేనంటే గౌరవమే లేదు. నేను బియ్యేతప్పినప్పట్నుంచి అది

పిల్లలతో ప్రేమయాత్ర

నన్నెంతగా ఏగతాళిచేసిందో తెలుసా? అందుకే అదంటే వళ్ళు మంట నాకు. ఆ జన్మలో వాళ్ళగడప నేను తొక్కనుగాక తొక్కను' అన్నాడు కాంతారావు.

కళ్యాణి గుండెమీద నుండి పెద్ద బరువు తొలగిపోయినట్లయింది.

ఈసారి ముఖానికి మరింత నవ్వు పులుముకుని 'మరి ఎక్కడికో చెప్పండి!' అనడిగింది ముద్దుగా.

'మనం ప్రేమయాత్రకి, ఐమీన్ హనీమూన్‌కి బయల్దేరుతాం ఈసారి' అన్నాడు.

'హనీమూన్‌కా? గట్టిగా అనకండి ఎవరైనా వింటే నవ్విపోతారు' చిరుకోపం ప్రదర్శించబోయి చటుక్కున నవ్వేసింది కళ్యాణి. 'ఇద్దరు పిల్లల్ని కన్నాక యిప్పుడు మనకేం హనీమూనండీ! హయ్యో రామ!' అంది బుగ్గన చెయ్యేసుకుంటూ.

'పిచ్చి మొహం. ఆదంతేలే ఊరుకో. మనది స్పెషల్ కేసు. అందరూ పెళ్ళైన వెంటనే హనీమూన్‌కి పోతే మనకా అవకాశం లేనందున పిల్లలతో పోదాం. అందులో తప్పేముంది? పిల్లలు పుట్టాక చాలామంది తిరుపతి వెళ్ళి 'తీర్థయాత్ర' చేసొచ్చేమని చెప్పుకుంటారు. మనం ఆ తీర్థయాత్రతోపాటు మరికొన్ని మంచి ప్రదేశాలు కూడా చూసి ప్రేమయాత్ర చేసొచ్చేమని చెప్పుకోవచ్చు. ఎలాగుంది ఐడియా? బ్రహ్మాండంగా లేదూ?' అంటూ కాలేజీలోని అలవాటు ప్రకారం. ప్రశ్నవేసి దానికి సమాధానం కూడా తనే చెప్పుకున్నాడు. ఇంగ్లీషు లెక్చరర్ కాంతారావు.


'ప్రేమయాత్ర' అన్న పదం వినగానే కళ్యాణి శరీరం జలదరించి పోయింది.

ప్రేమ! ప్రేమ! అదేదో పూర్వజన్మలో విన్న పదంలా అనిపిస్తోంది—పెళ్ళై మూడేళ్ళు కాపరంచేసిన కళ్యాణికి.

సంసారం దుఃఖసాగరం కాకపోయినా కనీసం వట్టి సాగరం మాత్రం అవును అని యీ మూడేళ్ళ సాంసారిక జీవితానుభవం చెప్పింది కళ్యాణికి. నిజంగానే సంసారాన్ని సముద్రంలో పోల్చవచ్చు. ఉత్తుంగ తరంగాలతో ఉధృతవేగంతో ప్రవహించే ఆ ప్రవాహంలో ఆవేగం అనుభవం ఉంటాయే తప్ప ఆలోచించటానికి కాని, కనీసం తనకున్నదాన్ని చూసుకుని ఆనందించటానికి కాని అవకాశం ఉండదు—ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్న మనిషికి.

అందుకే 'ప్రేమ' అన్నపదం వినగానే ఎలక్ట్రిక్ షాక్ తగిలినట్లు నిర్ఘాంతపోయి నిల్చుంది కళ్యాణి. భారతీయ చలనచిత్రాల్లో గనుక హీరోకి కాని, హీరోయిన్‌కిగాని మెదడుకు ఓ దెబ్బ తగిలి పూర్వస్మృతిని కోల్పోయి మళ్ళీ దెబ్బ తగలగానే స్మృతి వచ్చినట్లు, వైవాహిక జీవితంలోకి అడుగు పెడుతూనే అదో రకం అయోమయంలో పడిపోయిన కళ్యాణికి, భర్త నోటినుండి 'ప్రేమ' అన్న పదం వెలువడగానే గతస్మృతులన్నీ పిక్చర్లలా తన కళ్ళముందు కదలసాగినయ్.

ఔను—ప్రేమ! అవనానికి అర్థం తనకి తెలిసినంతగా యీ ప్రపంచంలో మరెవ్వరికీ తెలియదేమో! ఆ అనిర్వాచ్యానుభూతిని తనంత గొప్పగా, పరిపూర్ణంగా ఏ వ్యక్తీ అనుభవంలోకి తెచ్చుకోలేదేమో! మనసున్న యువతీ యువకులందరూ మనస్ఫూర్తిగా కోరుకునే ప్రేమ వివాహమే తనది. తను బియ్యే ఫైనలియర్‌లో ఉండగా ఆ సంవత్సరమే యూనివర్సిటీ చదువు ముగించుకుని ఇంగ్లీషు లెక్చరర్‌గా ఆ కాలేజీలో అడుగుపెడుతూనే తన మన



మునికూడా ఆక్రమించుకున్నాడు కాంతారావు. తెలుగుని క్లాసు పాఠాలను చెప్పించుకుంటానని కళ్యాణి అతనిదగ్గరకు వెళ్తే ప్రేమపాఠాలు చెప్పటం మొదలెట్టాడతను. కానీ ఆ పాఠాలకన్న ఎక్కువగా ఆ పాఠాలే జీవితంలో ఉపయోగపడేవి అని గ్రహించిన కళ్యాణి వాటిని శ్రద్ధగా విని. తు. చ. తప్పకుండా తిరిగి అతనికి అప్పజెప్పింది. తత్ఫలితంగా ఆరునెలలు తిరగకుండానే వాళ్ళిద్దరూ దంపతులు కావటం, కళ్యాణి బియేపరీక్షలో తప్పి, చదువుకు స్వస్తి చెప్పటమూ జరిగినయ్.

కాని యేం లాభం? పెళ్ళయి నెలతిరగ్గానే ఆమెకు తను తల్లి కాబోతున్నట్టు తెలిసింది. కలకలలాడుతూ తిరగవలసిన సమయంలో కళ్యాణి వేవిళ్ళతో బాధపడవలసివచ్చింది. ప్రతిరోజూ సినిమాలకు, పిక్నిక్కులకు తిరగవలసిన నవదంపతులకు లేడీ డాక్టరు చుట్టూ తిరగవలసివచ్చింది. విలాస వస్తువులతో అలంకరింపబడవలసిన గృహం మందుసీసాలతో నిండిపోయింది. పుష్పాలతో, సెంట్ల వాసనలతో ఘుమఘుమలాడవలసిన యిల్లు ఘాటైన మందుల వాసనతో వెగటు పుట్టించసాగింది.

ఏనాడైనా మనసుపడి కాంతారావు మల్లెపూలు తెస్తే ఆ వాసన చూస్తూనే వాంతి చేసుకునేది కళ్యాణి. ఆ సమయంలో ఎలాటి వాసనా భరించలేదుట ఆమె.

పెళ్ళయి రెండునెలలు నిండకుండానే తమ యింటోకి వచ్చిన యీ దారుణమైన మార్పును చూసి గుండె బేజారెత్తిపోయింది కాంతారావుకి. దానికి తగ్గట్టు కళ్యాణి భర్తను కనీసం దగ్గరకు కూడా జేరనిచ్చేది కాదు. ఆ సమయంలో ఆమెకు మల్లెల వాసనే కాదు, 'మగ' వాసన కూడా గిట్టదుట!

ఈ వైపరీత్యానికి తట్టుకోవటం చాలా కష్టమే అయింది కాంతారావుకి. దాంపత్య జీవితం అసిధారావ్రతమంటే యేమిటో అనుకునేవాడు తనెంతో. పెళ్ళికి ముందు నవదంపతులనగానే సినిమాల్లోలా డ్యూయెట్లు పాడుకుంటూ ఊటీ, సిమ్లా మొదలైన అందమైన ప్రదేశాల్లో ఉద్యానవనాల్లో, చందమామను చూసుకుంటూ

పిల్లలతో ప్రేమయాత్ర

కాలం గడుపుతూంటారని అనుకునేవాడు' అంతకాలి పెళ్ళి యొక్క పరిణామాలు యింత దారుణంగా ఉంటాయని అతను కలలో కూడా ఊహించలేదు. అందునా ప్రేమ పెళ్ళి చేసుకునే యువతీ యువకులకు కూడా ఇలా పాట్లు తప్పవని తెలిసేసరికి మరింత కుంగిపోయాడు కాంతారావు.

ఏవో చాలవన్నట్లు కళ్యాణి కడుపుతో ఉన్న దగ్గరనుండి భర్త మీద చీటికీ మాటికీ చిరాకుపడటం మొదలెట్టింది. అదేమిటని అడిగితే 'సమయంలో ఎందుకో నాకు పిచ్చి కోపం వస్తోంది. ఇంకా చెప్పాలంటే ఎలాగోలా మీ తప్పు పెట్టుకుని ఆ చిరాకు తీర్చుకోవాలనిపిస్తుంది... ఎందుకిలా అవుతోందో నాకే తెలియటంలేదు. నా శారీరక స్థితితోపాటు మానసిక స్థితి కూడా ఇలా మారిపోయింది. ఇలా చెప్తే మీ కర్థం కాదు. అనుభవించేవాళ్ళకే అర్థమవుతుంది నా స్థితి' అనేది.

ఈ విషయాన్ని గురించి ఓసారి కళ్యాణికి తెలియకుండా తన డాక్టర్ ఫ్రెండు నడిగితే అతను నవ్వి, 'శరీరంలో కాల్షియం తక్కువైతే మనిషిలో పిరికితనం, చిరాకు మొదలైన లక్షణాలు బయల్దేరుతాయ్. సాధారణంగా గర్భిణీ స్త్రీలలో చాలామందికి యీ కాల్షియం తక్కువవటంవల్ల చిరాకు, చిన్న విషయాలకు కూడా ఉద్రేకపడటం జరుగుతుంది' అని చెప్పాడు.

అదంతా విన్నాక కాంతారావుకి పెళ్ళిచేసుకుని పిల్లల తండ్రి అయిన మగవాడికి జనరల్ నాలెడ్జి బ్రహ్మాండంగా పెరిగిపోతుందనటంలో సందేహం లేదనిపించింది. విజ్ఞానం పెరగటంతో, మనిషికి జీవితం మీద విరక్తి పుట్టటం కూడా సహజమే!

అందువల్ల వైవాహిక జీవితంలో తాను పొందలేపోతున్న సుఖాల తాలూకు బాధాకరమైన స్మృతులను మర్చిపోయే నిమిత్తం వైరాగ్యధోరణి నలవరచుకో దలచుకున్నాడు కాంతారావు:

ఆ తొమ్మిది నెలల నరకం వదిలాక బురదలోనుండి పుట్టుకొచ్చిన కమలపుష్పంలా, చీకటిని చీల్చుకుంటూ వచ్చిన వెలుగు కిరణంలా పుట్టాడు బాబిగాడు, వాడు పుట్టిన మరో రెండు నెలలవరకు శరీరపు వాసనలు, బాలింత మందులు మొదలైనవాటిని భరించటం బాధాకరమనిపించినా, కొంతలో కొంత తమ కుటుంబంలోకి కొత్తగా ప్రవేశించిన ఆ బంగారు తునకను చూసి తమ బాధను కొంతవరకు మర్చిపోగలిగేవారు ఆ దంపతులు.

క్రమంగా ఆ యింట్లో మళ్ళీ దైన్యం రాసాగింది. అనంతం వచ్చి ఓ ఆక్రమించింది. నవ్వుల పకపక లాగిపోయినయ్. గులాబీలు విరగబూయటం మానినయ్. నక్షత్రాలు జలజలమని రాలినయ్. నవ్వుల పాలు పోగినయ్. చదరూను జోరు ఎక్కువైంది. వెన్నెల కాయటం మానేసి యీ లేదు, గంతులు వేసినయ్. పక్షుల కిలకిల మంటూ నవ్వినయ్. వసంత విలాసాల మధురానంద డోలికలలో ఊగిపోయింది.

అంతే... ఆ నాడు నెలల మధుర స్వప్నం గాటే కరిగిపోయింది. వీనుల విందుగా వినవస్తున్న సంగీతం ఉన్నట్టుండి ఆగిపోయింది. సమస్త ప్రకృతి స్తంభించిపోయింది.

బాబిగాడికి ఐదు నెలలు నిండుతూండగానే కళ్యాణికి మళ్ళీ నెలతప్పింది. ఆ విషయం తెలియగానే కళ్యాణి, కాంతారావూ చేష్టలుడిగి కూర్చున్నారు. ఇంతకుముందు తామనుభవించిన ఆ మూడు నెలల మధురానుభవమూ వచ్చి అబద్ధంగా, అంతకు క్రితం ఒక ఏడాదిపాటు తాము చవిచూసిన నరకమే నిత్యసత్యంగా తోచింది ఆ క్షణంలో వాళ్ళిద్దరికీ. ఇక చేసేదిలేక జీవిత సంగ్రామాన్ని నిర్లిప్తంగా ఎదుర్కోవటం తప్ప గత్యంతరం లేదని గుండె రాయి చేసుకున్నారు వాళ్ళిద్దరూ.

(ఇంకా ఉంది)

వారఫలం

19.11.1971 శుక్రవారం మొదలు
25.11.1971 గురువారం వరకు

మేషం: కొన్ని వ్యవహారాల్లో శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

వృషభం: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో తిరిగి అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

మిథునం: వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులకు గురి కాగలరు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం: వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

సింహం: ఆదాయం కంటే ఖర్చు అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో ఋణదాతల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— దైవకార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య: వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల: మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుసు కొంటారు.

వృశ్చికం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

ధనుస్సు: నమ్మిన వారివల్ల యిబ్బంది కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం: వ్యాపారంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. వారం మధ్యలో అధికవ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.


కుంభం: అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగు తుంది. బంధు మిత్రులను కలుసు కొంటారు.

మీనం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్





[illegible] ణాలతో తెలుగు రంగుల హైళ్ళతో పెళ్ళి పందిరి కళకళలాడుతోంది. పురోహితుడి హెచ్చరికతో ఒక్కసారిగా బాజాలు మారు మోగాయి. 'సీతారాముల కళ్యాణము చూతమురారండి' బాండ్ మేళం వాళ్ళు చక్కగా వాయిస్తున్నారు. పది మంది పెద్దల ఆశీర్వాదం అయ్యాక మంగళ సూత్రాన్ని శ్యామల మెడలో బంధించాడు శ్రీధర్. ఒక్క మంగళసూత్రం కడితే కోటి మంగళసూత్రాలు సంతోషిస్తాయిట.

తల్లిని మించిన అందం శ్యామలది. కోల మొహం. విశాలమైన కళ్ళు, కోటేరు లాంటి ముక్కు, నవ్వితే సొట్టలు పడే బుగ్గలు చాలా అందంగా వుంటుంది. సిగ్గుతో ఎరుపెక్కిన కళ్ళు, కందిన బుగ్గలు, కల్యాణపు బొట్టు, బుగ్గన చుక్క మరింత అందాన్నిచ్చాయి. చూపు మరల్చుకోలేక పోతున్నారు. పెండ్లి బొమ్మలాగుంది. సీతలాంటి శ్యామలని చూస్తూ మైమరచిపోతూ అనుకున్నాడు వరుడు శ్రీధర్.

బరువుగా నిట్టూర్చింది వైదేహి. తన బాధ్యత నెరవేరింది. ఈ శుభ సమయంలో రామం నువ్వు బ్రతికి వుంటే... ఆ ఒక్కటే లోటు శ్యామలకి... మన శ్యామలకి గుర్తుగా నేను చేసిన ఈ పెళ్ళి నువ్వు పరలోకంలో నుంచే చూసావో... కళ్ళ నిండా నీళ్ళు నిండుకున్నాయి. నిజమైనా చూస్తే? ఈ శుభ సమయంలో కన్నీళ్ళు... ఉలిక్కి పడింది. చుట్టూ చూస్తూ కళ్ళు తుడుచుకుంది. ఏదో చెప్పలేని మూగవేదన... రామం కళ్ళ ముందు కదిలింది. గతం కన్నుముందు హృదయాన్ని కోస్తూంటే గతంలోకి జారిపోయింది వైదేహి.

కన్నీళ్ళు ఉత్తరాన్ని తడిపేస్తున్నాయి. రామం కళ్ళముందు కదిలింది. కళ్ళు తుడుచుకుని ఉత్తరాన్ని మరోసారి చదివింది వైదేహి.

నీ ఉత్తరాలు అందుతూనే వున్నాయి. కానీ జవాబు రాయాలనిపించలేదు. అయినా ఏం రాయను? జీవితాన్ని అందంగా, సుఖ రంగా ఊహించుకుని తియ్యని కలలు కంటున్న నా కన్నె జీవితంలో ఏనాడైతే రాజా అడుగు పెట్టాడో, ఆనాడే నా బ్రతుకు ముక్కలైంది. తొలిరాత్రిలోనే అతనిలోని నాకు అసహ్యం వేసిందని నీతో

అన్నాను. గుర్తుందా? మూడు ముళ్ళు వేసినందుకు భర్తగా గౌరవించాను. ఆ తర్వాత నా సర్వస్వం అర్పించాను. స్త్రీకి భర్తే సర్వస్వం. నేనే మారాను. అందరి ప్రోత్సాహంతో నాలో ఆశలు చిగురించాయి. రాజాని అపార్థం చేసుకున్నాను. అనుకున్నాను. తొలిరాత్రి నా ఆశలు, జీవితం కలలు నేను కోరుకున్న కోరికలు అన్నీ పేక మేడలా కూల్చేసారు. నేను పురుషుడిని, మగ మహారాజుని. నువ్వు ఆడదానివి. నా భార్యవి నాకు నీతులు చెప్పడానికి కాదు నిన్ను పెళ్ళి చేసుకుంటా. నా దారి నాది, నీ దారి నీది. చెప్పు క్రింద తేలులా పడి వుండు. భరించరాని వాసన. నీరు కారిపోయాను. భగవాన్ నాకు లభించింది ఏమిటి? కాళ్ళు పట్టుకుని ఏడ్చాను. ఛీ— విదిలించి కొట్టాడు. ఆ రోజు నాకు గుర్తుగా మిగిలింది ఏమిటో తెలుసా? నా కళ్ళల్లో నీరు తిరిగేట్టు కొట్టిన నోటికి రాని తిట్లు తిట్టి, విరగబడి హాయిగా నవ్విన నవ్వు. ఎంత కోపిష్ఠివారైనా నాన్నచేత దెబ్బలు తినలేదు నేను. దురదృష్టవంతులలో కొందరికి గడచిన మధుర స్మృతులని తలుచుకుని ఆ క్షణాలలోనైనా తృప్తిగా సంతోషపడే అవకాశాన్ని ఇస్తాడు భగవంతుడు. అంతకన్నా నిర్భాగ్యురాలిని నేను. పుట్టినప్పుడే తల్లిని మింగానని నాన్నగారికి కోపం. సరే సవతి తల్లి ఆదరణ నీకు తెలియంది కాదు. ఇంక నేను ఎవరి ప్రేమ ఆశించను? ఏ మధురస్మృతి నాకు మిగిలింది? ఎన్ని రాస్తే నా ఉత్తరం పూర్తవుతుంది? చెప్పుకుని గుండెల్లో బరువుని దింపుకునేందుకు నువ్వున్నావు. అదే చాలు. నీ భర్తకి నా నమస్కారములందజేయి. వెంటనే ఉత్తరం రాయి. నా గొడవలు రాసి నిన్ను బాధ పెడుతున్నానేమో. ఏం జరిగినా నీకు రాయాలనిపిస్తుంది. మరి వుంటాను.

నీ

'రామం'

'రామం'...గుండెలు ఎవరో పిండుతున్న బాధ మనస్సు చీకాకుతో నిండిపోయింది. రాజా కళ్ళముందు కదిలాడు. 'వీడుకో అతన్ని తలుస్తుంటే నాకు అసహ్యం వేస్తోంది. వెర్రిగా చూస్తున్నాడు. నాకు ఈ పెళ్ళి ఇష్టంలేదు' కళ్ళు తుడుచుకుంటూ అంది రామం.

'చూడు రామం అంతా నీ భ్రమ. రాజాకి ఏం తక్కువ? చదువూ అందం అన్నీ వున్నాయి. అతనికంటే మంచి సంబంధం తీసుకురారు మీ నాన్న. మీ పిన్నికి కోపంవస్తే ఏ రెండో పెళ్ళివాడికో ఇవ్వడానికి వెనకాడదు. నా మాట విని పెళ్ళికి రామాన్ని ఒప్పించింది తనే. బాధగా కళ్ళు మూసుకుంది. గొంతులో బాధ వుండలు చుట్టుకుపోతోంది. టేబిల్‌మీద తల ఆన్చి నిశ్శబ్దంగా ఏడుస్తూ వుండిపోయింది వైదేహి.

'చూడు వైదేహి! చిన్నపిల్లలా అలా కంటనీరు పెడితే ప్రయోజనం ఏముంది? లేచి మొహం కడుక్కోరా. మంచి పిక్చర్ వుంది. వెడదాం రా!' తలమీద చెయ్యివేసి మరోచేత్తో కళ్ళనీళ్ళు తుడుస్తూ ఓదార్పుగా అన్నాడు శేఖర్.

'క్షమించండి. నా మనస్సు బాగోలేదు. ఇవాళ్టికి నన్ను వదిలేయండి.'

రామం అంటే నీకు యెంత ఇదో నాకు తెలుసు. మీ స్నేహాన్ని తలుచుకుంటే నాకే ఈర్ష్యగా వుంటుంది. కానీ ఒక్కమాట విను. రాజాకి గర్వం హెచ్చు. సకల గుణాభిరాముడు. మనం బాధపడి చేసేదేంలేదు. రాజాలో ఎప్పటికైనా మార్పు రావాలి దానికోసం ఎదురు చూడాలి మనం. అంతే. ఎవరి అదృష్టానికి ఎవరు కర్తలు? ఎవరి బ్రతుకులు వాళ్ళవి. అంతే. అందం, గుణం అన్నీ వుండి ఆ రాక్షసుడి చేతిలో కీలుబొమ్మ అయింది. లే నా మాట విని వెడదాం రా.

అయిష్టంగానే లేచింది. ఎర్రటి వెంకటగిరి జరీచీర. అదేరంగు జాకెట్టు. తలనిండా కనకాంబరాలు మెడలో ఎర్ర రాళ్ళ నెక్లెస్. చెవులకి ఎర్ర రాళ్ళ జూకాలు తెల్లగా అందంగా వున్న వైదేహికి ఆ అలంకరణ మరింత అందాన్నిచ్చింది. అద్దంలో ప్రతిబింబాన్ని చూసుకుని తృప్తిగా నవ్వుకుంది.

'కళ్ళు చెదిరే ఈ అందాలరాశి అందాన్ని చూస్తూ [illegible] మరల్చుకోలేరు ఎవరూ. అప్పుడే ఉదయిస్తున్న రక్తారుణ బింబంలా వున్నావు. నీ అందాన్ని చూస్తే నాకే మతి పోతోంది. దిష్టి తగులుతుందేమో.' చిలిపిగా నవ్వుతూ అన్నాడు.

'చాలించండి. మరీ — అంత పొగడ్తలు పనికిరావు. మీ పొగడ్తలకి నేను పొంగిపోను' చిన్నగా నవ్వింది.

ఆ నవ్వు...ఆ నవ్వులో ఎంత వశీకరణ శక్తివుందో. ఆ చిరునవ్వుతో ఏదైనా జయించగలదేమో. దానికి ముగ్ధుడయ్యాడు తను. 'పెళ్ళిచేసుకుంటే వైదేహినే చేసుకుంటాను మీకు కావలసింది డబ్బు—నా సుఖం అక్కరలేనిపక్షంలో మీ ఇష్టం ఏ పిల్లనైనా కట్టబెట్టండి' మారుమాట చెప్పలేక ఇష్టంలేకపోయినా పెళ్ళికి ఒప్పుకున్నారు. వైదేహి తన భార్య అయింది. ఆ అందాలరాశి తన భార్య. ఎంతో గర్వంతో పొంగిపోయాడు. తన ప్రేమలో ముంచెత్తి ఆమె తన సర్వస్వం తనకి అర్పించి తన జీవితాన్ని స్వర్గతుల్యం చేస్తున్న వైదేహి అంటే ప్రాణం తనకి. అందంగావున్న ఆ కళ్ళల్లో కన్నీరు చోటుచేసుకుంటే విలవిలలాడిపోతాడు తను. వైదేహి ఎప్పుడూ నవ్వుతూవుంటుంది. దానికి తనూ బాధ్యుడే. రామం అందంగా వుంటుంది. ఆ కళ్ళల్లో చెప్పలేని ఆకర్షణ. కానీ ఆ శక్తిని కూడా కోల్పోతున్నాయి ఆ కళ్ళు. నిరంతరం వర్షిస్తున్నా ఆ కన్నీరు తుడిచే నాథుడు లేడు. ఆలోచిస్తున్నాడు శేఖర్.

'సుగుణా, రామం నేనూ ఒక్కక్షణం వదిలివుండే వాళ్ళంకాదు. రామం జీవితం ఇలా అయింది. సుగుణ మధ్యతరగతి కుటుంబానికి చెందింది. ఎప్పుడూ వంట ఇల్లూ సంసారం. దానితోటే సరిపోయింది. దానికి ఏ సమస్యలేదు. మిగిలింది నేను. నేను నిజంగా చాలా అదృష్టవంతురాలిని. మళ్ళీ పూలు పూజచేసాను. జన్మజన్మలకి మీరే నా భర్త' శేఖర్ పాదాలమీద వాలిపోతూ అంది.

ఆ కళ్ళలో కోటి మెరుపుల్లాంటి కాంతి. చలించిపోయాడు క్షణం. హృదయం ఉప్పొంగిపోయింది.

'లే వైదేహీ— రచయిత్రివి. అందం చదువూ అన్నీవున్న నీలాంటి భార్య దొరకడం నా పూర్వజన్మ సుకృతం ...' రెండు చేతుల్లోనూ బంధించి ప్రేమగా తల నిమురుతూ అన్నాడు.

'చాలు నాకీ అదృష్టం చాలు. ఈ క్షణం ఇలాగే ఉండిపోనీ భగవాన్' మనస్సులోనే ప్రార్థించింది.

విధి నిర్ణయం

కాలచక్రంలో రోజులు, నెలలు సంవత్సరాలు దొర్లిపోయాయి. రాధం ఉత్తరాలలో మార్పులేదు. నెలకో ఉత్తరం మాత్రమే వస్తోంది ఆ రోజు మాత్రం మనస్సు దిగులుతో ఎలాగో అయిపోతుంది. మర్నాటినుండీ మామూలే రామం సంసారం సాగుపడుతుంది. అందం చదువూ అన్నీ వున్న రాజాలో ఏనాటికైనా మార్పు వస్తుంది. ఆ ధైర్యం తనకి వుంది. ఆరోజు ఉత్తరం వచ్చింది.

'వైదేహీ',

బాబుకి అప్పుడే నాలుగు సంవత్సరాలు నిండాయి. ఇన్నాళ్ళు నీకావిషయం రాయనందుకు క్షమించు. మొగపిల్లవాడు పోయింది. ఆ భయంతో నేను నీవ్వాళికీ రాయలేదు. బాబు పుట్టాక ఆయన మారతారు. కన్నకొడుకు రక్తంలో రక్తం పంచుకు పుట్టిన బిడ్డని ఆదరించి, లాలించి, ఆ ప్రేమలోపడి ఆయన అలవాటని మాని. ఒక్కసారైనా నామాట వింటారనే నా ఆశ తల క్రిందులైంది. మూడేళ్ళ బాబు తల్లి కళ్ళలో కన్నీళ్ళు చూడలేక అలిగిపోతాడు. తల్లి బాధపడ్తుంటే ఆ పసి హృదయం బాధతో కొట్టుకుపోతుంది. నాన్నకొట్టారా! నాన్న మంచివారు కాదమ్మా. నాన్నని జేజికొడతాడు. నువ్వు ఏడవకమ్మా తన చిన్నిచేతులతో నా కన్నీరు తుడుస్తాడు. నన్ను ఓదారుస్తాడు. వాడికి అమ్మ అంటే ప్రాణం. ఒక్క నిమిషం నేను కనపడకపోతే తల్లడిల్లి పోతాడు. ఇలా రాయడానికి నాకెంత సంతోషంగావుందో తెలుసా వైదేహీ. ఇన్నాళ్ళకికాదు ఇన్ని ఏళ్ళకి నన్ను ప్రేమించే పసివాడు, కోసం అలమటించే బిడ్డడు. చాలు నాకు ఈ తృప్తి చాలు. జీవితంలో లభించిన ఈ ఒక్క అదృష్టం చాలు. భగవంతుడు నాకు ఇచ్చిన వరం వాడువున్నాడు వైదేహీ. 'అమ్మా నువ్వు అన్నం తినకపోతే నేనూ అన్నం తినను' అని అలిగి కూర్చుంటాడు. అప్పుడు వాడి కళ్ళల్లోని ఆ ప్రేమని చూస్తే అర్థం అవుతుంది వాడి ప్రేమ. ఇన్నాళ్ళు నేను జీవచ్ఛవంలా బ్రతికాను. ఇప్పుడు వాడికోసం చిన్నారి బాబుకోసం బ్రతకాలి బతుకూ ఆశలు కోరికలు అన్నీ నీకు. ఒక్కసారి నా బాబుని చూద్దువు గాని చూసుకుని రా. ఇంకేం రాయను. మరి వుంటా.

నీ

'రాధం'

చెమ్మగిలిన కళ్ళని తుడుచుకుంటూ బరువుగా నిట్టూర్చింది. ఒక్కసారి వెళ్ళాలి. రామాన్ని చూడాలి. పంపించడానికి వప్పుకోరు 'చిన్నపిల్లడిలా కొంగు పట్టుకు తిరుగుతాడు మీ ఆయన. నిక్కడికి పంపించడు. మాపోరు పడలేక పంపించినా వారం తిరగకుండానే ఉత్తరం. రాకపోతే టెలిగ్రాం — అదీ లేకపోతే తనే రావడం అబ్బ! వింత అదృష్టవంతు రాలివే! అక్కాగార్లూ అన్నయ్యలు వెక్కిరించేవారు. ఇప్పుడు వప్పుకుంటారా? ఎలాగైనా వప్పించి వెళ్ళితీరాలి. పట్టుదలగా అనుకుంది.

నువ్వు అంతగా కాదూ గూడదు నేను వెళ్ళాలి అని పట్టుబట్టావు కాబట్టి ఇష్టం లేకపోయినా పంపిస్తున్నాను జాగ్రత్త. రాజా మంచివాడుకాదు. రెండోది వారం తిరక్కుండా నువ్వు బయల్దేరి రావాలి. లేకపోతే ఆ సంగతి నీకు తెలుసుగా— నొక్కినొక్కి చెప్పి మరీ పంపిస్తున్న భర్త మాటలకి తల వూపింది వైదేహి.

వైదేహీ .. గట్టిగా కౌగిలించుకుంది రామం ఆ కళ్ళల్లో చెప్పలేని సందేశాలు పట్టరాని సంతోషం.

> ## డాగరల్స్
>
> మ్యూజిక్ కూ మేజిక్కూ భేదం
> బోలెడంత వుంది నేస్తం!
> మ్యూజిక్ గాయకుని విన్యాసం
> మేజిక్ నాయకుని ఉపన్యాసం.
>
> కడు ప్రమాదస్థితిలో వున్నానంటూ ఒక రోగి
> కబురు చేశాడు నాటకాలరాయుడైన డాక్టరు గారికి.
> అర్ధరాత్రి 'సతీ సావిత్రి'లోయముడుగా నటిస్తున్న డాక్టరు అది విని
> ఆవశంగా రోగిని చూడ్డానికొచ్చారు, వేషం అలాగే వుంచేసుకుని.
>
> —పణతుల రామచంద్రయ్య.

తెలగా సన్నగా పాలిపోయి వుంది. కళ్ళ క్రింద నల్లటి చారలు, లోతుకుపోయిన కళ్ళు ముడతలుపడిన నుదురు. నెరిసిన జుట్టూ అందానికి మారుపేరు రామం. రామం నువ్వేనా? వైదేహి కళ్ళల్లో నీరు తిరుగుతుంటే గద్గదికంగా అంది


'బాబూ లేవరా అత్తవచ్చిందిరా' పసివాడిని లేపి కూర్చోబెట్టింది. ఒకటే హడావుడి మొదటినుండీ అంతే ముందూ వెనకా చూసేదికాదు ఇల్లు చిన్నదే అయినా అందంగావుంది. ఎక్కడి సామాను అక్కడ సర్ది నీట్గా పొందికగా వుంచింది.

'రామం నీ స్నేహితురాలిని పరిచయం చెయ్యలేదేం!' అనవసరంగా వెకిలిగా నవ్వుతున్న రాజాని చూసి నిర్ఘాంత పోయింది. ఏనాడుగా రామంతోని మచ్చటపిల్లి యెరగరు అసలు ప్రేమ అనేది ఆ మనిషిలో వుందా అనిపిస్తుంది. ఒకనాటి రామం రాసిన ఉత్తరం కళ్ళముందు కదిలింది.

ఉన్నవారంలోనూ రాజా వెకిలి చేష్టలు, అతిగా వాగడం అతిచొరవా, రాముకు తిరగడం. రాజా అంటే ఒకప్పటి గౌరవం పోయి ఆస్థానంలో అసహ్యం పేరుకుంది. ప్రతి మగవాళ్ళూ ఇలావుంటే లోకంలో స్త్రీలంతా ఏమైపోయేవారో నిట్టూర్చింది బాధగా వైదేహి.

పురుషుల మనస్సులు క్షణం చిత్తం చంచలం. భార్య అందంగా అలంకరించుకుని భర్త రాకకోసం ఎదురు చూడడం తప్పా? శీలం పురుషులకీ స్త్రీలకీ వెలలేని సంపద ఒక్క స్త్రీకే ప్రత్యేకించి శీలం కావాలను కోవడం అవివేకం. 'భోగం దానిలా వీధిలో నిల్చోకపోతేనేం. లోపలికిరామ్మా వెధవపోజులు కొడ్తావు ..'ఆయనది నోరేనా దానికి హద్దులేదు. అందానికి అందం చదువూ అన్నీవున్న రాజాలో సంస్కారం లేదు. ఆ హృదయంలో కల్మషం పేరుకుపోయిందా. రాజాది అంత సంకుచిత స్వభావమా అని నువ్వు అడిగితే జవాబు చెప్పలేను? భార్య పవిత్రంగా ఉండాలనుకునే మగవాళ్ళు వాళ్ళు మాత్రం ఎందుకు పవిత్రంగా వుండరో నాకు అర్థం కాదు. ఆడదాన్ని చూస్తే చాలు వింత చూపు అయినావారే ఆయనకి ఒళ్ళు తెలియదు. తెగనాడుతూ సందు దొరకుతుందా అని చూస్తారు. వసమనిషితో సరసాలు. వాటిని

కలిసి పయనించటం లాభదాయకం!



మీరు ఒక గుంపుగా ప్రయాణం చేస్తే ఎయిర్-ఇండియా వారి ఎఫినిటీ గ్రూప్ స్కీము క్రింద తక్కువ, చాలా తక్కువ చార్జీలు చెల్లించవలసి ఉండును.

ఎటువంటి గుంపులు ఇందుకు అర్హులు ?

మీ గుంపులో కనీసం 15 మంది సభ్యులైనా ఉండాలి. మరింతా కనీసం 6 మాసాల పాటైనా ఒకే స్కూలు/కాలేజి, ఇన్‌స్టిట్యూట్, ఫర్మ్, క్లబ్, సొసైటీ, కార్పొరేషన్, అసోసియేషన్ లేక సమాఖ్యకు చెందినవారై ఉండాలి

ఎటువంటి ప్రయోజనానికి ?

ఒక కాన్ఫరెన్స్ లేక కన్వెన్షన్‌కు హాజరవ్వటానికి గాని లేక కులాసా కోసం గాని మీరు ప్రయాణం చెయ్యదలచినట్లైతే మీకు తగ్గింపు సదుపాయం లభించగలదు. ఎయిర్—ఇండియా మీ గుంపులో భాగముగా మీ భార్య/భర్త మరియు పిల్లలను కూడా చేర్చటానికి అంగీకరించగలదు. నిజంగా మీరు ఎంతో డబ్బు—కొన్ని సెక్టర్లలో ఒక్కొక్క చార్జీ మీద రు. 2000 లకు పైగా—ఆదా చేసుకోగల్గుతారు.

జిఐటిని గురించి మీ ట్రావెల్ ఏజెంటును సంప్రదించండి. గ్రూప్ ఇంక్లూసివ్ టూర్ స్కీము క్రింద కలిసి ప్రయాణం చేసే 10 మంది గల గుంపుకు విమాన చార్జీలలో, హోటల్ బుక్కింగులలో, వివిధ ప్రదేశాలను చూడటానికి ఏర్పాటుచేసిన టూర్లలో తక్కువ రేట్ల ప్రయోజనం మీకు లభిస్తుంది. మీ ట్రావెల్ ఏజెంటు 21-రోజుల యూరపు పర్యటనను కేవలం రు. 5,600లకు మాత్రమే ఏర్పాటుచేయగలడు.

మీ స్థానిక ఎయిర్-ఇండియా ఆఫీసు లేక మీ ట్రావెల్ ఏజెంటును పూర్తి వివరాలకై సంప్రదించండి. కలిసి ప్రయాణం చేయటం ఎంతో లాభదాయకమని మీరు తెలుసుకోగల్గుతారు.

ఎయిర్-ఇండియా

మిమ్మల్ని ప్రేమించే ఎయిర్‌లైన్

విధి నిర్ణయం

దానితో వేళాకోళం: ఆయనకి అడ్డు లేదు. భార్యగా ఏ స్త్రీ భరిస్తుందంటావు? రాజాలో ఒక్క మంచిగుణం మచ్చుకి ఒక్కటి లేదు (తాగుడు, పేకాట మొదలైనవి ఒక్క దొంగతనం తప్ప అన్ని వ్యసనాలూ వున్నాయి. ఎన్నని వ్రాయను. ఏ భార్యా భర్తలా వీధిన పెట్టుకోదు కాని నా క్షోభ ఎవరితో చెప్పుకోను. ఒక్కటి నిజం. నా అనుభవం మీద చెప్తున్నాను. ప్రేమ పక్కనే ద్వేషం వుంది. నా భర్తని నేను మొదట్లో ప్రేమించలేదు. అది తెలిసీ తెలియని వయస్సు. విరిగీ విరగని మనస్సు. నన్ను నేను తెలుసుకున్నాక, లోకాన్ని చూశాక నా భర్తని గౌరవించడం ప్రేమించడం మొదలుపెట్టేను. నా సర్వస్వం అర్పించాను. ప్రేమించాను. ఆరాధించాను. ఒకప్పుడు. కానీ ఇప్పుడు...ఇప్పుడు ఆయనంటె నాకు అసహ్యం. విచిత్రంగా వుంది కదూ. ఏ భార్యా భర్తని ద్వేషించదు. నాలా అసహ్యించుకోదు. కాని నా మనసు విరిగి ముక్కలైంది వైదేహి. ఆయన ప్రవర్తనలతో నా దేహం, మనస్సు చితికిపోయాయి. ఎంతగా ప్రేమిస్తుందో స్త్రీ, అంతగానూ ద్వేషిస్తుందట. నా పట్ల అది నిజం అయింది.' కళ్ళ నీళ్ళు కారుస్తోంది రామం.

తన భర్త నిజాయితీ మీద నమ్మకం లేక, పరాయి స్త్రీల వెంట అతను పడకుండా, పరాయి స్త్రీలతో హాస్యాలు చేసే భర్తని అనుక్షణం గమనిస్తూ, భర్త ప్రవర్తనకి లోలోపలే బాధపడుతూ, తన కంటిని దాటకుండా భర్తని నో కంట గమనించే స్త్రీలు... ఛ... రామంలాంటి స్త్రీలు ఇంకా యెంతమందో దేశం మీద ... పగవాళ్ళకే వద్దు అలాంటి దురవస్థలు. పదిమందితో కాదు వందమంది ఆడాళ్ళతో తిరిగి తన భర్త సౌశీల్యం, తన భర్త నిజాయితీ మీద ఆ భార్యకి నమ్మకం, ధైర్యం వుండాలి. తన భర్త హృదయసామ్రాజ్యానికి తనే మహారాణి! తన భర్త యెప్పుడూ తన కనుసన్నలలో మెలగాలి. ప్రతీ స్త్రీ కోరుకునే కోరిక అది. కాని అది తీరేది కొందరికే, అదృష్టవంతులు వాళ్ళు. జీవితం వడ్డించిన విస్తరిలాంటిదట. ఏంవిటో విరక్తిగా నవ్వుకుంటూ అనుకుంది వైదేహి.

'వైదేహీ! నాకు నువ్వూ, బాబు తప్ప వేరే ఆప్తులు లేరు. ఉత్తరం మాత్రం వ్రాయి. నన్ను మర్చిపోకు.' కళ్ళనీళ్ళతో సాగనంపుతూ అంది రామం.


కాలగర్భంలో పదిహేను సంవత్సరాలు కలిసిపోయాయి. రెండు మూడు సంవత్సరాలవరకూ రామం ఉత్తరాలు రాసింది. బాబు పుట్టాడు. శ్రీధర్ అని పేరు పెట్టాం. ఒక్కసారి వీలు చూసుకుని రా అని రాసినదానికి జవాబు మూడు నెలల తర్వాత వచ్చింది. ఇప్పట్లో రానేనని. చాలా సంతోషించానని మాత్రం రాసింది. అంతే ఆదే ఆఖరి ఉత్తరం. ఆ తర్వాత పాప బారసాలకి రమ్మని రాసిన ఉత్తరం తిరిగి వచ్చింది. శ్రీధర్‌కి పన్నెండు సంవత్సరాలు రవికి తొమ్మిది. ఒక్కసారి రామాన్ని చూస్తే. ఎక్కడుందో బాధగా నిట్టూర్చింది వైదేహి.

'పోస్ట్' అన్న కేకకి ఉలిక్కిపడింది. సామాన్యంగా తనకి యెవరూ ఉత్తరాలు రాయరు రామం తప్ప. నిజంగా అది రామం రాసిందే అయితే యెంత బాగుండును! ఉత్తరం అందుకుంది. రామం రాసిందే. ఆత్రంగా విప్పింది. గుండెనిండా చెప్పలేని సంతోషం.

'వైదేహి,'

ఈ స్నేహితురాలు ఇన్నాళ్ళకి నీకు జ్ఞాపకం వచ్చిందా అని నిష్ఠూరంగా అనుకుంటున్నావా, మన స్నేహాన్ని మర్చిపోయావా? ఈ పన్నెండు సంవత్సరాలు ఉత్తరం అయినా రాయకుండా యెలా వుండగలిగావు? అనే నీ ప్రశ్నలకి సమాధానం చెప్పలేను. మనసూ, మనిషీ అన్నీ బండబారిపోయాయి. మనుష్యులూ మమతలూ ఈ ప్రపంచంలో ఏవీ లేవు. అన్నీ మనం కల్పించుకున్నవే. గుండె రాయి చేసుకుని ఎవరికి ఎవరూ లేరు. ఎవరూ నాకు లేరు అనుకుని ఇన్నాళ్ళు బతికితే బాగుండేది.

జ్ఞానం మొదట్లో లేకపోయింది. జీవితంలో ఏ సుఖం అనుభవించాను? నా తల పండిపోయింది. నుదుటి మీద అనుభవాల గుర్తులు మిగిలిపోయాయి. భర్త సాన్నిధ్యంలో ఎన్ని కష్టాలు అనుభవించినా భర్త నలుగురిలో చితకబాదినా కోసం అయ్యో పాపం అనే సానుభూతి చూపని లోకం అదే భర్త పరిత్యజించిన స్త్రీని ఎన్ని ఆడిపోసుకుందో మాటలు కావు అవి బాకులు. వినలేక చెవులు పగిలిపోయాయి. రాజా చేతికి అందిన డబ్బుతో పరారీ అయ్యాడు. నా గుండెలు పగిలిపోలేదు. ఆయన వస్తారనే ఆశతో ఎదురు చూసి విసిగిపోయాను. ఆశ అనేది ఎంత చెడ్డదో చూసావా! ఆ ఆశలేకపోతే నేను బతికేదాన్నా? ఆశ మానవుడికి ప్రాణమిస్తుంది. ఆయన ఇంకా వస్తాడు. మారతాడు అనే నా పిచ్చి నమ్మకం కాకపోతే! 'నేను తిరిగి పోతాను రామా! ఇన్నాళ్ళు నిన్ను అష్టకష్టాలు పెట్టాను నన్ను క్షమించు.' రెండు



చేతులూ నెట్టుకుని ఏడ్చేశారు. ఎన్నో ప్రమాణాలు చేశారు. నమ్మాను. నవ్వే ఆడదాన్ని ఏడ్చే మగవాణ్ణీ నమ్మకూడదట. మర్నాంచి పట్నం నుంచి వెళ్ళిపోయాక ఆయనకి కావలసింది రాబట్టుకుని వెళ్ళిపోయారు.

హృదయం బ్రద్దలయ్యేలా ఏడ్చాను. విధి నా జీవితంతో మరీ చిత్రంగా ఆడుకుంటోంది. మరో మలుపు తిరిగింది నా జీవితం. దూరపు బంధువుల వరసకి. పిన అత్తగారుట మా ఇంటికి వచ్చి మూడు నెలలు తిష్ట వేసింది. నా ఖర్మ కాకపోతే ఇవన్నీ ఏమిటి! నాకు నెలతప్పింది. నెల నెలా బహిష్టు అవడం మూడు తొమ్మిదులు మోయడం బాబా పాప అలాగే పుట్టారు. ఊరందరిదీ ఒకదారిట ఉలిపికట్టెది వేరొక దారిట. అందరితో ఆవిడ ప్రచారం చేసింది. ఏమనో తెలుసా మా కోడలు మంచిది కాదు. ఆ కారణంవల్లనే నా కొడుకు మంచివాడు కాబట్టి ఎవ్వరితోటి చెప్పకుండా ఒక్కమాట కోడలిని అనకుండా వెళ్ళిపోయాడని. తలయెత్తుకోలేక ఆ పని చేసాడు. దానికి నెల తప్పింది. సిగ్గు, యోగ్యత లేకపోతే సరి—అని నోటి వచ్చినట్టు చెప్పింది. పసిపిల్లల మనస్సుతో ఇలాంటి ముద్రఅయినా అది చెడు అయినా మంచి అయినా చెరగని ముద్రవేస్తుంది. పిల్లడికి నూరిపోసింది. మీ అమ్మకులట అందిట. పిల్లడిని దగ్గరకి తీసి నేర్పించే బుద్ధులు ఇవా? అందర్నీ నమ్మాను. అందరిచేతా వంచింపబడ్డాను. లోకానికి చెవులేకాని కళ్ళు లేవు. నా పిల్లడు ప్రయోజకుడయ్యాడు. రక్తంలో రక్తం పంచుకు పుట్టిన చెల్లెలి నీడ పడనివ్వడు. అన్నీ రాయడం మరిచాను. మూడు తొమ్మిదులు మోసి నానా అవస్థలుపడి మృత్యువుతో పోరాడి బ్రతికి బైటపడ్డాను. పాప అచ్చు రాజాని పోలింది. ఎంత అందంగా వుంటుందో తెలుసా. కన్న తల్లి పేరు చెప్పేనే అసహ్యించుకుంటాడు. నా చేతో మంచినీళ్ళు కూడా తాగడు. కులటని తల్లి అని చెప్పే సంస్కారం నాలో లేదు. ఇవి మాటలే అంటావా. ఎక్కడైనా వుందా ఇలా? కన్న తల్లితో మాట్లాడని కొడుకు. వాడు కనీసం అమ్మా అని పిలిచి పదిహేను సంవత్సరాలైంది. నా మొహం చూడడు. అన్నీ భరించాను. కానీ నేను వ్యభిచారిణనే మాట నేను వినలేను. నా శీలాన్ని శంకిస్తే... నేను భరించలేను. ఏనాడూ అన్నా వాడికోసం బ్రతికాను. కంటికి రెప్పలా పెంచి వాడిమీదే నా ఆశల్ని నిలుపుకున్నాను. చివరికోసం బ్రతికానో శాశ్వతంగా దూరం అయినప్పుడు నేను ఎవరికోసం బ్రతకాలి? నాలాంటి నికృష్టపు బ్రతుకు పగవాళ్ళకి వద్దు... స్వదేశీ మాతృభూమి కోసం ప్రాణాలనిస్తైతం అర్పించడానికి సిద్ధపడిన వీరుడు. పెద్ద బిరుదులు సంపాదించిన ఫీసర్ అయ్యాడు. చాలు తల్లిగా నా జన్మ సార్థకమైంది. ఆ గర్వం మిగిలింది నాకు. చెల్లెలిని అనాధాశ్రమంలో చేర్పించమని సలహా ఇచ్చిన ప్రబుద్ధుడు. పాప చదువుకి లోటు లేదు. హాస్టల్లో చేర్పించాను. నీకు కోపం వస్తుందని తెలుసు. స్నేహాన్ని ఇలా ఉపయోగించుకోవడం నాకు ఇష్టం లేదు. ఎన్నో ఉత్తరాలు రాసినా జవాబు రాయలేదు. మొత్తం పరిస్థితి వివరించి ఆఖరి రోజులు బ్రతకుని ఒక్కసారి రా బాబా అని రాసాను. దానికి జవాబు 'నా తల్లి చిన్నప్పుడే పోయింది. నేను నీ కొడుకని కాదు. అనవసరంగా ఉత్తరాలు రాయవద్దు. ఇదే నా ఆఖరి విధానం.' అని రాశాడు. ఇంక ఏం

విధి నిర్ణయం

రాయను? ఒక్కసారి నిన్ను చూడాలని, నీ ఒడిలో తల పెట్టుకుని మనస్ఫూర్తిగా ఏడవాలని... ఏమిటో పిచ్చిగా రాస్తున్నాను. ఒక్కసారి నిన్ను చూడాలని ఆరాట పడుతోంది హృదయం. చచ్చిపోయేటప్పుడు యెలా చచ్చిపోయినా ఫరవాలేదు. ఆప్తుల కన్నీరు చూస్తూ చచ్చిపోవాలిట. ఎక్కడో చదివినట్లు గుర్తు. పైవాళ్ళ నయం. మా ప్రక్కింటి పిల్లాడు 'అమ్మా' అంటూ నా చుట్టూ తిరుగుతాడు. పాపం వాడికీ అమ్మ లేదు. పసిపిల్లాడిలా మారాం చేస్తూ క్షణం వదలడు. విధి మరోసారి నాతో ఆడుకుంది. ప్రతిసారీ ఓటమి నాదే. ఇంక నాలో శక్తి లేదు. నా హృదయం బ్రద్దలైంది. వస్తే రెండు రోజుల్లో అంటే ఉత్తరం అందిన వెంటనే బయల్దేరిరా. ఆ తర్వాత నువ్వు వచ్చినా ప్రయోజనం వుండదు. ఇదే నా ఆఖరి ఉత్తరం.

నిర్భాగ్యురాలు.

దుఃఖంతో గొంతు పూడుకుపోయింది. అదిరే గుండెలని చేతబట్టుకుని రైలెక్కింది. పరిపరి విధాల పరుగెత్తుతోంది మనస్సు. ఉత్తరం తిరిగి తిరిగి చదివింది. రాముం నిన్ను చూస్తానా? ఆఖరిచూపు దక్కుతుందా... కళ్ళ నీళ్ళు వత్తుకుంటూ అనుకుంది.

పది రోజులు గడచిపోయాయి. అమ్మ నిన్నే కలవరించింది. వైదేహి రాలేదు? నా వైదేహి కూడా నన్ను శంకించిందా అంటూ ఏడుస్తూ కన్నుమూసింది అమ్మ! నోట్లో కొంగు కుక్కుకుని ఏడుస్తూ అంది శ్యామల.

'లేదు రాముం నేను అంత పాపానికి ఒడకట్టలేదు. తిరిగి తిరిగి వచ్చింది నీ ఉత్తరం. వెంటనే బయల్దేరాను. ప్రాణంలో ప్రాణంగా మెలిగాం. నీ చివరి చూపు నాకు దక్కలేదు. నిన్ను చూడలేక పోయాను. పాపిష్ఠిదాన్ని' గుండెలు బ్రద్దలయ్యేలా ఏడుస్తోంది వైదేహి.

ఋణాను బంధం అంటే కాకపోతే ఆతను యెవరో. మేమెవరో. కన్న కొడుకు ఆ బంధాన్ని తెంచుకున్నాడు. సూర్యం నిజంగా దేవుడు. మానవత్వం వున్న పిల్లాడు. అమ్మ బాధని చూడలేక అమ్మని కన్న తల్లిలా ప్రేమించాడు. 'మీరు బాధపడకండి నా చేతులమీదుగా' అన్నీ చేస్తానని చెప్పాడు. కన్నీళ్ళతో మాట్లాడాడు. ఆ పిల్లాడే కొడుకు అయ్యాడు. ఖర్మ చేస్తున్నాడు. అన్నయ్య ఆదరణా ప్రేమా నాకు తెలియవు. చెల్లీ అని పిలుస్తూ నన్ను ప్రేమగా చూసే సూర్యం మాత్రం నా అన్నయ్య. అదే నాకు తెలిసింది. నవమాసాలు మోసి కన్నకొడుకుకోసం ప్రాణం ఎంతగా కొట్టుకుపోయిందో. నేను వెళ్ళేటప్పటికే అమ్మకి ప్రాణం పోయింది. ప్రాణంలేని కళ్ళని చూశాను. కరడుకట్టిన హృదయంతో ఇన్నాళ్ళు మొండిగా ఏదో ఆశతో బ్రతికింది. బలవంతంగా ప్రాణం తీసుకోవడానికి అన్ని ప్రయత్నాలు పట్టింది. 'ఆఖరి సమయంలో సూర్యం అన్నయ్య తప్ప ఎవరూ లేరు. ఏ జన్మలో ఋణమో బాబూ' అంటూ ఎక్కి ఎక్కి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది. అందులోనే ప్రాణంపోయింది. మరింక లేవలేదు. దురదృష్టం కాక మరేమిటి కళ్ళు తుడుచుకుంటూ అంది.

అత్తా, శ్యామ వెళ్ళిపోతానంటోంది. నేను ఎంతగా చెప్పినా వినడంలేదు. ఇదే స్వంత అన్నగారి మాటలని ఇలా త్రోసి పుచ్చేనా! మీరేనా కాస్త గట్టిగా చెప్పండి. హాస్టల్‌కి వెళ్ళాలి నంత ఇదిఏం వచ్చింది. నిష్ఠూరంగా అన్నాడు సూర్యం.

అందంగా వున్న ఆ పిల్ల గిరి గారు అంటే రని గుర్తొచ్చిన వైదేహి క్షణం ఆలోచించింది. బంగారంలాంటి సంబంధం వదలుకోకూడదు. మనస్సు హెచ్చరించింది. అప్రయత్నంగానే చిరునవ్వుతో పెదాలు విచ్చుకున్నాయి.

చూడు సూర్యం ఆ మూడుముళ్ళూ పడేవరకు — శ్యామని జాగ్రత్తగా చూడు. ఆ తర్వాత నా కోడలిని మా ఇంటికి తీసుకువెళ్ళి అదుపులో పెట్టుకుంటాను. నేనుమాత్రం మా రాము కూతురిని పైగా పోనిస్తానా.

అత్తా మీరెంత మంచివారు నిజంగా మీ స్నేహం ఎంత గొప్పది. మా శ్యామ అదృష్టవంతురాలు. సంతోషంతో నాకు మాటలు రావడంలేదు. మీలాంటి అత్త నాకూ దొరికితే... కళ్ళనిండా నీళ్ళతో అన్నాడు.

'దొంగ. మా వైదేహి అత్తకి కూతురంట విషయం తెలియక అంటున్నాను. అంతా నాటకం. భామ్మకొట్టాన్నుళే పెళ్ళికూతురు యెలా వుంటుందో వర్ణించి చెప్పు అత్తా' నవ్వుతూ అన్నాడు.

పిల్ల యెలా వున్నా పెళ్ళిచేసుకుంటాను వరేనా వెక్కిరిస్తూ అన్నాడు.

ఆ తర్వాత సంప్రదింపులు అన్నీ అయ్యాయి. రెండు పెళ్ళిళ్ళూ ఒక్కసారి చెయ్యాలని వైదేహి తాపత్రయం. రెండూ ఒక్కసారి ముహూర్తాలు కుదరలేదు. సూర్యం చెల్లి వివాహం జరిగిపోయింది. మళ్ళీ నెల లోపే రెండో ముహూర్తం. ఇన్నాళ్ళ తన బాధ్యత ఈనాటితో తీరిపోయింది. రామం బ్రతికివుంటే — తడిసిన కళ్ళని తుడుచుకుంటూ మరోసారి అనుకుంది

అమ్మా! అమ్మా అలా నిలబడిపోయావే ? ఏందుకమ్మా ఈ శుభ సమయంలో ఆ కన్నీరు మమ్మల్ని ఆశీర్వదించకుండా. తల్లిని కుదుపుతూ ఖంగారుగా అన్నాడు.

ఉలిక్కిపడింది. ఆలోచనలగతం చెదిరిపోయింది. లేదు లేదు బాబూ. రామం నా ప్రాణస్నేహితురాలు గుర్తుకి వచ్చింది. మరేం లేదు. నమస్కరించండి.

వంగి కాళ్ళకి నమస్కరిస్తున్న కొడుకునీ కోడల్నీ ఆశీర్వదిస్తూ ఏదో అస్పష్టంగా గొణిగింది.

శ్యామల కళ్ళనిండా నీళ్ళు పేరుకున్నాయి. నిర్భాగ్యురాలు తల్లిని తలచుకుంటే హృదయం ముక్కలైంది. కట్టుకున్న భర్త, కన్న కొడుకు, చిన్ననాటి తల్లితండ్రులు ఎవరి ప్రేమా లభ్యం కాలేదు. కనీసం ప్రాణస్నేహితురాలు, కన్న కూతురు ఎవరూ దగ్గిర లేకపోవడం చిత్రం. ఏకాకిగా మిగిలి ఒంటరిగా జీవించి తనవారు అనేవాళ్ళు లేకుండా దిక్కులేని చావు చచ్చిపోయింది. ఏంత దురదృష్టం? తలుచుకున్నకొలదీ దుఃఖం కట్టలు తెగుతోంది. గొంతులో బాధ వుండలు చుట్టుకుపోతోంది.

'విధివ్రాతని ఎవరూ తప్పించలేరమ్మా. ఎవరి కర్మకి ఎవరు బాధ్యులు. విధి నిర్ణయం అలా వుంది మానవ మాత్రులం మనం ఏం చెయ్యగలం లోపలికి పద' శ్యామలకళ్ళు తుడుస్తూ అంది.

బరువుగా అడుగులు లోపలికి దారి తీసింది. ●

[illegible] కాకినాడ

ఎందుకండీ ఈ భగవంతుడు కష్టాలు సృష్టించాడు?

సానపట్టనిదే వజ్రానికేనా మెరుపురాదు. కష్టాలు అవి చూడనిదే మనిషిలో మానవత్వం వెల్లివిరియదు.

ఎమ్. ఎస్. ఎమ్, టెక్కలి

మన దేశంలో జనాభా పెరుగుటకు కారణం ఏమిటి?

సాంసారిక జీవితంలో సెక్సుతప్ప వేరు వినో దానికి స్థానం లేకపోవడం చేత!

ధనం శాశ్వతమా? జీవితం శాశ్వతమా?

రెండూ కాదు!

ఏ. వి. ఎల్, పొందూరు

మీకు దేవుడు ప్రత్యక్షమై ఏదైనా ఒక వరం కోరుకోమంటే ఏమిటి కోరుకుంటారండీ?

ఏం కోరుకుంటే అది జరిగేలా వరం పుచ్చుకుంటాను.

ఎస్, మద్రాసు

'నువ్వు బొట్టు పెట్టుకోవు. నువ్వు 'విడో' అనుకుంటున్నారు. అలా అనుకుందుకు వీరెందుకు అవకాశం ఇవ్వాలి?

ఇవ్వకండి! అంతేకాని వారలా అనుకున్నారని వాళ్లమీద మండిపడ్డంలో అర్థం లేదు.

ఎస్. ఎమ్. కె, కలిగిరి

ప్రభుత్వమువారు కొన్ని చిత్రాలకు ఏ సరి ఫికెట్ ఇస్తారెందుకు?

అవి 'ఎడల్ట్స్' అంటే వయోజనులు మాత్రమే చూడదగినవని వారి ఉద్దేశం.— అందుకే వాటికి పిల్లలు ఎగబడ్డం సహజం!

డి. హెచ్, కొత్త పాల్వంచ

ఏ విషయంలోనైనా దేవుని సహకారం మానవ ప్రయత్నం కూడా ఉండాలంటాను. మావారు మనం చేసేదేమీ లేదు అంటారు.

మీవారు బద్ధకస్తులు. అంతకంటే ఏంలేదు. మనం సహకరించి ప్రయత్నించనిదే దేవుడు కూడా ఏం చెయ్యలేడు.

వి. ఎస్. కె, చీరాల

కార్టూను చిత్రాలు పంపేవారు పత్రికల వారికి మనం నాటిని గురించి చదువుకున్నట్లు తెలియచేయాలా? స్వయం కృషితో చేసినవి వారు అంగీకరిస్తారా?

అంగీకరిస్తారు— కాపీ చేసినవి కాకపోతే!

వి. ఫి, కాకినాడ

కేన్సరు వ్యాధి ఏం తింటే వస్తుంది?

'తాపాది అంటే అని చెప్పలేకుండా వున్నారు. సరిగ్గా ఎవరేనా డాక్టరుని అడిగి చూడండి. చెప్తారు.

[illegible]

—కె. రామలక్ష్మి—

జె. పి, గుంటూరు

మీకు మహా పొగరని విన్నాను.

నిజమే. పదహారేళ్ల వైవాహిక జీవితం, ముగ్గురు పిల్లలు, బోలెడు బాధ్యతలు కూడా—అణచలేదు—నాపొగరు!

ఏ. ఆర్, గుంటూరు

నేను ఎప్పుడూ ఏదో ఒకటి ఆలోచిస్తూ ఉంటాను.

నేనూను! బ్రతుకుతూవుంటే ఆలోచించకమానరు ఎవరేనా.

ఎ. ఎమ్. కె. బలుసులపాలెం

భారత భూమిపై పుట్టిన ప్రతిస్త్రీ తానే పుణ్యవతినని సావిత్రి సీతలతో పోల్చుకుంటుంది. స్త్రీ హృదయాన్ని మనోభావాలని తెలుసుకోవాలంటే?

ఒక స్త్రీని యింట్లో కట్టేయండి— పరిశోధనకీ పనికి వస్తుంది. స్వయం పాకం తప్పుతుంది!

సి. హెచ్. డి, పోబారు

ప్రేమ జంటలను వేరుచేయాలని అడ్డుగోడవలె నున్న నీచుడను ఏమిచేయాలండీ!

మీరు హీరో అయితే విలన్‌ని తన్నినట్టు, తన్నండి. కమాడియన్ అయితే— నే చెప్పనక్కర లేదు. ఏ రాజబాబు సినిమా చూసినా తెలుస్తుంది.

కె. ఎస్, నర్సారావుపేట

మానవత్వానికి మంచి తనానికి తేడా ఏమిటి!

ఏంతేడా లేదు.

యు. ఆర్. ఎస్, చేజెర్ల

మీరు అన్యాయాన్ని వేలెత్తి చూపడానికి భయపడతారంటాను?

మీరో?!

వి. టి. బి, బంధుగాం

చాలా కాలంనుంచి చూస్తూ ఉన్నాను. ఆడవాళ్లని విమర్శించి వచ్చే ప్రశ్నలకి మీరు కసురుకున్నట్లు జవాబులిస్తున్నారు.

[illegible]

చూపడం మీకిష్టంలేదు కబోలు.

తెలియకపోతే కదా యిష్టం లేకపోవడం—ఏం మీ జాతివారి లోపాలెన్నో ఉండగా లేంది— ఆడ వాళ్లనే ఎందుకు విమర్శిస్తూ రాస్తారీ మగ వాళ్ళ? అయినా మీరడిగారు కనుక చెప్తున్నాను. నాకా జాత్యభిమానం లేదు. లోపాలు ఎవరు చేసినా లోపాలేనని గ్రహించనంతటి అనుభవ శూన్యురాలిని కాదు— బాబుగారూ, అంత అవివేకినీ కాదు!

ఎమ్. ఎ. ఎమ్, కరీంనగరు

నిజము చెప్తే ఎవరూ నమ్మరు అబద్ధాలకు అంతా నమ్ముతారు: కారణం ఏమిటి?

నిజం మూగది. నిజానికి ఒకటే నోరు. అబద్ధానికి వేనోళ్లు. కంచుకంఠం. నమ్మక ఛస్తారా?

పాండు, కోరుకొల్లు

అక్కా, సంఘంలో స్త్రీ గొప్పా? పురుషుడు గొప్పా?

ఎవరికి డబ్బుంటే వారే గొప్పవారు చిట్టిబాబూ

కె. ఎల్. డి, పిఠాపురం

జీవితం చప్పగా ఉంది.

కొంచెం చేదూ తీపీ చేర్చండి. ఊరినకొద్దీ అదే బాగుంటుంది!

కె. ఆర్. ఆర్, తుని

జీవితాన్ని బండి చక్రంతో పోలుస్తారెందుచేత?

దొర్లుతూ సాగిపోతుంది కనుక.

యం. యం. ఏ, పార్వాల్

మీ ఆడవాళ్ళకో జబ్బుందండి. ఎవరైనా ఎదురైతే మీ పేరేమిటి అంటే ఎందుకు? మీరేం చదువుతున్నారంటే ఎందుకు? అడినదానికి జవాబులు చెప్పకుండా ఈ ఎందుకు లెందుకండి?

ఏం మీవంటి పురుష పుంగవులు ఎదురై ఏ చొప్పదంటు ప్రశ్నో వేస్తే — ఒణికి పోతూ జవాబులు చెప్పెయ్యాలా ఆడపిల్లలు? ఆ అమ్మా ఎవరో ఎందుకు? అనేనా అడిగింది. నేనైతే— అదీ అనను!

కె. యస్, బోధన్

మేం మద్రాసులో ఉండేటప్పుడు...— పొడుగ్గా, దానికి తగ్గ లావుతో బాబ్డు హెయిర్‌తో వో అమ్మాయి వుండేది... ఆమె పేరు రామలక్ష్మి... అరుద్రతో పెండ్లి అని చెప్పేవారు నా స్నేహితులు. ఆ రామలక్ష్మేనా మీరు?

ఆహా— సాక్షాత్తూ, అయితే యిప్పుడు పొడుగనిపించడం లేదు— లావుచేత!!

మూర్ఛరోగాలపై పరిశోధన

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతనాయకులు దేశం ఆధునిక సాంకేతిక శకంలోకి ప్రవేశించవలసిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని దేశప్రగతి కోసమై ప్రణాళికలు రచించారు. ఈదృష్ట్యా ప్రణాళికలలో వైద్యానికి మంచి దామాషాయే వచ్చింది. అయినా నరాల జబ్బుల వంటి కొన్ని వైద్యశాఖలకు తగినంతగా ఇది లభించలేదు.

అయితే మెదడుకి సంబంధించిన జబ్బులు క్రమంగా ఎక్కువ కావడంతో సువ్యవస్థితమైన న్యూరాలాజికల్ కేంద్రాల అవసరం ఏర్పడింది. మెదడు జబ్బులకు సంబంధించి ఎక్కువమంది నరాలవ్యాధుల శాస్త్ర ప్రవీణులూ, 'న్యూరాలజీ సంస్థ' కావలసిన అవసరాన్ని మదరాసు ప్రభుత్వం గుర్తించి కొంతమంది చురుకైన డాక్టర్లను ప్రత్యేక శిక్షణకోసం విదేశాలకు పంపింది.

ఈ శిక్షణవల్ల ప్రయోజనం పొంది ప్రవీణులై అభివృద్ధికొచ్చిన యువ డాక్టర్లలో డాక్టర్ బి. రామమూర్తి ఒకరు. ఈయన అమెరికా, కెనడా, ఇంగ్లండులలో ఉన్నత శిక్షణ పొందినవారు. మదరాసు తిరిగి వచ్చినతరువాత ప్రభుత్వం ఒక న్యూరో—సర్జికల్ యూనిట్ (నరాల సంబంధ వ్యాధుల శస్త్ర చికిత్స కేంద్రం) స్థాపనకు తగు వివరాలు సిద్ధం చేయమని డాక్టర్ రామమూర్తిని కోరింది. దాని ఫలితమే న్యూరాలజీ ఇన్‌స్టిట్యూట్. ఒకచిన్న కేంద్రంగా ప్రారంభమై 21 ఏళ్ల తర్వాత ఇప్పుడు పది అంతస్థుల పెద్ద భవనంలో పని చేస్తున్నది.

ఇది 'పాత గొప్పలు చెప్పుకుంటూ సంతుష్టిగా కూర్చోదలచుకోలేద'ని డాక్టర్ రామమూర్తి ఇటీవల ఈ కేంద్రంలో జరిపిన ఒక ఇంటర్వ్యూలో అన్నారు. మెదడు శస్త్రచికిత్స శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించాలని ఈ కేంద్రం సంకల్పిస్తున్నదని ఆయన అన్నారు. ఈ లక్ష్యంతో, మెదడు విద్యుత్ప్రసరణకు సంబంధించిన మూర్ఛరోగ చికిత్సకై 1969 మేలో ఈ కేంద్రం ఒక పరిశోధనా పథకాన్ని ప్రారంభించింది. పెద్ద పథకం కాబట్టి పి ఎల్ 480 నిధులనుండి ఈ ఇన్‌స్టిట్యూట్ సహాయం పొందుతున్నది.

మూర్ఛరోగాన్ని మనవారు సరిగా అర్థం చేసుకోవడంలేదు అని అంటారు డాక్టర్ రామమూర్తి. అది అకస్మాత్తుగా వస్తుంది. వెంటనే విలవిల కొట్టుకోవడం ఉంటుంది. ఈ వ్యాధికి సంబంధించి జీవ, భౌగోళిక, వైవాహిక అంశాలని పరిగణనలోకి తీసుకుని సర్వవిషయాలను పరిశోధించడం ఈ పరిశోధన పథకం లక్ష్యం.

ఈ పథకం క్రింద మెదడుకు సంబంధించిన విద్యుత్, ఉపరితల కార్యక్రమాల పరిశీలన కొనసాగుతుంది. డాక్టర్ రామమూర్తి చెప్పినట్లు 'ఆసక్తిదాయకమైన ఈ పరిశీలనలు అమెరికా, ఇండియాలు రెండింటికీ ఉపయోగంగా ఉండగలవు.

అమెరికన్ న్యూరోలాజికల్ ప్రవీణులతో సుదీర్ఘ చర్చల అనంతరం ప్రారంభించిన ఈ పథకం క్రింద ఇండియాలో ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మదరాసు, బెంగుళూరులలోని అయిదు కేంద్రాలలో అయిదేళ్లపాటు ఈ పరిశోధన కొనసాగుతుంది. ఆ సహాయంలో భాగంగా మదరాసు కేంద్రానికి ఎనిమిదున్నర లక్షల రూపాయలు వస్తుంది. ఈ అయిదు కేంద్రాలలోని పరిశోధకులు ఎప్పటికప్పుడు చర్చించుకుంటూ తాజా పరిణామాలు తెలియచేసుకుంటూ కలసికట్టుగా పనిచేస్తారు.

అకస్మాత్తుగా వస్తుంది కాబట్టి మూర్ఛ అంటే ఒక 'దయ్యపురోగం,' అని భయపడవలసిన పని లేదని డాక్టర్ రామమూర్తి అంటారు. మెదడులో చిరచిరలు చికాకులు ఈవ్యాధికి కారణమంటారాయన. కాని మూర్ఛరోగులు 'మామూలుగా' ఉండరు. యుద్ధంలో మెదడుగాయాలు తగిలేవారు ఎక్కువకాబట్టి సాధారణంగా ఈ మూర్ఛరోగాలు యుద్ధం తర్వాత ఎక్కువగా వస్తుంటాయి అని అంటారాయన.

ఈ మూర్ఛరోగ పరిశోధన మదరాసు న్యూరాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో రెండు అనుబంధ పథకాలు చేపట్టేందుకు దారితీసింది. ఈ రెండుపథకాలకూ పి. ఎల్. 480 నిధులనుండి సాయం లభిస్తున్నది. ఇందులో ఒక పథకంక్రింద శిశువులకు వచ్చే మెదడు పక్షవాత వ్యాధుల చికిత్సకు సంబంధించిన, మరొకదానికింద పసిపిల్లల తీవ్ర ఉగ్ర స్వభావాలకు సంబంధించిన పరిశోధనలు జరుగుతాయి. ఇందులో రెండవది జయప్రదమైతే పసిబాలురలకు కూడా వర్తింపచేస్తారని ఈ ప్రసిద్ధ న్యూరాలజిస్టు అన్నారు. ఈ పథకాలకి మంచి అవకాశాలున్నట్లు చెప్పారాయన.

డాక్టర్ రామమూర్తి ఇకముందు మెదడు ఉపరితలం అంటే పుర్రెకు సంబంధించిన, 'సూక్ష్మ పరిశీలనలు' జరపాలనుకొంటున్నారు. దీన్నిగూర్చి ఇంతవరకు ఎవరూ పరిశోధించలేదని అన్నారాయన. ఈ పరిశోధనల మూలంగా 'మెదడుకూ మనస్సుకూ మధ్య ఉన్న అగాధాన్ని' పూరించగలమని ఆయన ఆశిస్తున్నారు.

—భాస్కరన్ శామ్యూల్.



న్యూరాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఎక్స్‌రేని పరిశీలిస్తున్న డాక్టర్ బి. రామమ

కొత్త కథానాయిక శుభ

ఆనుకున్నది జరగటంలో అద్భుతం ఉండదు. అనుకోనిది జరగటంలోనే థ్రిల్ ఉంటుంది. కొత్త నాయిక 'శుభ' విషయంలో ఇది రుజువైన సత్యం. పి. యు. సి. లో తక్కువ మార్కులు వచ్చాయని మెడిసిన్ చదువుదామనుకొన్న శుభ — సీటుకోసం దరఖాస్తు పెడితే రాలేదు. తిరిగి కాలేజీలో బి. యస్‌సి. లో చేరడానికి కూడా టైమయిపోయింది. అంచేత ఆ సంవత్సరం అంతా ఖాళీగా యింట్లోనే గడిపివేయవలసి వచ్చింది.

'సినిమాలలో ప్రయత్నం చేస్తే?' అనే ఆలోచన వచ్చింది అమ్మాయికి. ఆ అమ్మాయి ప్రసిద్ధ దర్శకుడు కీ. శే. వేదాంతం రాఘవయ్య, ఒకనాటి చక్కని నటి శ్రీమతి సూర్యప్రభల ద్వితీయ పుత్రిక. కూచిపూడి, భరతనాట్యాలలో ఆరితేరిన కుమారి శుభ తన ఆలోచనను అమ్మ చెప్పింది 'అమ్మ నాన్నగార్ని అడిగారు. నాన్నగారు ఫోటోలు తీయించు. చూశాక చెప్తాను' అన్నారు. అమ్మ తీయించింది' అన్నది శుభ

* * *

ఫోటోలు చూసి రాఘవయ్యగారు బాగున్నాయన్నారు. ఆ ఫోటోలు ప్రముఖ నిర్మాత శ్రీ డూండీ చూసి శుభని పిలిపించి చూశారు. ఆయన ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీ మూర్తి ప్రొడక్షన్సులో కథానాయికగా బుక్ చేయించారు. ఆ తర్వాత శ్రీ రామానాయుడు (సురేష్ మూవీస్), తమిళ దర్శకులు మాధవన్, రామన్నలు కూడా చూసి తమ తదుపరి చిత్రాలలో కథానాయికగా బుక్ చేశారు.

'సినిమాలలో చేరాలని మొదట అనుకున్నానే గాని, ఆ తర్వాత దీనిని గురించి నేను అంతగా పట్టించుకోలేదు. కాలేజీలు తెరిచే టైముకి మళ్ళీ కాలేజీలో చేరాను. ఫ్రీ సీట్‌లో బి. ఎస్‌సి. లో జాయి[illegible]ను. [illegible]' అంది

అయిదడుగుల నాలుగంగుళాల పొడవున్న కుమారి శుభ పుట్టిన తేదీ 1953 ఆగస్టు 20. పుస్తకాలు చదువుకోవటం, బొమ్మలు వేయటం, డాన్స్ ప్రాక్టీసు ఈమె సరదాలు. కారు డ్రైవింగ్‌తో పాటు శుభ టైపు, షార్ట్‌హాండ్‌లు కూడా పాసయింది

అందచందాలు, చదువు సంస్కారాలు, నటనలో చక్కని ప్రతిభ, నృత్యంలో పేరు కలిగిన కుమారి శుభ — కథానాయికల కొరత ఎక్కువగా ఉన్న మన పరిశ్రమకు [illegible]. ఆమెను ప్రోత్సహించడంలో యెంతో అర్థం ఉంటుంది. 'నన్ను కథానాయికగా ప్రోత్సహించిన శ్రీ డూండీగారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.' అన్నది శుభ.

— మోహన్‌కుమార్



కొత్తతార శుభ.

సినిమా

'ఆత్మవిశ్వాసంతో చేసే ఏ పనయినా ఫలవంతం అవుతుంది' అని నిరూపించారు రామవిజేత సోదరులు. 'జరిగిన కథ' 'తల్లిదండ్రులు' విజయవంతంగా ప్రదర్శించిన విషయం ఆంధ్ర ప్రజలకు తెలుసు. అక్టోబరు 22న విడుదలయిన 'రామాలయం' విశేషంగా జనాకర్షణ పొందుతున్నదన్నమాట అక్షరాలా నిజం. 'ధనమున్న మేధస్సు అక్కరలేదు — మేధస్సు వుంటే యశస్సు యథాతథంగా వస్తుంది' అని యీ అపూర్వ సహోదరులు రుజువు చేశారు. దర్శకుడు బాబూరావుకు ఉజ్వల భవిష్యత్తు వేచివుంది. తనకు రాబోయే అదృష్టాన్ని తనకే అంకితం చేసుకోగల ధీమా బాబూరావుకు వుంది. తమ్ముడికి అన్నయ్య ప్రభాకర్ పెద్ద దిక్కు!


రవిశంకర్ పిక్చర్స్

రవిశంకర్ పిక్చర్స్ వారి చిత్రానికి ఇటీవల 3 పాటల రికార్డింగు జరిగింది. శ్రీశ్రీ, దాశరథి రాసిన పాటలకు ఘంటసాల స్వరకల్పన చేశారు. ఆయనా, శ్రీమతి సుశీల పాడారు. చిత్రకథను శ్రీమతి నాదిరెడ్డి సులోచన రాశారు. ప్రఖ్యాత దర్శకులుగా అఖిలభారత ఖ్యాతి పొందిన భీమ్‌సింగ్ స్క్రీన్‌ప్లే, సమకూర్చారు. సంభాషణలు పినిసెట్టి, కళ పి. ఎస్. [illegible] చౌదరి, కూర్పు భక్తవత్సలం నిర్వహించారు. ముఖ్య పాత్రధారులు జమున, రంగనాథ్, గుమ్మడి, సూర్యకాంతం. దర్శకత్వం బి. ఎస్. నారాయణ. నిర్మాత వై. సునీల్ చౌదరి.

భరణీ పిక్చర్స్

భరణి సంస్థకు ప్రజల్లో ఒక ప్రత్యేక గౌరవం వుంది. 'లైలామజ్నూ, విప్రనారాయణ, బాటసారి' లాంటి ఉత్తమ కళాఖండాలను నిర్మించిన సంస్థ యిదే. అలాగే దక్షిణ భారత చిత్రరంగంలో ఎవ్వరూ సాధించలేని విజయాన్ని నటిగా, గాయకిగా


తాసిల్దారుగారి అమ్మాయి
యస్.ఆర్.నంది
ఆత్రేయ
కె.వి.మహదేవన్
కె.ఎస్.ప్రకాశరావు
సత్యనారాయణ సూర్యనారాయణ



'గుణపాఠం'లో హరనాథ్, శారద.

[illegible]కురాలిగా, నర్తకిగా భానుమతి సాధించింది. ఏలాంటి క్లిష్టపాత్ర అయినా అవలీలగా పోషించగల సామర్థ్యం పాలునాయి భానుమతికి వుంది. బహుముఖ ప్రజ్ఞాశాలిని భానుమతి దర్శకత్వం నెరపుతున్న భరణీ పిక్చర్స్ వారి 19 వ చిత్రం షూటింగు సెప్టెంబరు 21 వ వారి సొంత స్టుడియోలో ప్రారంభమైంది.

పరికొత్త పోకడల్లో సాగే సంగీతం

[illegible] వార్షికోత్సవ సందర్భంగా,

సినిమా

కళాశాల పూర్వ విద్యార్థిని లలితాసాగ్రి భానుమతి— సితారు మీటుతూ 'వీణా—నామదిలో దేవా, తిరుమలేశా ... వో శ్రీనివాసా, పీదన దాసిని నేనేరా' అంటూ తన్మయత్వం చెందుతూ పాడిన పాటకు, ఆమె సహోదరి కుమారి పద్మిని తన నృత్య కళాభినయాన్ని జతపరిచింది. కవి దాశరథి వ్రాసిన పై పాటను, భానుమతి మధుర మనోహరంగా పాడింది. ఈ చిత్రంలో సంగీతం పరికొత్త పోకడలో సాగుతుందని, తను ధరిస్తున్న పాత్ర 'మట్టిలో మాణిక్యం'లో ఎంతో చక్కటిదని భానుమతి [illegible]ంటారు.

కృష్ణకి జంటగా కొత్తనటి కుమారి పద్మిని

'సమాజంలోని కల్మషం కడిగివేయడంలో, దోషుల్ని వెలికితీయడంలో మగవాడి కన్నా మహిళలే మేటివాళ్ళు' అని పిలుస్తూ



'జగత్ [illegible]'లో [illegible]

అలంకరణలో కొత్తదనం!

ప్ర[illegible] [illegible] [illegible] [illegible] అంది వస్తుతూ. కృష్ణకు [illegible] తన తార కుమారి పద్మిని నటిస్తూంది. కథ, స్క్రీన్ ప్లే, సంగీతం, దర్శకత్వం [illegible] భానుమతి నిర్వహించటం [illegible] [illegible].

'[illegible] వంచరే' పాటను భానుమతి [illegible]పించగా ఆమెపై రమ్యంగా చిత్రీకరించడం జరిగింది. ఈ చిత్రం ఇప్పటికే [illegible]



'అమ్మమాట'లో సావిత్రి

రాము పాత్ర, నాగయ్య, (శ్రీ)నా[illegible]
భూషణం, కృష్ణంరాజు, ధూళిపాళ
మిక్కిలినేని, సాక్షి రంగారావు, పద్మిని
సూర్యకాంతం, ఛాయాదేవి, నూతన
వాణ్యలక్ష్మి ముఖ్య భూమికలను ధరిస్తు
న్నారు. సంభాషణలకి లక్ష్మణగోరే
(ఛాయను). రాజేంద్రకుమార్ (కళ)ను నిర్వ
హిస్తున్నారు. నవయుగ విడుదల.



'చెల్లెలి కాపురం'లో
వాణిశ్రీ, చంద్రమోహన్,
నీలాకృష్ణలు

హిందీలో తెలుగు చిత్రం

'రౌడీలకు రౌడీలు' చిత్రం విజయ
వంతం కావడంతో, అదే చిత్రాన్ని
హిందీలో నిర్మించే ప్రయత్నాల్లో, పింజల
సుబ్బారావు నిమగ్నులై యున్నట్లు, రెండు
మూడు కీలక పాత్రలకు తెలిపియున్నారు.



'తాసిల్దారుగారి అమ్మాయి'లో తండ్రీ కూతుళ్ళు. జమున, నాగభూషణం.

హిందీ షూటింగు కాస్త ఆలస్యం తీసుకుంటుందేమో, పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారు ఒక క్రయిమ్ థ్రిల్లర్‌ని తెలుగులో (రంగుల్లో) నిర్మిస్తున్నారు.

తెలుగులో హెలెన్

హిందీ చిత్రాల్లో ప్రముఖ నర్తకిగా, వ్యాంప్ పాత్రధారిణిగా పేరొందిన హెలెన్ పి. ఎస్. ఆర్. పిక్చర్స్ కలర్ క్రయిమ్‌లో ఒక ముఖ్య పాత్రను పోషిస్తున్నది. గత వారం వాహినీ 4వ ఫ్లోర్‌లో హెలెన్ చేసిన డ్యాన్సును తీసారు. 'చుక్కేను కొచ్చా—సిలికన్ల కదిలిస్తా సగ్గు తెర తీస్తా —చిందులాడిస్తా'— ఈ పాటను [illegible] ప్రాయగా సత్యం సారధ్యంలో ఈశ్వరి పాడింది.

రామకృష్ణకి మరో అవకాశం

క్రయిమ్ చిత్రాల దర్శకుడిగా పేరు బడసిన కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వం నెరపే ప్రస్తుత చిత్రానికి 'సంసారం' క్రిష్ణమోహన్ రచయిత. రామకృష్ణ నాయకుడు; జ్యోతిలక్ష్మి నాయిక. సహాయ పాత్రలను సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, రామదాసు, బాలకృష్ణ, విజయశ్రీ, జయశీ పోషిస్తున్నారు.

సినిమా డైరీ

● రాజేష్ మూవీస్ కలర్ చిత్రం నవంబరు 1న వాహినీలో ప్రారంభమైంది. చక్రవర్తి దర్శకుడు.


● పి. ఎస్. ఆర్. పిక్చర్స్ రంగుల చిత్రం షూటింగు అక్టోబరు 29 నుండి వాహినీలో జరుగుతూంది. కె. ఎస్. ఆర్. దాసు దర్శకుడు.

● నందినీ ఫిలింస్ రెండవ షెడ్యూలు నవంబరు 1 నుండి 3 వరకు విజయాలో జరిగింది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

● శశీ థియేటర్స్ 'ప్రజానాయకుడు' వాహినీ వివిధ ఫ్లోర్లలో చురుకుగా సాగుతూంది. వి. మధుసూధనరావు దర్శకుడు.

● శ్రీ రమణ చిత్రా 'బుల్లెమ్మ—బుల్లోడు' అక్టోబరు 27 నుండి నవంబరు 2 వరకు సినిటోన్‌లో జరిగింది. నాగాంజనేయులు దర్శకుడు.

● సత్యచిత్ర 'తాసిల్దారుగారి అమ్మాయి' నవంబర్ 12న లక్ష్మీద్వారా విడుదలవుతుంది. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు.



నందినీ ఫిలింస్ 'ప్రొడక్షన్ నెం. 2'తో షూటింగు ప్రారంభమయిననాడు విచ్చేసిన సినీ రంగ ప్రముఖులు, దర్శక, నిర్మాతలు, టెక్నికల్ యూనిట్.

శ్రీకృష్ణదేవరాయలు సినిమా

అది పవిత్ర తుంగభద్రా తీరం...ఆ [illegible]...

తీర ప్రదేశంలోనే వుంది శిథిల హంపీ రత్నాలు రాసులుగా పోసి కొలిచారు మన వారం. అదే ... అలనాటి విజయనగర సర్వ్రాజ్య ఆచంద్రతారార్కమై నిలిచే ప్రాభవ వైభవానికి మూలస్థానం. అక్కడే అపురూప కావ్యాల సృష్టించారు మన కవులు. శిలాఖండాలను కళాఖండాలుగా తీర్చి దిద్దారు మన శిల్పులు. సప్తస్వరాలలో సర్వ ప్రపంచాన్నీ ఓలలాడించారు మన గాయకులు. ఆంధ్రజాతి పౌరుషం అనన్య సామాన్యమని దశదిశలా చాటి చెప్పారు మన వీరులు.

అందుకు నిదర్శనంగా ఈనాడు మనకు మిగిలినవి...ఆ వైభవ స్మృతి చిహ్నాలు మాత్రమే...

అయితే.. ఏ ఒరిగిన సౌధాన్ని ప్రశ్నించినా ఏ విరిగిన శిల్పాన్ని పలకరించినా ఒకటే నాదం...ఒకటే సమాధానం...

-దే...ఆంధ్ర భోజుడైన శ్రీకృష్ణదేవరాయలు చరిత్ర. ఆ చరిత్రకు పవిత్ర రూపకల్పనయే... 'సుందరం [illegible] సమర్పించు, పద్మిని పిక్చర్స్ వారి, 'శ్రీకృష్ణదేవరాయలు' రంగుల చిత్రం.

పాతిక లక్షల రూపాయల వ్యయంతో రాయల నాటి స్వర్ణయుగాన్ని కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించిన, మహత్తర కళాఖండం. తారాగణం రాజకుమార్, భారతి, జయంతి, బి. ఆర్. పంతులు, యం. వి రాజమ్మ

మాటలు, పాటలు: రాజశ్రీ, సంగీతం: టి. జి. లింగప్ప, నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. పంతులు.

ఈ చరిత్రాత్మక రంగుల చిత్రం, ఆంధ్ర, సీడెడ్‌లో విజయ పిక్చర్స్ ద్వారానూ, నైజాంలో శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ ద్వారానూ నవంబరు 12వ తేదీన విడుదల అవుతుంది.

చెల్లెలి కాపురం


అది ఒక కుగ్రామం; ఆ గ్రామంలో కాలువగట్టున ఒక చిన్న పూరి పాక వుంది. ఆ పాకలో రెండు జీవాలు నివసిస్తున్నాయి. వాళ్ళిద్దరు అన్నా—చెల్లెళ్ళు. అన్నయ్య పేరు రాము. రూపంలో నల్లనివాడయినా కవిత్వంలో గొప్పవాడు. సీత సౌందర్యరాశి. అన్నయ్య అంటే ప్రాణం..

అన్నాచెల్లెళ్ల అనుబంధం

ఒక రోజు మధ్యాహ్నం మండు టెండలో రాము కాలువ గట్టున కూర్చుని—

'పిల్లగాలి వూదింది పిల్లనగ్రోవి

కల్లవిరిసి వూగింది గున్నమావి



'కూతురు—కోడలు'తో విజయలలిత, శోభన్ బాబు.

'మా పల్లె మారింది ప్రేపల్లెగా
మనసే సుఖం పొందింది పాలవెల్లిగా.'

అంటూ పాడుతూ వుంటాడు. సీత అక్కడికి వస్తుంది 'అన్నయ్యా' అని పిలిచింది.

రాము: సీతా, ఏమిటమ్మా. ఇలా వచ్చావ్?

సీత: నీకు అన్నం తీసుకు వచ్చా నన్నయ్యా.

రాము: ఎందుకమ్మా నీకింత శ్రమ. నేనే యింటికొచ్చి భోంచేసేవాడ్నిగా.

సీత: కవిత్వం రాస్తూ కూర్చుంటే, నీకు ఒళ్ళు జ్ఞాపకం వుంటుందా. నీకు ఒక వేళ్ళాకు వుందని గుర్తుంటుందా.

రాము: నేను చిక్కాగా నా, ఏం చేస్తున్నా, నీ గురించే ఆలోచిస్తుంటాను. నవ్వుతూ వుండే నిన్ను కంటికి రెప్పలా కాపాడకపోతే ..

సీత: సరే, నన్ను పొగిడి జరిపిపోతున్నావు గాని, ఎప్పుడో ప్రొద్దుటగా వచ్చి అన్నం తిన్నావ్ రా అన్నయ్యా, అన్నం తిందువు గాని.


(రాము సీతను వెంబడిస్తూండగా) 'కట్' అన్నారు దర్శకుడు కె. విశ్వనాథ్. ఈ దృశ్యం నటుడు కాంతయ్య నిర్మిస్తున్న 'చెల్లెలి కాపురం' చిత్రంలో కనిపిస్తుంది. రాముగా శోభన్, సీతగా మణిమాల నటించారు.

అన్నా చెల్లెళ్ళ అనుబంధాన్ని ప్రతిబింబించే వుత్తమ కథా వస్తువున్న 'చెల్లెలి కాపురం' చిత్రానికి గొల్లపూడి మాటలు, మహాదేవన్ సంగీతాన్ని, పి. ఎస్. లోకే ఛాయను నిర్వహించారు. నాయిక వాణిశ్రీ. ముఖ్య పాత్రలను నాగభూషణం, మణిమాల, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి, కె. వి. చలం, సంధ్యారాణి, రావుగోపాలరావు, నిర్మల, మీనాకుమారి పోషించారు. ఈ చిత్రం డిసెంబరులో శ్రీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

తల్లీ కూతుళ్ళుగా వాణిశ్రీ

వాణిశ్రీ 'మరపురాని కథ' చిత్రంలో పాత్రకు కథానాయికగా ఆమోదించింది తెలుగు పరిశ్రమ. ఆమెకు ఏ పాత్రనయినా ఇవ్వొచ్చు అనే ధైర్యం దర్శకులకు కలిగింది. ఇటీవల విడుదలయిన 'ప్రేమనగర్'లో ఆమె నటన్ని విమర్శకులు మరువలేరు. అంత గొప్పగా ఆ పాత్రను వాణిశ్రీ నిర్వహించింది.

పెద్ద కథానాయికలతో ఏక్కువ చిత్రాల్లో నాయికగా నటిస్తున్నది కూడా వాణిశ్రీయే. ఇంతవరకు పడుచు పాత్రలనే పోషించిన వాణిశ్రీ ఒక సాహసం చెయ్యడానికి అంగీకరించింది. అదేమిటో తెలుసా? తల్లి



త్రిమూర్తి ప్రొడక్షన్స్ పాటల రికార్డింగ్ రోజున తీసిన చిత్రం!



'మా వూరి మొనగాళ్ళు'లో కృష్ణ దగ్గర ట్విస్ట్ నేర్చుకుంటుందా విజయలక్ష్మి

శేషం వెయ్యాలేమో.

నందిని ఫిలింస్ నిర్మిస్తున్న రెండవ చిత్రంలో వాణిశ్రీ తల్లి, కూతురుగా ద్విపాత్రాభినయం చేస్తున్నది. దర్శకుడు చంద్రశేఖరరెడ్డి. నిర్మాతలు వాణిశ్రీని 'మీరు తల్లి పాత్రను నిర్వహిస్తే, కథకు మరింత బలం చేకూరుతుంది' అని అడగడమే తరువాయి, ఆమె 'అలాగే' అని ఒప్పుకుంది. ఈ చిత్రంలో వాణిశ్రీ ధరించే పాత్ర ఆమె నట జీవితంలో మరొక మైలురాయి కాగలదట.

పై చిత్రానికిగాను, కవి ఆరుద్ర వ్రాసిన ఒక పాటకు సంగీత సారధి కె. వి. మహదేవన్ ట్యూను చేశారు.

'అలా మాట అన్యోన్యం
అంతే లేని ఆనందం
పండిన వలపుల దాంపత్యం
పాలు తేనెల మాధుర్యం'—

ఈ యుగళగీతం వాణిశ్రీ, కృష్ణల పై చిత్రీకరింపబడుతుందని దర్శకుడు చంద్రశేఖరరెడ్డి చెప్పారు. కె. సుబ్బిరెడ్డి, ఎస్. సుబ్బరాయుడు, జె. వి. రామసుబ్బయ్య, పి. వి. రమణయ్యలు సంయుక్తంగా నిర్మిస్తున్న యీ సాంఘికానికి అతిరేష (కథ), ఆరుద్ర (రచన), ఎస్. కృష్ణారావు (కళ), ప్రకాశం (కూర్పు), వి. ఎస్. ఆర్. స్వామి (ఛాయ), బ్రహ్మానందరావు (సహాయ దర్శకత్వం) సాంకేతిక వర్గంగా పని చేస్తున్నారు. ప్రధాన పాత్రలను వాణిశ్రీ, కృష్ణ, గుమ్మడి, సూర్యకాంతం, కృష్ణంరాజు, గీతాంజలి, రాజబాబు,

సినిమా

లీలారాణి, ప్రభాకరరెడ్డి, రావికొండలరావు పోషిస్తున్నారు.

దీపావళినాడు రికార్డింగు

అయిదు విజయవంతమైన చిత్రాలను నిర్మించింది ఒక సంస్థ. ఆ సంస్థ పేరు రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్. ఈ సంస్థకు అధిపతి తమ్మారెడ్డి కృష్ణమూర్తి.


రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ చిత్రాలన్నింటిలోనూ చలపతిరావు సంగీతం ప్రత్యేక గౌరవాన్ని ప్రేక్షకులవద్ద అందుకుంది. ఇప్పుడు రంగులో నిర్మింపబడుతున్న చిత్రానికిగాను, దీపావళినాడు ఒక పాటను సంగీత దర్శకుడు చలపతిరావు జెమినీలో రికార్డు చేయించారు. (కోటేశ్వరరావు నేత). కవి నారాయణరెడ్డి వ్రాసిన పాటకు సుశీల తన కోమల కంఠాన్ని అందించింది.

'చక్కని చిన్నవాడే
చుక్కల్లో చందురూడే
మెరుపల్లె మెరిసేనే
తొలకరి వానల్లే కురిసేనే'—

– ఈ పాటకు చలపతిరావు సమకూర్చిన బాణిని వింటే, మళ్ళీ వింటే బాగుంటుందని అనిపిస్తుంది. మొదటి పాటే 'హిట్' గావడం చలపతిరావుకు ఆనవాయితీ అయిందా అనిపిస్తుంది

కొత్త దర్శకుడు

తండ్రి నిర్మిస్తున్న 'దత్తపుత్రుడు' కి



'కిలాడీ బుల్లోడు'లో శోభన్‌బాబు, జ్యోతిలక్ష్మి.

మీకు తెలుసా?

'శోభన్‌బాబు ఇండస్ట్రీకి పెద్ద హోప్! ఎవరన్నారో తెలుసా? నాగేశ్వరరావుగారే!

జిమ్మిక్స్ చెయ్యడం గానీ కెమెరా చేత పల్టీలు కొట్టించడం గాని తెలియని డైరెక్టరు, ఆత్మవిశ్వాసంతో తనకంటూ ప్రత్యేక వర్గం ఏర్పరచిన దర్శకుడెవరో తెలుసా?' — బాక్సాఫీస్ మధుసూదనరావే.

రాజబాబుకు కొడుకు పుట్టాడు. పేరేమిటో తెలుసా? వెంకటసూర్య కనకమూర్తి కనక నాగమహేష్‌బాబు.

ఒక అమిత నటుడు, ఒక యువ నటిని రహస్యంగా పెండ్లి చేసుకున్నాడట. ఎవరో వూహించుకోండి!

ఒక హిందీనటి కోసం ఒక ప్రముఖ నిర్మాత పడిగాపులు పడుతున్నాడట!

తమ్మారెడ్డిగారి పుత్రుడు లెనిన్ బాబు దర్శకత్వం చేపట్టారు. నాయకుడు నటసామ్రాట్. నాయిక అభినేత్రి వాణిశ్రీ. కృష్ణ ఉపనాయకుడు; ఆయనకు జంట విజయలలిత. ప్రధాన పాత్రలను నాగభూషణం, పద్మనాభం, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రాజశ్రీ, మిక్కిలినేని, రమాప్రభ, శాంతకుమారి, పోషిస్తున్నారు. ఈ చిత్రానికి పినిసెట్టి రచనను, నారాయణరెడ్డి, కొసరాజు పాటలను, ఎస్. వెంకటరత్నం ఛాయను, జి. వి. సుబ్బారావు కళను, చౌదరి మేకప్‌ను నిర్వహిస్తున్నారు.

* * *

గత రెండు, మూడు మాసాలో సి. నారాయణరెడ్డి వ్రాసిన వివిధ రకాలయిన పాటలను వినే అవకాశం కలిగింది. జావళి, జానపద, కర్నాటక, క్రయిమ్ క్లబ్ (క్లబ్బుపాటలు) పాటలన్నింటిని ప్రజానురంజకంగా సంగీత దర్శకుని కనుగుణంగా వ్రాయగల సామర్థ్యం ఆయనకు వుండడంవల్లనే. పరిశ్రమలో నారాయణరెడ్డికి మంచి డిమాండు ఏర్పడింది.

మొనగాళ్ళని సవాల్ చేసిన కిస్‌మిస్

అదో నగారు. ఆ పూరి మొనగాళ్ళూ వాళ్ళ అనుగాళ్ళూ అంతా క్లబ్బులో చేరి గ్లాసుల్లో హుషారుగా కాలక్షేపం చేస్తున్నారు. అంతలో ఒక కన్నెపిల్ల వాళ్ళ ముంగిట వాలింది. ఓరచూపులతో మొనగాళ్ళను చూసింది. ఆమె చూపులకి వాళ్ళు ఫ్లాట్ అయ్యారు.


"అరె, వారెవా. జా, రె. జా
ఈ చిన్నదంటి మజాకా
ఇక నాజుకో 'ధాగా'" అంటూ వాళ్ళను ఆకర్షించింది ఆ పిల్ల. ఎవరో తెలుసా? డ్యాన్సర్ కిస్‌మిస్; ఆ అమ్మాయి ఆటను ఆట్లాగే చూస్తూ గుటకలు మింగేరు ఆ మొనగాళ్ళు; 'ఆ పైన వాళ్ళు కిస్‌మిస్‌ను ఏం చేసారు; ఆమె పీళ్ళ బాక్షసత్వానికి బలి అయిందా, లేక వాళ్ళకు బుద్ధి చెప్పిందా?' అనే ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే సూర్యరాజ్ పిక్చర్స్ 'మా పూరి మొనగాళ్ళు' చూడాల్సిందే. ముంగండ సూర్యనారాయణ, జె. ఎం. కృష్ణంరాజు నిర్మిస్తున్న ఈ యాక్షన్ చిత్రానికి విజయ్ దర్శకుడు.

హీరో కృష్ణ

ఎక్కువ చిత్రాల్లో తనకు తనే సాటి అని నిరూపించుకున్న కృష్ణ 'మా పూరి మొనగాళ్ళు' నాయకుడు. నాయిక విజయలలిత. వహిలు పాత్రలను ప్రభాకర రెడ్డి, త్యాగరాజు, జగ్గారావు, ఆనందన్, ముక్కామల, జ్యోతిలక్ష్మి, బాలం పోషిస్తున్నారు. ఈ చిత్రంలో విలన్‌గా త్యాగరాజు సరికొత్త నటన్ను ప్రదర్శించినట్లు ఆ చిత్రంలోని నటీనటులే ప్రశంసిస్తున్నారు. కన్నుల పండువయిన అవుట్‌డోర్ దృశ్యాలు, గగుర్పాటు కలిగించే ఫైట్ దృశ్యాలు, అత్యంతం హుషారుగా సాగిపోయే కథాగమనం 'మా పూరి మొనగాళ్ళు' చిత్రానికి ఎం. జి. ఆర్. ను ఇవ్వగలవనుకుంటున్నారు. ఎం. జి. ఆర్. అంటే 'మినిమమ్ గ్యారంటీ రన్' అన్నమాట.

అయ్. అయ్. టి. సాంస్కృతిక సంఘం

అక్టోబరు 31న ... ...




చిత్రం- 'బుల్లెమ్మ-బుల్లోడు', నటీనటులు-విజయనిర్మల, చలం.

అయ్. టి. తెలుగు సాంస్కృతిక సంఘం ఒక చిన్న గోష్ఠిని యేర్పాటు చేసింది. పద్మశ్రీ భానుమతి, కొడవటిగంటి కుటుంబరావు, చలపతిరావులు ప్రసంగించారు. డా॥ వివ్. సత్యనారాయణ అధ్యక్షులని, బి. రవీంద్రరెడ్డి కార్యదర్శి అని, చలపతిరావు కోశాధికారి అని పరిచయాలు జరిగాయి. ప్రతియేటా వారు జరిపే కార్యక్రమాన్ని గురించి వివరించారు. రాత్రి 8 గంటలకు మంచి విందునిచ్చారు.

చలం చిత్రంలో విజయనిర్మల

హీరోగా వచ్చాను చలం. కొన్నాళ్ళ తర్వాత హాస్యనటుడు అయ్యాడు. మళ్ళీ కథానాయకుడు అయి కూర్చున్నాడు. 'వదంతే పెళ్ళి' దగ్గరుండి 'మట్టిలో



'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త'లో కృష్ణ, జ్యోతిలక్ష్మి.

మనం జాగ్రత్తగా ఉండాలి?

'మాణిక్యం' వరకు చలం లిస్ట్ రకాల పాత్రలను పోషించి మెప్పించాడు.

ఇప్పుడు 'బుల్లెమ్మ — బుల్లోడు' చిత్రంలో కొత్త చలం కనిపిస్తాడు. 'సంబరాల రాంబాబు' యుగానికి దేవా . అని అనుమానించే విధంగా బుల్లోడుగా చలం సరికొత్త పాత్రను ప్రతిభావంతంగా పోషిస్తున్నాడు.

శ్రీ రమణచిత్రకు బ్యానర్ వేల్యూ వచ్చింది ప్రజల్లో. ప్రస్తుతం నిర్మాణంలో వున్న 'బుల్లెమ్మ — బుల్లోడు' చిత్రంలో విజయనిర్మల, విజయలలితలకు జంటగాడుగా చలం నటిస్తున్నాడు. ఈ చిత్రానికి వాగంజనేయులు అనే కొత్త నిర్మాత్డి దర్శకత్వం చేస్తున్నాడు. రాజశ్రీ రచన్ను, మధు ఛాయనూ, సత్యం సంగీతాన్ని నిర్వహిస్తున్న యీ సాంకేతికాలకు వుచితమయిన టైటిల్ కుదరడం ఒక విశేషం.

'బుల్లెమ్మ — బుల్లోడు' కాగానే

సినిమా

'పూరిక ప్రవకారి' అనెడి సంచలనాత్మక చిత్రాన్ని రంగులో నిర్మించదలచినట్లు చలం చెప్పారు. తను సంపాయించుకున్న ప్రజాభిమానాన్ని మరింత పెంచుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని చలం వ్యక్తపరిచారు.

త్రిమూర్తి ప్రొడక్షన్స్ షూటింగ్ ప్రారంభం!

త్రిమూర్తి ప్రొడక్షన్స్‌వారి కలర్ చిత్రం షూటింగ్ అక్టోబరు 26 నుంచి లొకేషన్స్‌లో, విశాలమైన బంగళాల్లో ప్రారంభమయింది. నవంబరు 22 వరకు నిర్విరామంగా యీ షెడ్యూల్‌లో షూటింగ్ జరుపుకుంటుంది. దానితో 9రీళ్ళ చిత్రం తయారవుతుంది.

కృష్ణ, కొత్తనటి శుభ నాయికానాయకులుగా నటిస్తున్న యీ చిత్రంలో రాజబాబు, నాగయ్య, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, జగ్గారావు, ఛాయాదేవి ఇతర ముఖ్య పాత్రధారులు. ఈ చిత్రానికి సంబంధించిన పాటలన్నీ షూటింగ్‌కి ముందుగానే రికార్డ్ చేశారు.

స్క్రీన్‌ప్లే : డూండి దర్శకత్వం : పి. లక్ష్మీదీపక్, మాటలు : బెంపోరావ్, పాటలు : దాశరధి ఆరుద్ర, కొసరాజు, సంగీతం : కోదండపాణి, కెమెరా : రాజు, టెక్నికల్ ఎడ్వయిజర్ రవికాంత్ నగాయిచ్. నిర్మాతలు : పి. శాస్త్రి, జి. సాంబశివరావు. విడుదల : శ్రీపిక్చర్స్.

రవాణా మంత్రికి జి. వి. ఎస్. రాజు విందు!

'నాకు, శ్రీ గోపాలనాయుడుతో గత 15 యేండ్లుగా స్నేహం వుంది. మంచివాడు, సత్యసంధుడు అయిన నా మిత్రుడు ఆంధ్రప్రదేశ్ రవాణామంత్రి అయినందుకు, ఆయన్ను గౌరవించదలచి ఈ విందు ఏర్పాటు చేశాను' అన్నారు 'అమ్మకూట' నిర్మాత జి. వి. ఎస్. రాజు.

నవంబర్ 3 వ వుడ్‌లాండ్స్‌లో మంత్రి గోపాలనాయుడుగారికి జరిగిన విందుకు శ్రీ గోవిందరాజులునాయుడు, అధ్యక్షత వహించారు. 'నటసామ్రాట్' నాగేశ్వరరావు ప్రసంగిస్తూ తనకు రాజకీయాల్లో ప్రవేశం తక్కువని, ప్రత్యేకంగా మంత్రి కనడ్ని గురించి మాట్లాడమంటే, మాట్లాడగలేనని చెపుతూ, గోపాలనాయుడుగారిని ఏటి ప్రయత్నాలు లేకుండా తనంతటతానే మంత్రి పదవి వెతుక్కుంటూ వచ్చినట్లు వెలడించారు. రాబోయే ఎన్నికల్లో కూడా నాయుడుగారు జయించి, మంత్రిగావచ్చి దేశానికి, ప్రజలకు సేవచెయ్యాలని మనసారా కోరుతున్నానని నాగేశ్వరరావు వక్కాణించారు. శ్రీ వేణురెడ్డి గారి తీర్ తమకున్న పరిచయాన్ని, అధ్యక్షులు గోవిందరాజులునాయుడు అమాత్యునితో తనకున్న స్నేహసంబంధాన్ని, ఆయన మంత్రిత్వాన్ని ప్రశంసిస్తూ, మాట్లాడారు.

నవయుగ శ్రీనివాసరావు, ఎం. పి.; విజయలక్ష్మీ పిక్చర్స్ అధినేత జి. వి. ఎస్. రాజు యేర్పాటు చేసిన యీ విందును వారావు ఆయుదునందంయుంది విచ్చేసారు. ముఖ్య అతిథులుగా శోభన్‌బాబు, పి. మధుసూదనరావు, నాగభూషణం, ఆకుల రామా రావా మంత్రి, నవయుగ చంద్రశేఖరరావు, పి. జి. సుబ్బారావు, వందలాది సాంబశివరావు మరియు నటసామ్రాట్‌లు పాల్గొన్నారు.

నటి సంధ్య అకాలమరణం!

నటి జయలలిత తల్లి, సంధ్య నవంబర్ 2 న మధ్యాహ్నం గం 3. 45 నిముషాలకు మరణించారు. ఆమె వయస్సు 45 సంవత్సరాలు. గత ఆదివారం నుంచి సంధ్యకు వక్షస్థలంలో నొప్పిరావడంతో వెంటనే కె. జి. ఆసుపత్రిలో అడ్మిట్ చేసారు. కానీ, ఆమెను రక్షించలేక పోయారు. వెండితెరకు సంబంధించిన వ్యక్తులందరూ జయలలితను ఓదార్చి వచ్చారు. పాపం! ఒక మంచినటి అకాలమరణం చెందడం విచారకరం.

శ్రీనివాస్

రెండు నవలలు!

1. నవోదయం

శ్రీ పోలాప్రగడ సత్యనారాయణమూర్తి. 140 పేజీలు.

2. జీవిత సమరంలో

రచన: శ్రీ వాసమూర్తి. 192 పేజీలు. ఒక్కొక్క పుస్తకం వెల: రెండేసి రూపాయలు. ప్రచురణ: ఎం. శేషాచలం, అండ్ కంపెనీ, మచిలీపట్నం— మద్రాసు, సికింద్రాబాదు.

ఇందిర, చౌదరి— ఇద్దర్నీ కలిపి ఒకసారీ, విడి విడిగా మరోసారి చూశాడు రామస్వామి. ఇద్దర్నీ మరోచోటికి చేర్చి మనస్సులో మళ్ళీ ఇంకో మాటు చూసుకున్నాడు. చౌదరికి ఇరవై రెండేండ్లు, ఆమెకు పద్దెనిమిది. రామస్వామి మనస్సు సంతృప్తితో సంతోషంతో నిండింది.

అయితే— చౌదరి ఇందిరను నిజంగా ప్రేమిస్తున్నాడా? అటయితే మరి పరిమళని ఎందుకు ఆస్వాదించబోయాడు?—

ఇందిర మనసు విరిగింది. పాలికాపు కోటేశుని వరస చేసుకుంది. కోటేశుకి ఆ పిల్లమీద మోజుందో లేదోగాని, ఇందిర మాత్రం అతన్ని వలచి వలలో వేసుకుంది. అందుకు కోటేశా, శిక్షార్హుడు?—

పరువు ప్రతిష్ఠలతో మోతుబరిగా తలెత్తుకు తిరుగుతున్న రామస్వామికి పరిమళవయిన మరులు కలిగాయి. కామాంధుడయ్యాడు. సమయానికి రంగంలోకి దిగి, పరిమళని రక్షించాడు శాస్త్రి. తగినట్టుగా రామస్వామికి బుద్ధి చెప్పాడు.

రామస్వామి కోటేశుని చంపించాడు. ఇందిర ఆత్మహత్య చేసుకుంది. గతం తిరగేసిచూస్తే, కోటేశు ఇందిరకు అన్న. రామస్వామి కొడుకు.

మోతుబరి రామస్వామి కళ్ళుతెరచాడు.

శాస్త్రి కథానాయకుడయ్యాడు. పరిమళ కథానాయిక, ఇదంతా పల్లెటూరి వాతావరణంలో ఆ ప్రత్యేక రాజకీయ పరిస్థితుల్ని కళ్ళకి కట్టినట్టు చిత్రించే ఒక చిత్రమైన వ్యూహం.

* * *

వినోదంతోపాటు విజ్ఞానాన్ని యిచ్చే మరొక నవల, 'జీవితసమరంలో' ఇది 1. ప్రవేశం, 2. ఫ్లాష్‌బ్యాక్, 3. ట్రెయినింగ్ అనే మూడు ముఖ్య శీర్షికల విభాగంతో పసందుగా నడచింది.

మెత్తటి వాళ్ళని చూస్తే మొత్తుతుంది లోకం. మెత్తబడటానికి ముఖ్యకారణం మొహమాటం, ఇది మహా చెడ్డది. మనిషిని మింగేస్తుంది. కనక, ఈ భూతానికి దొరక్కుండా వ్యవహరించాలి. అప్పుడే జీవితంలో నెగ్గటానికి వీలవుతుంది. ఈ మెలకువను మనస్సుకి హత్తుకునేట్టు చేశారు శ్రీ వాసమూర్తి 'జీవిత సమరంలో.'

వేణూ, హనుమంతూ, ప్రాణమిత్రులు. వేణు బి. కాం. పాసయ్యాడు. హనుమంతు చదువుతున్నాడు. బస్ స్టాండులో ఎదురయిన సుభాషిణిని వేణూ, ఆమె చెల్లెలు సుబ్బలక్ష్మిని హనుమంతూ ప్రేమిస్తారు.

సుభాషిణి తండ్రి రంగారావు పెట్టిన పరీక్షలకు నిలబడి నెగ్గుతాడు వేణు. సుబ్బలక్ష్మి బామ్మకు పనుల్లో సాయం చేస్తాడు హనుమంతు. ఆమె ఆదరం పొందుతాడు.

[illegible] ఇంతకూ వేణుకి పరిచయుడే. గొప్ప ఇంటిబిడ్డ, పలుకుబడి కలవాడు. సుభాషిణి అందానికి ముగ్ధుడై ఆమె వేణుకి కాకుండా చెయ్యాలనుకున్నాడు. అయితే— జి. వి. రావు తర్ఫీదుతో విజయం పొందాడు, వేణు.

ఈ వలపు గెలుపుల కథ ప్రారంభిస్తే పాఠకుణ్ణి చివరికంటా లాక్కుపోతుంది. —శివకుమారి

మనిషి పోయినా ప్రతిభ మాసిపోదు!

'నా దేవుడు... నా అదృష్టం అంతా వెళ్ళిపోయింది. నన్ను దిక్కులేనిదాన్నిచేసి వెళ్ళిపోయారు' అంటూ వెల్లబుకుతున్న దుఃఖంతో మాటరాక, చెప్పలేక చెబుతున్నది— ఫోన్‌లో ఒ గొంతు.

ఆ గొంతు శ్రీమతి సూర్యప్రభది. వెళ్ళిపోయిన అదృష్టం—శ్రీ వేదాంతం రాఘవయ్య.

తన ఆప్తులతో ట్రంక్‌కాల్‌లో భర్త పోయిన రాత్రి పదిన్నర గంటలకి శ్రీమతి సూర్యప్రభ యీ మాటలు చెబుతున్నప్పుడు అక్కడే వున్న నన్నూ, ఫిలిం పరిశ్రమకు చెందిన మరికొందరు ప్రముఖుల్ని ఆ మాటలు ఎంతగానో కదిలించాయి.

సహధర్మచారిణిగా శ్రీ రాఘవయ్యతో ఆమె రెండు దశాబ్దాల జీవితాన్ని పంచుకుంది. సుఖాలనూ, కష్టాలనూ సమంగా స్వీకరించి ఆయనతో కాపురం చేశారావిడ. వారి ఈ ఇరవై ఏళ్ళ వైవాహిక జీవితంలోని అన్యోన్యతనూ, ప్రేమానురాగాలనూ— ఆ రాత్రి ఆమె పలుకుల్లో వినటం, ఆమె దుఃఖంలో ప్రతిఫలించటం చూసి ఎంతటివారైనా చలించక మానరు. వారి అన్యోన్య దాంపత్యానికి ఇంతకన్న నిదర్శనం ఏంకావాలి?

* *

ఆంధ్రదేశంలో నాట్యకళలకు పుట్టినిల్లు అయిన కూచిపూడి శ్రీ వేదాంతం రాఘవయ్య జన్మస్థలం. 1938 లో చలనచిత్రసీమలోకి అడుగు పెట్టారు. నాట్యాచార్యుడుగా ఆరంభమయిన శ్రీ వేదాంతం రాఘవయ్య చలన చిత్ర జీవితం 1950 లో మలుపు తిరిగింది. శ్రీ డి. యల్. నారాయణ, స్వర్గీయ సముద్రాల రాఘవాచార్యులగారితో కలిసి వినోదా పిక్చర్స్ స్థాపించి— ఆ సంస్థ నిర్మించిన 'స్త్రీ సాహసం' తొలి చిత్రానికి దర్శకుడయ్యారాయన. ఆ కాలంలోనే ఆయన శ్రీమతి సూర్యప్రభను ప్రేమించి (1950 ఫిబ్రవరి 26 న) పరిణయమాడారు. సూర్యప్రభ ఆ చిత్రంలో ఒక ముఖ్య భూమిక పోషించారు. అంతకుముందునుంచీ కూడా ఆమె చిత్రాల్లో, నటిస్తూ ఉండేవారు. శ్రీ రాఘవయ్యను చేసుకున్న తర్వాత ఆమె చిత్రాల్లో, నటించటం మానేసి, ఆదర్శ గృహిణిగా జీవిస్తున్నారు.

* * *

ఇంతవరకూ శ్రీ రాఘవయ్య సుమారు 25 చిత్రాలకు దర్శకత్వం వహించారు. వాటిలో 'దేవదాసు', 'అనార్కలి', 'సువర్ణ సుందరి', జెమినీవారి 'ఆడబ్రతుకు', 'ఇంటిగుట్టు' మొదలైనవి దర్శకుడిగా శ్రీ రాఘవయ్య ప్రతిష్ఠను యినుమడింప చేసిన చిత్రాలే గాక, ఆర్థికంగా అమోఘమైన విజయాన్ని సాధించిన చిత్రాలు కూడా.....

ఒటీవల కొద్ది నెలలుగా అస్వస్థులుగా ఉన్న శ్రీ రాఘవయ్య అక్టోబరు 19 సాయంత్రం 5 గంటలకు మద్రాసు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో మరణించారు. మరణించే నాటికి ఆయన వయస్సు 52 సంవత్సరాలు. ఆయన, సూర్యప్రభకీ కలిగిన సంతానంలో ఎనమండుగురు ఆడ పిల్లలు, ఒక మగపిల్లవాడు ఉన్నారు.

ప్రతిభావంతుడయిన శ్రీ వేదాంతం రాఘవయ్య వంటి దర్శకుణ్ణి కోల్పోవటం పరిశ్రమకు లోటే అయినా, పరిశ్రమలోని ప్రతి ఒక్కరిలోను ఆయన జ్ఞాపకాలు మాత్రం మిగిలే ఉంటాయి. మనిషిపోయినా ప్రతిభ మాసిపోదు.

—మోహన్‌కర

పుస్తకాలు

1. చలనచిత్ర పరిశ్రమ: సమీక్ష

రచయిత: శ్రీ కాట్రగడ్డ నరసయ్య, పేజీలు 142, వెల రు. 3—00 ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ఏలూరురోడ్, విజయవాడ.2

2. కళ్యాణమండపాలు: చిన్నబడ్జెట్ థియేటర్లు

రచయిత: శ్రీ కాట్రగడ్డ నరసయ్య, పేజీలు 42. వెల రు. 1—00 ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్, విజయవాడ—2.

* * *

మొదటిపుస్తకం—చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన 27 వ్యాసాల సంకలనం ఈనాడు పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు యీ పుస్తకం దర్పణంలాంటిది. చిత్రాల నిర్మాణం దగ్గర్నుంచి విడుదలయ్యేవరకూ జరిగే కార్యకలాపాలను సమగ్రంగా రచయిత యీపుస్తకంలో చర్చించారు. కథల ఎన్నిక మొదలు ఆర్థిక స్థితిగతుల వరకు చక్కని వివరాలు ఇందులో పొందుపరచబడ్డాయి. చలనచిత్ర పరిశ్రమతో అనేక సంవత్సరాల అనుబంధం వున్న శ్రీ కాట్రగడ్డ నరసయ్య రచించిన యీవ్యాసాలు— తెలుగు చలన చిత్ర పరిశ్రమకు మాత్రమే సంబంధించినట్లు కనిపించినా, నిశితంగా పరిశీలిస్తే—యావద్భారత చలనచిత్ర పరిశ్రమను రచయిత దృష్టిలో వుంచుకుని రాసినట్లు అనిపిస్తుంది.

సినిమా పరిశ్రమను గురించి తెలుసుకోవాలన్న ఉత్సుకత కలిగిన వారికి యీపుస్తకం ఎంతో ఉపయుక్తమైనది.

* * *

తమిళనాడు, మైసూరు రాష్ట్రాలలో వలెనే—ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పట్టణాలలోనూ, గ్రామీణ ప్రాంతాలోను తగుమాత్రపు పెట్టుబడితో కళ్యాణమండపాలను నిర్మించినట్లయితే అన్ని తరగతుల వారికీ, అందుబాటులో ఉండటమేగాక యజమానులకు మంచిఆదాయాన్ని సమకూరుస్తాయి. ఈ కళ్యాణ మండపాలను సాంస్కృతిక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దుకునే విధానాలు, వ్యయం అంచనాలుకూడా రచయిత శ్రీ కాట్రగడ్డ నరసయ్య ఇందులో వివరించారు. కళ్యాణ మండపాల ఆవశ్యకతతో పాటు చిన్నబడ్జెట్ థియేటర్ల నిర్మాణావశ్యకతలు, వాటికి అన్వయించిన ప్లానులు, అంచనాలు కూడా యీరెండవపుస్తకంలో వివరంగా యిచ్చారు. కొత్త కొత్త వ్యాపారాలు చేసి ఆదాయాన్ని వృద్ధి చేసుకోవాలనే సంకల్పం ఉన్నవారికి యీ చిన్నపుస్తకం ఒక కర దీపిక. —మోహన్ కుమార్.

సగాళ్లకు మోసగాడు

(...ర నవల)

...సు బ్రహ్మానందరావు కథనంతో వెలుగాళ్లకు మోసగాడు వెండితెర నవల వెలువడింది. 96 పేజీలుగల ఈ నవల వెల ఒక రూపాయి. ప్రచురణ: చిత్రభాను, 69' లేక్‌వ్యూరోడ్డు, మదరాసు—33.,

గౌతమి

సినిమా పక్ష పత్రిక పునః ప్రారంభ సంచిక మాకార్యాలయం చేరింది. 12 పేజీలుగల ఈ సంచిక వెల 40 పైసలు. ప్రతులకి 10, శివప్రకాశ్ ముదలి వీధి, మదరాసు—17కి రాయాలి.

నాట్యకళ

మాసపత్రిక. సంపాదకులు శ్రీ వసల సూర్య చంద్రరావు. సెప్టెంబరు సంచికలో సంపాదకీయముతో పాటు ఉపయోగకరమైన అనేకవ్యాసాలు ఉన్నాయి. వెల రూపాయి. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక ఎకాడెమీ, కళాభవన్, హైదరాబాదు—4.

సమతావాణి

సచిత్ర పక్ష పత్రిక. ఎడిటర్ లక్ష్మి జోసఫ్. 80 పేజీలు, వెల 75 పైసలు. వ్యాసాలు, కవులు, సీరియల్స్, గేయాలతో వెలువడుతున్నది. ప్రతులకు కావలి, నెల్లూరుజిల్లా.

మిలియన్ జోక్సు

మొదటిభాగము, కూర్పు యస్. వెంకటేశ్వర్లు. నూరు పేజీలు. వెల మూడు రూపాయలు. శ్రీ పద్మ,అండ్ కంపెనీ, లక్ష్మీపురంగుంటూరు—2

వివాహం

నవంబరు 5 వ తేదీ ఉదయం ఏలూరులో శ్రీ నాగేశ్వరరావు (కీ. శే. మల్లా ప్రగడ రామచంద్రరావుగారి కుమారుడు) చి. సౌ పద్మ (జమీందారు ప్రసాదరావుగారి కుమార్తె. కీ. శే. మంత్రి ప్రగడ భుజంగరావుగారి దౌహిత్రి)ల వివాహం వైభవంగ జరిగింది. వివాహానికి పలువురు ప్రముఖులు పెద్దలు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

రుణధన శక్తుల ...

(27వ పేజీ తరువాయి)

ఈ చిత్రవలన మంచిగుణం పొందుతున్నారని తెలుస్తోంది.

'నిర్గుణ'వాయువు

పెద్ద భవనాలలో ఎయిర్ కండిషనింగ్ పెట్టినప్పుడు గదులలో అయాన్లు అన్నీపోయి గాలి 'నిర్గుణంగా' మారిపోతుంది. అందుచేత కొందరు. ఇంజనీర్లు ఎయిర్ కండిషనింగ్ యంత్రాలలో ...న్లు ఉత్పత్తిచేసే పరికరాలను కూడా పెట్టాలని అంటున్నారు.

మనుష్యలూ—చెట్లూ—పిట్టలూ

ఇంతవరకూ మనుష్యులని వరించే రాశానుఅయాన్ ప్రభావాలు వృక్షాలమీద కూడా ఉంటాయి. కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ క్రూగర్ ధాన్యంపంటలమీద అయాన్ సాంద్రత ప్రభావాన్ని గమనించి చూశాడు. పంట మొక్కలమీద అయాన్ల ప్రసారం ఉంటుంది అనిగాని అయాన్లకి రుణశక్తి ఉన్నా, ధనశక్తి ఉన్నా ఫరవాలేదుట! పంటమాత్రం పెరుగుతుందిట!

బ్రిటన్‌లో కొందరు కోడిపెట్టలమీద అయాన్ ప్రయోగాలు చేశారు. అయాన్లు తగిలిన కోడిపెట్టలు తగలని వాటికన్నా కొన్నిరెట్లు ఎక్కువ గుడ్లు పెడతాయట...

—పాట్ విలియమ్స్ (ఫో.వ.ఫీ)

ముగ్గురు మహాత్ములు

(10 వ పేజీ తరువాయి)

భార్యవద్దకు వెళ్ళినట్లయితే భార్య సాధిస్తుంది. అందుచేత మొసలి ఇరిగి ఇంటికి వెళ్ళకుండా సముద్రంలోనికి పారిపోయింది. సముద్రంలో ఉన్న బంధువుల ద్వారానూ స్నేహితుల ద్వారాను మొసలి అక్కడ ఉన్న సంగతి మొసలి భార్యకు తెలిసిపోయింది. మొసలిని పట్టుకోవడానికి మొసలి భార్య బయలుదేరింది. తనను పట్టుకోవడానికి భార్య అక్కడకు వస్తున్న విషయం మొసలికి తెలిసిపోయింది. కాబట్టి మొసలి సముద్రంలోనుంచి కూడా పారిపోయి కూవమ్ నదిలోనికి వచ్చి అక్కడ దాగుకొన్నది. ఇదేసుమా కూవమ్ నదిలో కన్పించిన మొసలి అని చూడామణి మొసలి కథను చెప్పాడు.

'మొసలి కథ బాగానే ఉంది కాని తూర్పుబెంగాలు విషయంలో భారత ప్రభుత్వం యేమిటి చెయ్యాలి?' అని ప్రశ్నించాడు చంద్రలాల్.

'దానిని గురించి మరొకసారి చెబుతాను' అంటూ చూడామణి లేవగానే మిగిలిన ద్దరూ అతన్ని అనుసరించారు.

Published by S. Nageswara Rao at the Andhra Patrika Press. 6 & 7. Thambu Chetty (Street) and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3



Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



మీకు తెల్లని ముఖ, దేహ, వర్చస్సు కావలెనా?

అయితే సదా మీరు

అశోకా శాండిల్‌వుడ్

లక్జరీ టాల్కం పౌడర్ను ఉపయోగించండి

విజయా కెమికల్సు, మద్రాసు - 7